
epaper.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



20

నల్లగొండ

శుక్రవారం 4 ఆగస్టు 2017

● తీజ్ ఉత్సవాల ముగింపు



నల్లగొండలో జరిగిన గిరిజనుల తీజ్ ఉత్సవాల ముగింపులో మాట్లాడుతున్న మంత్రి జగదీష్‌రెడ్డి

20

మిర్యాలగూడకు మరో

అదనపు కోర్టు

6న ప్రారంభం

రానున్న హైకోర్టు న్యాయమూర్తులు

6 లో


మూడో రోజూ చర్లగూడెం

రైతుల ధర్నా


పరిహారం కోసం డిమాండ్

అరెస్ట్ చేసిన పోలీసులు

6



కృష్ణమ్మ గలగలలకు 50 వసంతాలు



నీటిని విడుదల చేసిన ఇందిరాగాంధీ

(నాగార్జునసాగర్)

మానవ మేథకు ప్రతీక... దేశ శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానానికి కీర్తి చంద్రిక... శ్రమ శక్తి కరదీపిక... రెండు తెలుగు రాష్ట్రాల అన్నపూర్ణ... కరువు రక్కసి నుంచి కర్షకులకు విముక్తిని ప్రసాదించిన మందిరం... మానవ నిర్మిత అద్భుత కట్టడం సాగర్ ప్రాజెక్టు కుడి, ఎడమ కాల్వల్లో కృష్ణమ్మ పరుగులకు నేటికి 50 వసంతాలు. ఈ సందర్భంగా ప్రత్యేక కథనం...

2 లో

1967, ఆగస్టు 4న కుడి, ఎడమ కాల్వలకు నీటి విడుదల


స్విచ్ఛాన్‌చేసిన నాటి ప్రధాని ఇందిరాగాంధీ

22లక్షల ఎకరాల ఆయకట్టు

150 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు

పేదల నెత్తిన గ్యాస్‌బండ

దశల వారీగా సబ్సిడీ ఎత్తివేతకు కేంద్ర ప్రభుత్వ నిర్ణయం!



(నల్లగొండ)

వంట గ్యాస్‌పై రాయితీని దశలవారీగా ఎత్తివేసేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడంతో పేద, మధ్య తరగతి ప్రజలు ఆందోళన చెందుతున్నారు. వచ్చే ఏడాది మార్చి నాటికి రాయితీ అనేదే లేకుండా చేసేందుకు ఒక్కో సిలిండర్‌పై నెలకు రూ.4 ధర పెంచాలని కేంద్రం ప్రభుత్వరంగ సంస్థలను ఆదేశించింది. దీంతో జిల్లాలో 4లక్షల 15వేల 805 మంది వినియోగదారులపై ప్రభావం చూపనుంది. నెలనెలా ధర రూ.4 పెంచనుండటంతో రూ.16లక్షల 63వేల మేర భారం పడనుంది. దీంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

8



జడ్పీ సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి జగదీష్‌రెడ్డి

నిధుల దుమారం



'ఆంధ్రజ్యోతి' కథనాన్ని చూపుతున్న సభ్యుడు

(నల్లగొండ)

జడ్పీటీసీ సభ్యుల ఆవేదన, ఆక్రోశం, ఆగ్రహం ఒక్కసారిగా కట్టలు తెంచుకుంది. పదవుల్లోకి వచ్చి మూడున్నర ఏళ్లయినా నిధుల కేటాయింపులు లేవని, తామంతా ఉత్సవ విగ్రహాలుగా మారిపోయామని వారు ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ జడ్పీటీసీలు, ఎంపీపీలు నల్లబ్యాడ్జీలు, కండువాలు ధరించి సమావేశం నుంచి వాకౌట్ చేసి మళ్లీ పాల్గొన్నారు. ఇక మూడంటే మూడు అంశాలపై చర్చించి ప్రధాన సమస్యలను ప్రస్తావించకుండానే సమావేశాన్ని ముగించారు.

7

- 'ఆంధ్రజ్యోతి' కథనంపై వాడివేడిగా చర్చ
- కాంగ్రెస్ జడ్పీటీసీల నిరసన, వాకౌట్
- సంఘీభావం తెలిపిన అధికార సభ్యులు
- నిధుల సాధనకు ఏకతాటిపైకొచ్చిన ప్రజాప్రతినిధులు
- మూడు అంశాలతోనే ముగిసిన సమావేశం
- పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు గైర్హాజరు
- ఇదీ జడ్పీ సర్వసభ్య సమావేశం తీరు

నిరసన తెలుపుతున్న విపక్ష సభ్యులు



● బెటాలియన్‌ను సందర్శించిన ఐజీపీ



అన్నెపర్తిలోని 12వ బెటాలియన్‌లో మొక్క నాటి నీరుపోస్తున్న బెటాలియన్ల ఐజీపీ అభిలాష్ బిస్తా

9





కార్మికుల శ్రమైక జీవన సౌందర్యం

కృష్ణమ్మ పరవళ్లకు.. స్వర్ణోత్సవం

నాగార్జునసాగర్ ఆనకట్ట మానవ మేథో వికాసానికి ప్రతీక. దేశ, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానానికి అత్యుత్తమ కీర్తి చంద్రిక. పుష్కర కాలం 50 వేల మంది శ్రామికుల స్వేద తర్పణంతో నిర్మాణమై.. నవ భారత నిర్మాణానికి వేదిక.. శ్రమ శక్తిని చాటిచెప్పిన కర దీపిక. రెండు తెలుగు రాష్ట్రాలకు అన్న పూర్ణగా పేరొంది పచ్చటి పైర్లతో సింగారించుకున్న అద్భుత సౌధం. కరువు రక్కసి కబంధ హస్తాల నుంచి కర్షకులకు విముక్తి ప్రసాదించిన పవిత్ర మందిరం. అలాంటి సాగర్ ప్రాజెక్టు నుంచి కుడి, ఎడమ కాలువలకు నీటి విడుదల చేసి నేటికి 50 ఏళ్లు. ఈ సందర్భంగా'ఆంధ్రజ్యోతి 'అందిస్తున్న ప్రత్యేక కథనం..

– నాగార్జునసాగర్





ఎడమ కాలువకు నీటిని విడుదల చేస్తున్న నాటి ప్రధాని ఇందిర

నేటికి ఐదు దశాబ్దాలు

1967 ఆగస్టు 4న సాగర్ కాలువలకు నీటి విడుదల

జిల్లా చరిత్రనే మార్చేసిన సాగర్ జలాలు

ఆధునిక దేవాలంయంగా విరాజిల్లుతున్న సాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి ముక్త్యాల రాజా చేసిన కృషి అమోఘం. ముక్త్యాల రాజును ప్రాజెక్టుల ప్రసాదుగా అనాడు ప్రజలు ప్రసంశించారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టును ప్రారంభించినపుడు ఎడమ కాలువకు 11 వేల క్యూసెక్కులు, కుడి కాలువకు 21 వేల క్యూసెక్కుల పరిమాణంలో నీరు వెళ్లే విధంగా ఏర్పాటు చేశారు. ఐదు దశాబ్దాలుగా 10వేల క్యూసెక్కుల నీటిని మాత్రమే ఎడమ కాలువకు విడుదల చేస్తున్నారు. 21 వేల క్యూసెక్కుల సామర్థ్యం ఉన్న కుడి కాలువకు ఆ స్థాయిలో నీటిని విడుదల చేసిన దాఖలాలు ఇంతవరకు లేవు. 14 వేల క్యూసెక్కులకు మంచి కుడి కాలువకు నీటి విడుదల జరగలేదు. 1967వ సంవత్సరం ఆగస్టు 4వ తేదీన కుడి, ఎడమ కాలువలకు నీటిని విడుదల చేశారు నాటి ప్రధాని ఇందిరా గాంధీ. 11వ పంచవర్ష ప్రణాళికలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు రెండవ దశ పనులను పూర్తి చేసి 21 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేయాలన్న కల నేటికీ నెరవేరలేదు.

లాల్‌బహాదూర్ కెనాల్ (ఎడమ కాలువ)...

జై జవాన్.. జై కిసాన్.. అనే నినాదంతో జాతిని ఉత్తేజం చేసిన మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జ్ఞాపకార్థం ఎడమ కాలువకు ఆయన పేరు పెట్టారు. హెడ్ రెగ్యులేటర్ సమీపం నుంచి చలకుర్తి వరకు ఈ కాలువ సొరంగ (భూగర్భ) మార్గంలో ఉంటుంది ఈ సొరంగం 32అడుగులు వ్యాసం, 8465 అడుగుల నిడివి కలిగి గుర్రపు నాడ ఆకారంలో తొలచబడింది.పటేల్ ఇంజనీరింగ్ కంపెనీ వారు ఎడమ కాలువ పనులను 1959 లో చేపట్టారు. అనాటి గవర్నర్ భీంసేనా సంచార్ శంకుస్థాపన చేశారు. ఎడమ కాలువ 295 కిలోమీటర్ల పొడవు ఉంది. ఇది హాలియా, వైరా, తమ్మేరు లాంటి 137 చిన్న, పెద్దవాగుల నుంచి నల్లగొండ, కృష్ణా జిల్లాలను దాటుకుంటూ పశ్చిమ గోదావరి జిల్లాలో కలుస్తూ 10లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తోంది. ఈ కాలువ నిర్మాణంలో 30వేలకు మందికి పైగా పాలమూరు కూలీలు, 2500 మంది వర్క్‌చార్జ్ సిబ్బంది, 900మంది కార్యాలయ సిబ్బంది, 10 సంవత్సరాల పాటు తవ్వకాల పనుల్లో నిమగ్నమయ్యారు. ఈ కాలువ హెడ్ రెగ్యూలేటర్ మూడు గేట్లను కలిగి ఉంది. 1967 ఆగస్టు 4ననాటి ప్రధాని ఇందిరా గాంధీ నీటిని విడుదల చేశారు. డ్యాం గ్యాలరీ దక్షిణ పదం నుండి కాలినడన వచ్చి నాటి ముఖ్యమంత్రి బ్రహ్మానంద రెడ్డితో ఇందిరాగాంధీ ఈ కాలువను ప్రారంభించారు.

జవహర్‌లాల్ కెనాల్ (కుడి కాలువ)...

ప్రాజెక్టు పనులను ప్రారంభించిన మొదటి సంవత్సరం 1956 అక్టోబర్ 10వ తేదీన నాటి ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి కుడి కాలువ తవ్వకాల పనులకు శంకుస్థాపన చేశారు. దీనికి జవహర్‌లాల్ కెనాల్ అని పేరు పెట్టారు. ఈ కాలువ నిర్మాణంలో 50 వేల మంది కూలీలు, 1250 మంది కార్యాలయ సిబ్బంది, వేలాది మంది వర్క్‌చార్జ్ సిబ్బంది తవ్వకపు పనుల్లో పాల్గొన్నారు. 1969 వరకు ఈ పనులు కొనసాగాయి. కాలువ పూర్తి నిర్మాణ దశ 245 మైళ్లు.

గుంటూరు, ప్రకాశం, జిల్లాల మీదుగా ప్రవహించి 178 చిన్న, పెద్ద వాగులను దాటుకుంటూ చివరకు సోమశిల వద్ద గల పెన్నానదిలో కలుస్తోంది. ఈ కాలువకు ప్రాజెక్టు హెడ్ రెగ్యులేటర్ వద్ద 9గేట్లను అమర్చారు. దక్షిణ విజయపురి వద్ద ప్రారంభమై సొరంగ మార్గం ద్వారా తన ప్రవాహాన్ని ప్రారంభిస్తోంది. 200 కిలోమీటర్ల పొడవున 11వేల క్యూసెక్కులతో 11.50 లక్షల ఎకరాలకు నీరందిస్తోంది. 1967 ఆగస్టు 4న నాటి ప్రధాని ఇందిరా గాంధీ నీటిని విడుదల చేసి జాతికి అంకితం చేశారు. దీనికి మన తొలి ప్రధాని జవహర్ లాల్ జ్ఞాపకార్థం ఆయన పేరు పెట్టారు.నాడు నీటికరువు కోరల్లో చిక్కిన పల్నాటి సీమ కృష్ణమ్మపరవళ్లతో పచ్చటిపైర్లతో సస్యశ్యామలం అయింది.

కాల్వల వివరాలు...



	కుడి కాలువ	ఎడమ కాలువ
పొడవు	276 మైళు	218 మైళ్లు
అడుగు భాగం వెడల్పు	250 అడుగులు	95 అడుగులు
ప్రవాహపు లోతు	15 అడుగులులు	22 అడుగులు
గరిష్ఠ నీటి విడుదల	21 వేల క్యూసెక్కులు	15వేలక్యూసెక్కులు
పిల్ల కాలువల పొడవు	3300 మైళ్లు	2400 మైళ్లు
పంట కాలువల పొడవు	9000 మైళు	6000 మైళ్లు
మట్టి పని	149.48 మీ.ఘ.గ	144 మీ.ఘ.గ
అంచనా వ్యయం	47.70 కోట్లు	44.10 కోట్లు

నిర్మాణం పూర్తి కాక ముందే నీటి విడుదల..

సాగర్ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి కాక ముందే కాలువలకు నీటి విడుదలను చేశారు. 1967 నాటికి ప్రాజెక్టు నిర్మాణం ఒక స్థాయికి వచ్చింది. అదే సమయంలో నీటి విడుదల చేసి 15-5-1968 నాటికి డ్యాం నిర్మాణం పూర్తి చేశారు. 1974లో రేడియల్ క్రస్ట్ గేట్లను ఏర్పాటు చేశారు. దీంతో డ్యాం నిర్మాణం పూర్తయింది.

ముఖ్య వివరాలు..

- నీరు పొర్లే రాతి కట్టడం (స్పీల్‌వే) పొడవు: 1,545 అడుగులు
- ఎడమ మట్టి కట్ట పొడవు:8,400 అడుగులు
- కుడి మట్టి కట్ట పొడవు: 2,800 అడుగులు
- క్రస్ట్ గేట్ల సంఖ్య:26
- క్రస్టు గేట్ల పరిమాణం:4544 అడుగులు
- కుడి కాలువ పొడవు: 203 కిలోమీటర్లు
- ఎడమ కాలువ పొడవు: 179 కిలోమీటర్లు

ప్రాజెక్టు నిర్మాణ క్రమం..

- 1903లో కృష్ణానదిపై ప్రాజెక్టు నిర్మించాలన్న ఆలోచన
- 1930లో ప్రాథమిక స్థాయి ప్రాజెక్టు నివేదిక తయారీ
- 17-6-1955 పరిపాలనా అనుమతి
- 10-12-1955 ప్రాజెక్టు శంకుస్థాపన
- 12-7-1957లో మసనరి డ్యాం నిర్మాణం ప్రారంభం
- 1960 కేంద్ర ప్రభుత్వం నుంచి అంచనా ఆమోదం
- 4-8-1967లో కుడి, ఎడమ కాలువలకు నీటి విడుదల
- 1974 రేడియల్ క్రస్ట్ గేట్ల నిర్మాణం పూర్తి
- 17-10-1974 మొదటి సారిగా 590 అడుగులకు చేరిన నీటి మట్టం
- 15-10-1996లో వరద నీరు 8,57,770 క్యూసెక్కులు వచ్చింది.

పెరిగిన ప్రాజెక్టు అంచనా వ్యయం..

ఈ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం 1960లో కేంద్ర రూ.91.12 కోట్లను మంజూరు చేసింది.1989లో ప్లానింగ్ కమిషన్ ప్రాజెక్టు అంచనా వ్యయాన్ని సవరించి రూ.163.54 కోట్లు మంజూరు చేసింది. అనంతరం ప్రాజెక్టు పరిధిలో ఎన్నో మార్పులు జరిపి విస్తరించారు. 2005 నవంబర్ చివరకు ప్రాజెక్టుపై వెచ్చించిన మొత్తం వ్యయం రూ.1300 కోట్లకు మించలేదు. ఎడమ కాలువ కింద నల్లగొండ, ఖమ్మం, కృష్ణా జిల్లాలో 9.76 లక్షల ఎకరాలు, కుడి కాలువ కింద 11.18 లక్షల ఎకరాలు సాగులోకి వచ్చాయి. నిర్మాణ వ్యయాన్ని పరిశీలిస్తే ఎకరాకు రూ.6200 మించలేదు. అయితే ప్రస్తుతం సాగర్ ఆధునికీకరణ పనులకు ప్రభుత్వం రూ.4,444 కోట్లు మంజూరు చేసింది.

జిల్లా చరిత్రనే మార్చేసిన సాగర్ జలాలు..

సాగర్ ప్రాజెక్టు నిర్మాణంతో జిల్లాలోని 16 మండలాలలకు సాగునీరు అందుతోంది. ఆయకట్టు స్థిరీకరణతో జిల్లాకు అన్యాయం జరిగిందని గుర్తించిన అధికారులు ఎత్తిపోతల పథకాల ద్వారా జిల్లాలో మరో లక్ష ఎకరాలకు సాగునీరు అందేలా చర్యలు తీసుకున్నారు. ప్రస్తుతం ఆధునికీకరణ పనులు పూర్తి కాక పోవడంతో చివరి భూములకు నీరందక బీళ్లుగా మారాయి. 1955వ సంవత్సరం డిసెంబర్ 10వ తేదీన జవహర్‌లాల్ నెహ్రూ ప్రాజెక్టు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. 1967వ సంవత్సరం ఆగస్టు 4వ తేదీన సాగర్ కుడి, ఎడమ కాలువలకు అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ నీటిని విడుదల చేశారు. కుడి కాలువ ద్వారా గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో 11 లక్షల ఎకరాలకు, ఎడమ కాలువ ద్వారా ఖమ్మం, నల్లగొండ, కృష్ణా, పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి జిల్లాలో కొంత భాగం కలిపి మరో 11 లక్షల ఎకరాలు సాగవుతోది. కుడి కాలువపై 90 మెగావాట్లు, ఎడమ కాలువపై 60 మోగా వాట్లు జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను నిర్మించారు.



లారీ బోల్తా: డ్రైవర్ మృతి

నాగార్జునసాగర్: హిల్‌కాలనీలో గురువారం లారీ బోల్తా పడి డ్రైవర్ మృతి చెందాడు. ఎస్సై గౌరునాయుడు తెలిపిన వివరాల ప్రకారం మర్కాపురంకు చెందిన కరీముల్ల(30) అనే వ్యక్తి లారీ డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్నాడు. ముంబై నుంచి గుంటూరుకు లోడుతో వెళుతున్న లారీ అదుపు తప్పి డౌన్ పార్కు ముత్యాలమ్మ గుడి వద్ద లోయలో పడింది. దీంతో డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సాగర్ కమలానెహ్రూ ఏరియా ఆసుపత్రికి తరలించి పోస్టు మార్టం నిర్వహించామని తెలిపారు. అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

వివాహిత అనుమానాస్పద మృతి


రోదిస్తున్న కుటుంబ సభ్యులు


గ్రామంలో పోలీసుల బందోబస్తు

నిడమనూరు: మండల పరిధిలోని ఎర్రబెల్లి శివారు బంటువారిగూడెం గ్రామంలో గురువారం వివాహిత అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. గ్రామస్థులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కనగతల్ మండల కేంద్రానికి చెందిన గోనెల యాదయ్య కూతురు మమత(19)కు బంటువారిగూడెం గ్రామానికి చెందిన మెరుగు భాస్కర్‌తో ఐదు నెలల క్రితం వివాహం జరిగింది. వివాహ సమయంలో కట్నం కింద రూ.మూడున్నర లక్షల నగదు, కొంత బంగారం ఇవ్వడం జరిగింది. పెళ్లైన కొద్ది రోజులకే అదనపు కట్నం కోసం తరచూ భార్యభర్తల నడుమ గొడవలు జరుగు తున్నాయి. ఈ క్రమంలో కన్నెకల్ శివారు నారాయణపురం గ్రామంలో ఉన్న తన తల్లిని తీసుకొచ్చేందుకు భాస్కర్ వెళ్లాడు. ఇంట్లో మమత ఒంటరిగా ఉంది. మధ్యాహ్నం సమయంలో భర్త, అత్త వచ్చి చూడగా ఉరేసుకుని ఉంది. గ్రామంలోనే ఉన్న ఉన్న బావమరిది ఏసుకు భాస్కర్ సమాచారం అందించాడు. కాగా, మమత మృతిపై అనుమానాలు ఉన్నాయని మృతురాలి కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని యువతి మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో అవాంచనీయ సంఘటనలు జరగకుండా హాలియా సీఐ పార్థసారథి, నిడమనూరు, హాలియా, త్రిపురారం, పెదవూర, తిరుమలగిరి ఎస్‌ఐలు యాదయ్య, వెంకట్, ఆరిఫ్, శ్రీనివాస్‌నాయక్, కుర్మయ్యలు బందోబస్తు ఏర్పాటు చేశారు. మృతదేహానికి పంచనామా నిర్వహించి పోస్ట్‌మార్టం నిమిత్తం నల్లగొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతురాలి తండ్రి గోనెల యాదయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

మాడ్గులపల్లి :విద్యుత్ షాక్‌తో తీవ్ర గాయాల పాలైన మహిళ హైదరాబాద్ గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందింది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని చిన్నగూడెం గ్రా మానికి చెందిన కొమ్ము శివ శంకర్ భార్య మమత (20) ఇంటిపై ఆరబెట్టిన బట్టలు తీస్తుండగా, విద్యుత్ షాక్‌తో కింద పడింది. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే మిర్యాలగూడ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో వైద్యులు హైదరాబాద్‌లోని గాంధీ ఆస్పత్రికి పంపించారు. గురువారం చికిత్స పొందుతూ మృతి చెందింది.


మమత (ఫైల్)

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి ..

కట్టంగూరు: మండలంలోని అయిటిపాముల గ్రామంలో గురువారం తెల్లవారు జామున లారీ ఢీ కొని వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. గ్రామానికి చెందిన పాపట్ల శ్రీనివాస్‌రెడ్డి (42) అనే రైతు వ్యవసాయ బావి వద్దకు వెళ్ళి తిరిగి వస్తుండగా సూర్యాపేట నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న లారీ ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నకిరేకల్ ప్రభుత్వ ఆస్పత్రికి త రలించారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ రంజిత్ తెలిపారు.

గుట్కాల పట్టివేత

తిప్పర్తి: మండల కేంద్రసమీపంలో నల్లగొండ రోడ్‌లో ఉన్న లక్ష్మి బాలాజీ రైస్ మిల్‌లో విజిలెన్స్ అధికారులు గురువారం గుట్కా ప్యాకెట్లను పట్టుకున్నారు. ఎస్‌ఐ శివకుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. విజిలెన్స్ సీఐ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో రైస్‌మిల్‌లో అక్రమంగా నిల్వ ఉన్న సుమారు రూ.లక్షా 30 వేల విలువ చేసే గుట్కా ప్యాకెట్లను పట్టుకున్నామని తెలిపారు. మండలకేంద్రానికి చెందిన నగేష్, చీదెళ్ళ రమేష్‌లపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

డ్రంకెన్ డ్రైవ్ కేసులో జరిమానా

నిడమనూరు: మద్యం తాగి వాహనాలు నడిపిన వారికి, నిషేధిత గుట్కా విక్రయదారులకు జరిమానా విధిస్తూ నిడమనూరు జూనియర్ సివిల్ కోర్టు న్యా యమూర్తి రాధాకృష్ణమూర్తి గురువారం తీర్పు చెప్పారు. కోర్టు నాజిర్ దైద శ్రీని వాస్ తెలిపిన వివరాల ప్రకారం త్రిపురారం మండల కేంద్రంలో పోలీసులు వా హనాలు తనిఖీ చేస్తుండగా మిర్యాలగూడకు చెందిన యజ్దన్‌బాబా, ఈవు లాల య్య, పెద్దవూర మండలం పులిచర్ల గ్రామానికి చెందిన నరెందర్‌రెడ్డి మద్యం తా గి వాహనాలు నడుపుతున్నారని పోలీసులు గమనించారు. నిందితులను కోర్టులో హాజరుపర్చగా రూ.2 వేల చొప్పున జరిమానా విధిస్తూ జడ్జి తీర్పు చెప్పారని వెల్లడించారు. అదే విధంగా తిరుమలగిరిసాగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చిట్యాల నందిత వద్ద 25 నిషేదిత గుట్కా పాకెట్లను పోలీసులు పట్టుకున్నారు. గురువారం ఆమెను కోర్టులో హాజరుపర్చగా రూ.వెయ్యి జరిమానా విధించారని ఆయన తెలిపారు.

బాట వివాదంలో పలువురిపై దాడి: పోలీసులకు ఫిర్యాదు

కనగల్: మండలంలోని బాబాసాయిగూడెం గ్రామంలో బాట వివాదంలో గురువారం జరిగిన ఇరువర్గాల ఘర్షణలో పలువురికి గాయాల య్యాయి. బాధితులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. సుంకిరెడ్డి జానిరెడ్డి భూమి నుంచి శీలం రమేష్‌రెడ్డి తన భూమికి బాట వదలాలని కొన్నేళ్లుగా గొడవ పడుతున్నాడు. అందుకు వారు ఒప్పుకోక పోవటంతో పొలం వద్ద పని చేసుకుంటున్న తమపై విచక్షణా రాహితంగా కర్రలతో దాడికి దిగి గాయపరిచినట్లు తెలిపారు. దాడి చేసిన రమేష్‌రెడ్డి, అతడికి సహ కరించిన వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు బాధితులు పేర్కొన్నారు.

నకిలీ బంగారంతో మోసగిస్తున్న.. గ్యాంగ్ అరెస్టు

● పరారీలో నలుగురు ● 8 లక్షలు స్వాధీనం

చౌటుప్పల్ టౌన్: నకిలీ బంగారంతో అమాయకులను మోసంచేస్తున్న సుగాలి గ్యాంగ్‌ను యాదాద్రి భువనగిరి జిల్లా పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు గురువారం చౌటుప్పల్ ఏసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీసీపీ యాదగిరి వివరాలు వెల్లడించారు. కడప జిల్లా వీరబల్లే మండలం తాటిగుంట పాలెం గ్రామానికి చెందిన పోమార్ వీరన్న అలియాస్ ప్రసాద్, పోమార్ విక్రమ్ అలియాస్ రవి, పోమార్ ఆనంద్, పోమార్ కిషోర్, గలివేడుకు చెందిన ఒంటెద్దు కిష్టయ్య, అయాచీ శాంతకుమార్, రవికుమార్, మహిమా రాజు, శ్రీకృష్ణ, చిత్తూరు జిల్లా పుంగనూర్ మండలం పాలెం పల్లి గ్రామానికి చెందిన బూక్యా ఇంద్ర రాజులు గ్యాంగ్‌గా ఏర్పడ్డారు. నకిలీ బంగారాన్ని అసలు బంగారమని చెప్పి అమాయకులను మోసం చేయడం ఈ గ్యాంగ్ వృత్తి. మారుమూల ప్రాంతాలను ఎంచుకోని, గుడిసెలు వేసుకొని పిట్టలు పట్టేవారిగా నటించి అక్కడి ప్రజలతో పరిచయాలు పెంచుకుం టారు. గత జూన్ నెలలో చౌటుప్పల్ మండల కేంద్రానికి చెందిన మారుపాక నరేష్‌ను ప్రసాద్ (వీరన్న), విక్రమ్ (రవి)ల పేర్లతో అజ్ఞాతవ్యక్తులు పరిచయం చేసుకున్నారు. తాము పిట్టలు పట్టి జీవనం సాగిస్తామని చెప్పి నమ్మించారు. నరేష్ వ్యవసాయ భూమిలోనే గుడి సెలు వేసుకొని వారం రోజుల పాటు ఉండి వెళ్లిపోయారు. వారం రోజుల అనంతరం నరేష్‌కు ప్రసాద్ ఫోన్ చేశాడు. మా సోదరుడు మైసూర్ లో జేసీబీతో పనులు చేస్తుండగా మూడు కిలోల బంగారం గల బిందె దొరికింది. అవసరమనుకుంటే బంగారాన్ని కంసలి చేత పరిక్షించుకొమ్మని నమ్మబలికారు. నరేష్ వారు ఇచ్చిన 8 బంగారు గుళ్లను తీసుకొని పరిక్షీంచగా నాణ్యమైన బంగారంగా తెలింది. దీంతో నరేష్ మూడు కిలోల బంగారాన్ని కొనుగోలు చేయుటకు నిశ్చయించుకున్నాడు. వెంటనే ప్రసాద్‌కు ఫోన్ చేసి మూడు కిలోలకు ఏడు లక్షలు ఇస్తానని చెప్పి డీల్ ఓకే చేసుకున్నాడు. నరేష్ మదన పల్లి కి వెళ్లి వారికి రూ.7 లక్షలు అప్పగించి మూడు కిలోల బంగారాన్ని తీసుకొని చౌటుప్పల్ చేరుకున్నాడు. 22న కంసలి వద్దకు వెళ్లి బంగారాన్ని పరీక్షించగా నకిలీ అని తేలింది. మోసపోయానని నిర్ధారించుకొని 23న పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

ఇలా దొరికారు..

చౌటుప్పల్ మండలం దామెర గ్రామం వద్ద అనుమానస్పదంగా తిరుగుతున్న వీరన్న (ప్రసాద్), విక్రమ్ (రవి)లను బుధవారం అరెస్ట్ చేశారు. వారు ఇచ్చిన సమాచారంతో ఆనంద్, కిషోర్, ఇంద్రరాజ్, కిష్టయ్యను అరెస్టు చేశారు. శాంతకుమార్, రవికుమార్, మహిమ రాజు, శ్రీకృష్ణ లు పరారీలో ఉన్నారు. వారి నుంచి రూ.8 లక్షల 9 వేల రూపాయల నగదు, నాలుగు కత్తులు, 8 సెల్ ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నారు. మూడు కిలోల నకిలీ బంగారాన్ని సీజ్ చేశారు. కాగా, కేసు త్వరితగతిన చేదించిన ఏసీపీ స్నేహిత, సీఐలు నవీన్ కుమార్, నవీన్ బాబు, ఎస్‌ఐలు నవీన్‌లబాబు, మహేష్ లను డీసీపీ యాదగిరి అభినందించారు.

అమాయకులే లక్ష్యంగా ..

గ్రామీణ ప్రాంతాలలోని అమాయకులను లక్ష్యంగా చేసుకొని సుగాలి గ్యాంగ్ నకిలీ బంగారంతో ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని చౌటుప్పల్, తిప్పర్తి, మునుగోడు మండలాలలో ముగ్గురికి నకిలీ బంగారాన్ని ఇచ్చి సుమారు 15 లక్షల రూపాయలను దోచుకున్నారు. హయత్‌నగర్ కు చెందిన ఒక బాధితుడు, నల్లగొండ జిల్లా నాంపల్లికి చెందిన వ్యక్తి ఒకరు నకిలీ బంగారంతో మోసపోయినట్లు తెలిసింది. నల్లగొండ జిల్లా తిప్పర్తి, మునుగోడు మండలాలలో గత మే, జులై మా సాలలో నకిలీ బంగారంతో ఇద్దరిని మోసగించి రూ.7 లక్షల 50 వేలు తీసుకున్నారు.

ఎమ్మార్పీఎస్ మండల యువసేన దీక్షలు ప్రారంభం

మునుగోడు: ఎస్సీ వర్గీకరణతోనే సామాజిక న్యాయం సాధ్యమవుతుందని ఎమ్మార్పీఎస్ నాయకులు పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ యువసేన ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణపై పాలకులు నిర్లక్ష్యం చూపుతున్నారని అన్నారు. కార్యక్రమంలో పందుల మల్లేశం, అధ్యక్షుడు పందుల సంపత్‌కుమార్, దుబ్బ జల్లయ్య, జీడిమడ్ల యాదయ్య, ఎంపీటీసీ పందుల భాస్కర్, విజయభాస్కర్, దుబ్బ రవి, పందుల పాండరీ, పందుల పర్వతాలు, రమేష్, నారేపల్లి రాజు పాల్గొన్నారు.

గ్రామజ్యోతి కొండెక్కిందా..!

- నామమాత్రంగా గ్రామాభివృద్ధి కమిటీలు
- అటకెక్కిన ప్రతిపాదనలు
- గ్రామాల్లో రాజ్యమేలుతున్న సమస్యలు

నాంపల్లి: సాధారణంగా ఏదైనా పథకాన్ని ప్రవేశపెట్టి అందులో ప్రజలను భాగస్వాములను చేస్తే దాని వల్ల వచ్చే ఫలితాలు అద్భుతంగా ఉండడం సహజం. కానీ పథకాన్ని ప్రారంభించి, అన్ని వర్గాల ప్రజలను అందులో మిళితం చేసినా ఫలితాలే కనిపించలేదంటే పథకంపై పర్యవేక్షణ, అమలు తీరు ఏలా ఉంటుందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. ప్రస్తుతం ఇదే కోవలోకి చేరింది రెండేళ్ల క్రితం అట్టహాసంగా ఆరంభమైన 'గ్రామజ్యోతి' పథకం.

మహాత్మాగాంధి కలలు కన్న గ్రామ స్వరాజ్యం, స్వచ్ఛ గామాలు లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 2015 ఆగష్టు 17న గ్రామ'జ్యోతి' పథకాన్ని ప్రారంభించింది. పథకం ప్రారంభంలో పక్షం రోజులు హడావిడి చేసిన అధికారులు ఆ తరువాత గ్రామ'జ్యోతి' పథకాన్ని గాలి కొదిలేశారు. పథకం ప్రారంభమై రెండేళ్లు కావొస్తున్నా ప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోవడంతో గ్రామజ్యోతి పథకం ఆచరణలో మసకబారుతోంది. గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి బాటలో నడిపించడానికి ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేశారు. విద్య, వైద్యం, తాగునీరు, వ్యవసాయం, పారిశుధ్యం, పశు సంవర్ధక శాఖ తదితర ఏడు అంశాలపై గ్రామ కమిటీలను నియమించారు. పథకం ప్రారంభించి రెండేళ్లు కావొస్తున్నా కమిటీల్లో నిస్తేజమే కనిపిస్తోంది. నాంపల్లి మండలంలో 21 గ్రామ పంచాయతీలు ఉండగా 67 గ్రామాలు ఉన్నాయి. గ్రామజ్యోతి పథకంలో భాగంగా ఒక్కో గ్రామపంచాతీకి ఏడు కమిటీల చొప్పున మొత్తం 147 కమిటీలను ఏర్పాటు చేశారు. ఆరంభంలో కమిటీలు కొంత వరకు శూరత్వం చూపినా తర్వాత ఎవరూ గ్రామాలను పట్టించుకున్న పాపాన పోలేదు. ఫలితంగా పథకం నీరుగారుతోంది.

మొక్కుబడిగా కమిటీలు..

గ్రామజ్యోతిలో నిర్ధేశించిన కమిటీలలో చైర్మెన్, కన్వీనర్‌తో పాటు నలుగురు సభ్యులను ఏదో మొక్కుబడిగా ఎన్నుకున్నారు. కాగా గ్రామాల్లో విద్య, వైద్యం, తాగునీరు, రహదారులు, పారిశుధ్యం తదితర సమస్యలు పేరుకుపోయి ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పంధించి గ్రామాల అభివృద్ధికి నిధులు మం జూరు చేసి గ్రామ'జ్యోతి' పథకం కొండెక్కకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

గ్రామాల్లో అన్ని సమస్యలే



గ్రామాల్లో ఎక్కడ చూసినా సమస్యలే కనిపిస్తున్నాయి. సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలపై పాలకులకు, అధికారులకు పట్టింపులేదు. అధికారులు ఇప్పటికైనా సమస్యలపై దృష్టి సారించాలి.

- కసిరెడ్డి శ్రీను, సీపీఐ మండల కార్యదర్శి

క్రీడా పోటీల్లో పాల్గొనాలి: బీజేవైఎం



వాల్‌పోస్టర్ విడుదల చేస్తున్న బీజేవైఎం నాయకులు

నాంపల్లి: పండిట్ దీన్‌దయాల్ ఉపాధ్యాయ శత జయంతి ఉత్సవాలలో భాగంగా బీజేవైఎం ఆధ్వర్యంలో నిర్వహించే క్రీడా పోటీల్లో యువత పాల్గొనాలని బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి పానగంటి మహేష్‌గౌడ్ పిలుపునిచ్చారు. గురువారం మండలకేంద్రలో క్రీడా పోటీల వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. ఈనెల 4న నల్లగొండ ఎన్‌జీ కళాశాల మైదానంలో క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పోటీలకు మండలం నుంచి క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు బొడ్డుపల్లి శేఖర్, వేముల మహేష్, వేముల నాగరాజు, బొడ్డుపల్లి అశోక్, గోవర్ధన్, రంజిత్ గిరి, నారాయణ, అమర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఏబీవీపీ ఆధ్వర్యంలో ధర్నా



ధర్నా నిర్వహిస్తున్న విద్యార్థులు

మర్రిగూడ: సమయానికి అనుకూలంగా బస్సులు నడపాలని గురువారం ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యార్థులు బస్టాండ్ వద్ద రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ విద్యార్థి నాయకులు మాట్లాడుతూ దూర ప్రాంతాల నుంచి మర్రిగూడకు విద్యను అభ్యసించడానికి వస్తున్న విద్యార్థులకు ఉదయం, సాయత్రం వేళల్లో బస్సులు అందుబాటులో ఉండడంలేవని పేర్కొన్నారు. దీంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అధికారులు స్పందించి బస్సులు సమయపాలన పాటించాలని కోరారు.

మైనింగ్ తవ్వకాలు అడ్డగింత



ఊరగుట్టపై మైనింగ్ తవ్వకాలు జరుపుతున్న దృశ్యం

మర్రిగూడ: మండలంలోని వట్టిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఊరగుట్ట సర్వే నెంబర్ 127లో గురువారం అక్రమంగా జరుగుతున్న మైనింగ్ తొవ్వకాలను ఎంపీటీసీ మారేగోని వెంకటయ్య అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనింగ్‌పేరుతో గుట్టలపై ఎరవేసి సంపదను కొల్లకొట్టడంతో ఈ ప్రాంతం ఏడారిగా మారుతుందన్నారు. వట్టిపల్లి, బట్లపల్లి గ్రామాల మధ్య ఉన్న ఊరగుట్టపై ఆయా గ్రామాల ప్రజలు వందలాది మంది రైతులు ఆధారపడి పశువులను, మేకలను, గొర్రెలను మేపుతూ వాటిని పోషిస్తు జీవనోపాధి పొందుతున్నారని అసలే ఈ ప్రాంతం ఫ్లోరైడ్ ప్రాంతమని, మైనింగ్ తవ్వకాలను జరిపితే మరింతగా భూగర్భ జలాలు తగ్గిపోతాయన్నారు. అధికారులు స్పందించి మైనింగ్ తొవ్వకాలు నిలిపివేయాలని కోరారు.

మండల సాధనలో

విజయం సాధించాలని...

- విజయరాఖీ కట్టిన ఓంశాంతి సభ్యులు



రాఖీ కడుతున్న స్వర్ణకుమారి

చండూరు: గట్టుప్పల మండల సాధనలో విజయం సాధించాలని కోరుతూ గురువారం చేపట్టిన మండల దీక్షలో ఓంశాంతి మెడిటేషన్ బోధకురాలు స్వర్ణకుమారి మండల సాధన కమిటీ సభ్యులకు విజయ రాఖీ కట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఓంశాంతి సభ్యుల ఆశీస్సులతో మండలం సాధిస్తామన్నారు. కార్యక్రమంలో ఓంశాంతి సభ్యులు గంజి వెంకటేశం, మండల సాధన సభ్యులు బీపీఎల్ గౌడ్, భీమగాని మల్లేశం, మోదుగు బాల్‌రెడ్డి, సుధాకర్, రమేష్‌నేత, ఖమ్మం రాజశేఖర్, వర్కాల యాదగిరి, రాపోలు సత్తయ్య పాల్గొన్నారు.

గ్యాస్ సమాచారం

(మునుగోడు)

విజయలక్ష్మి భారత్ గ్యాస్ ఏజెన్సీలో బుక్ చేసుకున్న మూడు రోజుల్లో గ్యాస్ వస్తుంది. ఆన్‌లైన్ ఫోన్ నెంబర్. 08681 237858, 94401 56789

అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

- టీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి గార్లపాటి కృష్ణారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న గార్లపాటి కృష్ణారెడ్డి

చండూరు: అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలను ఇవ్వాలని టీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి గార్లపాటి కృష్ణారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జర్నలిస్టులు వ్యయ, ప్రయాసాలకోర్చి ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉంటున్నారని ఆయన పేర్కొన్నారు. అర్హులందరికీ అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. జర్నలిస్టుల సంక్షేమంకోసం టీయూడబ్ల్యూజే కృషి చేస్తుందన్నారు. సమావేశంలో నియోజకవర్గ కన్వీనర్ బొమ్మరబోయిన వెంకన్న, మండల అధ్యక్ష, కార్యదర్శులు మొగుదాల వెంకన్న, వంశీ, కేసాని శ్రీధర్‌రెడ్డి, బరిగెల శ్రీనివాస్, వనమాల ప్రభాకర్, మహ్మద్ ఎజాసొద్దీన్, పరమేష, మారగోని శ్రీను, సంగెపు మల్లేశ, శంకర్ పాల్గొన్నారు.

'ఎస్‌పీఎం కార్మికులను క్రమబద్ధీకరించాలి'



ఎస్‌పీఎం కార్మికుల ధర్నాకు మద్దతు తెలుపుతున్న నాయకులు

నాంపల్లి: విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతుల కేంద్రాల్లో (ఎస్‌పీఎం) పనిచేస్తున్న ఒప్పంద కార్మికులను క్రమబద్ధీకరించాలని సీపీఎం, ఎమ్మార్పీఎస్ 1104 యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం మండల కేంద్రంలో ఎస్‌పీఎం కార్మికులు చేపట్టిన ధర్నాకు సంఘీభావం తెలిపి మాట్లాడారు. దశాబ్దాలుగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతుల కేంద్రాలలో పనిచేస్తున్న కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు. ధర్నాకు మద్దతు ప్రకటించిన వారిలో సీపీఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళీ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు బుషిపాక నర్సింహ్మ, 1104 యూనియన్ నాయకులు కె.వెంకట్‌రెడ్డి, పి.వెంకటయ్య, కె.కృష్ణయ్య, ఆర్.శ్రీనివాసులు, మధు, గణేష్ ఉన్నారు. కార్యక్రమంలో నాంపల్లి లక్ష్మయ్య, గొల్లూరి మోహన్, పగిళ్ల రవి, బొడ్డు రాజమౌళీ, ఎండీ.ఖలీల్‌పాషా, దోటి శంకర్, మహేష్, జాల కిరణ్, నేరళ్ల గిరి పాల్గొన్నారు.



లతీఫ్‌సాబ్ గుట్టపై దర్గా

లతీఫ్‌సాబ్ సమాధి

లతీఫ్‌సాబ్ గుట్టపై నుంచి నల్లగొండ పట్టణం

బ్రహ్మంగారి గుట్ట






బ్రహ్మంగారి గుట్టపై ఆలయం వద్ద బ్రహ్మంగారి విగ్రహం



లతీఫ్‌సాబ్ గుట్ట ప్రవేశద్వారం



హమారా నల్లగొండ



ఎన్నో పోరాటాల నెలవు... మరెన్నో సంఘర్షణల కొలువు... తెల్లవారకముందే వినిపించే గుడిగంటలు... అల్లా ప్రార్థనలు... మతసామరస్యాన్ని చాటిచెప్పే లతీఫ్‌సాహెబ్ గుట్ట... కాలజ్ఞానం చెప్పిన బ్రహ్మంగారి గుట్ట... వీటి చుట్టూ విస్తరించుకుంటూ వెళ్లిన అందమైన కట్టడాలు మన నీలగిరి అభివృద్ధి చిహ్నాలు.. ఇదీ హమారా నల్లగొండ.

● ఫొటోలు : విజయ్

మత్స్యకార్మికులపై దాడులు అరికట్టాలి

గుర్రంపోడు: మత్స్యకార్మికులపై జరుగుతున్న దాడులను ప్రభుత్వం వెంటనే అరికట్టాలని ముదిరాజ్ సంఘం రాష్ట్ర కార్యదర్శి పూల సత్యనారాయణ డిమాండ్ చేశారు. గురువారం మండలకేంద్రంలో నిర్వహించిన ముదిరాజ్‌ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెద్దవూర మండలం పోతునూరు చెరువులో చేపలు పడుతున్న మత్స్యకార్మికులపై అకారణంగా దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. సమావేశంలో ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు వెలుగు యాదయ్య ముదిరాజ్, జినుకల నగేష్, బైరబోయిన యాదయ్య, మేకల వెంకన్న, బైరి సైదులు, శ్రీను, లింగయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

'మూత' బడులు

● ప్రభుత్వ పాఠశాలలకు తాళం ● నిరుపయోగంగా భవనాలు



పశువుల పాకగా మారిన వద్దిరెడ్డిగూడెం ప్రాథమిక పాఠశాల

గుర్రంపోడు: ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి గ్రామాల్లో అధ్వానంగా మారింది. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ప్రభుత్వం ఎన్ని పథకాలు ప్రవేశపెట్టినా ఆచరణలో సాధ్యం కాక మండలంలోని చాలా గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలు మూతపడ్డాయి. దీనికి మొక్కుబడిగా విధులు నిర్వహించే కొంత మంది ఉపాధ్యాయులే కారణమని విద్యార్థుల తల్లిదండ్రులు చెబుతున్నారు. దీనికితోడు గ్రామీణ ప్రాంత ప్రజల్లో



మూతపడిన హరిజనపురం ప్రభుత్వ పాఠశాల

ప్రైవేట్ వి ద్యా సంస్థలపై మోజు పెరగడంతో తమస్థాయికి మించి ఫీజులు చెల్లించేందుకు సిద్ధ పడి పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు పంపిస్తున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులను ఆకర్షిం చేందు కు ప్రైవేట్ విద్యా సంస్థలు చేస్తున్న ఆర్భాటాలు అంత, ఇంతకాదు. మొదట్లో విద్యార్థుల తల్లిదండ్రులకు విషయం అర్థం కాకపోయినా ఫీజుల కోసం ఒత్తిడి తెస్తుండడంతో చేసేదేమిలేక ఫీజులు చెల్లిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాల లపై ప్రభుత్వం దృష్టి సారించి పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికే మండలంలో హరిజనపురం, కొండాపురం, నడ్డివారిగూడెం, సుల్తాన్‌పురం, వద్దిరెడ్డిగూడెం, పార్లపల్లి, తేనేపల్లి తండా పాఠశాలలు మూతపడ్డాయి. దీంతో ఇక్కడ పనిచేసే ఉపాధ్యాయులను ఇతర పాఠశాలలకు డిప్యూటేషన్‌పై పంపారు. పాఠశాల భవనాలు నిరుపయోగంగా ఉండడంతో శిథిలావస్థకు చేరుకున్నాయి.

పాఠశాల భవనాలను వినియోగించుకోవాలి



ప్రభుత్వ పాఠశాలల భవనాలు నిరుపయో గంగా ఉండడంతో శిథిలావస్థకు చేరుకుంటున్నా యి. అధికారులు స్పందించి వినియోగంలోకి తేవాలి.

● కట్ట కార్తీక్, కట్టవారిగూడెం

తట్టు, రూబెల్లా టీకాలపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారి

గుర్రంపోడు: తట్టు, రుబేల్లా టీకాలపై విద్యార్థులు అవగాహణ కలిగి ఉండాలని మండల వైద్యాధికారిని శ్వేత అన్నారు. గురువారం మండల కేంద్రంలోని విజ్ఞాన్ ఉన్నత పాఠశాల, నవోదయ, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలల్లో అవగాహణ నిర్వహించారు. ఈనెల 17న నిర్వహించే వాక్సిన్‌పై అపోహలు వద్దన్నారు. ప్రతి విద్యార్థి వాక్సిన్ వేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యాధికారి లావణ్యకుమారి, ప్రధానోపాధ్యాయులు పద్మ, చంద్రశేఖర్‌రెడ్డి, సైదిమియా, రావుల సైదులుగౌడ్ పాల్గొన్నారు.

సీఎం నిర్ణయంపై హర్షం

తిరుమలగిరి(సాగర్): 500 జనాభా కలిగిన తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చాలని సీఎం నిర్ణయించడంపై టీఆర్ఎస్ యువజన విభాగం మండల నాయకుడు రామకృష్ణ హర్షం వ్యక్తం చేశారు. తండాల్లో మౌలిక సదుపాయాలు, అభివృద్ధికి నిర్ణయం ఎంతగానో దోహదం చేస్తుందన్నారు. తండాల అభివృద్ధికి కేసీఆర్ చేస్తున్న కృషిని వారు కొనియాడారు. కార్యక్రమంలో దశరథ, వెంకటేశ్, శంకర్, లాలు పాల్గొన్నారు.

గుట్కా విక్రేత అరెస్టు

తిరుమలగిరి(సాగర్): మండల పరిధిలోని రాజవరం గ్రామంలో ప్రభుత్వం నిషేధిత గుట్కాలను అక్రమంగా విక్రయిస్తున్న చిట్యాల లలితను పోలీసులు అరెస్ట్ చేసి కోర్టుకు హాజరుపరిచారు. ఈ సందర్భంగా ఆమె నుంచి 25 గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ కుర్మయ్య తెలిపారు. ఎవరైనా అక్రమంగా గుట్కాలు విక్రయించినట్లైతే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

కూరగాయలు

మార్కెట్ ధరలు (కిలో)

హాలియా: టమాట 50, వంకాయ 30, పచ్చిమిర్చి 70, బెండకాయ 30, దొండకాయ, 25, దోసకాయ 15, గోకర 35 అలుగడ్డ 35, చామగడ్డ 35 ఉల్లిగడ్డ 15, కీరా 40, క్యారెట్ 70, బీట్‌రూట్ 40

గ్యాస్ సమాచారం

వివేకానంద గ్యాస్‌ఏజెన్సీ (హాలియా)
ఫోన్ నెంబర్: 08680 278999

జూలై 15వరకు బుక్ చేసుకున్న వారికి సరఫరా చేస్తారు.

సినిమాలు (హాలియా)

అచ్చిరెడ్డి: గౌతమ్‌నందా

వర్మీ కంపోస్టు తయారీపై శిక్షణ



శిక్షణ లో మాట్లాడుతున్న బాలాజినాయక్

త్రిపురారం: మండలంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో ఆర్యా ప్రాజెక్టు పథకం కింద వ్యాపార సరళిలో వానపాముల ఎరువుల తయారీపై యువ రైతులకు నాలుగు రోజుల శిక్షణ గురువారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా కంపసాగర్, గడ్డిపల్లి ప్రోగ్రాం కో ఆర్డినేటర్లు బాలాజీనాయక్, నరసింహారెడ్డిలు వర్మికంపోస్టు తయారీ, వినియోగం వల్ల కలిగే ఉపయోగాలను వివరించారు. కార్యక్రమంలో గృహ విజ్ఞాన శాస్త్రవే త్త కృష్ణవేణి, శంకర్, వీరాంజనేయులు, హరిక బాబుసాయిపేట, జి.అన్నారం రైతులు పాల్గొన్నారు.

భూ రికార్డులు పకడ్బందీగా నిర్వహించాలి: ఆర్డీవో



రికార్డులు పరిశీలిస్తున్న ఆర్డీవో

గుర్రంపోడు: భూమి రికార్డులు పకడ్బందీగా నిర్వహించాలని దేవరకొండ ఆర్డీవో లింగ్యానాయక్ అన్నారు. గురువారం గుర్రంపోడు తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసి మాట్లాడారు. భూమి రికార్డుల్లో రైతుల పేర్లు, విస్తీర్ణం వివరాలు సక్రమంగా నమోదు చేయాలని సూచించారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట తహసీల్దార్ సురిగి సైదులు, ఆర్ఐ మహేష్‌లు ఉన్నారు.

బోధనేతర సిబ్బంది వేతనాలు పెంచాలి

హాలియా: రాష్ట్ర వ్యాప్తంగా కస్తూర్బా గాంధీ విద్యాలయాల్లో పని చేస్తున్న నాన్‌టీచింగ్, వర్కర్స్‌కు ఉద్యోగ భద్రత కల్పించి, వేతనాలు పెంచాలని తెలంగాణ ప్రగతిశీల కస్తూర్బా బాలికల విద్యాలయం కాంట్రాక్ట్, వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం మండల తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా యూనియన్ జిల్లా నాయకులు కరుణ మాట్లాడుతూ కస్తూర్బా విద్యాలయాల్లో పని చేస్తున్న నాన్ టీచింగ్ వర్కర్స్‌కు ఉద్యోగ భద్రత కల్పించి, కెజీబీవీలోని బొదనేతర సిబ్బందికి పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. పని గంటలను తగ్గించి సమాన పనికి, సమాన వేతనం ఇవ్వాలని, ప్రసూతి సెలవులు, జాతయ సెలువులు, వారానికి ఒక్క రోజు సెలవులు అమలు చేయాలని వినతి పత్రంలో కోరారు. కార్యక్రమంలో నాయకులు సుధా, నిర్మల, అజచ్చమ్మ, బిచ్చాలి, యాదగిరి, సాగర్ పాల్గొన్నారు.



హాలియాలో వినతి పత్రం అందజేస్తున్న నాయకులు



పెద్దవూరలో వినతిపత్రం అందిస్తున్న నాయకులు

పెద్దవూర: కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో పనిచేస్తున్న నాన్‌టీచింగ్, వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించి వేతనాలను పెంచాలని కోరుతూ గురువారం తహసిల్దార్ సీహెచ్. విజయ్‌కుమార్‌కు నాన్‌టీచింగ్, వర్కర్ల యూనియన్ ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకురాలు స్రవంతి మాట్లాడుతూ ఎనిమిది గంటల పనిదినాలను కల్పించాలని, పీఎఫ్, ఈఎస్ఐ సదుపాయాలు, హెల్త్‌కార్డులు అందివ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శోభారాణి, సుజాత, లక్ష్మమ్మ, జుమ్మ, సాగర్, గిరి పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు

తిరుమలగిరి(సాగర్): మండల పరిధిలోని నాగార్జునపేటతండాలోని అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. గురువారం నిర్వహించిన కార్యక్రమానికి ఐసీడీఎస్ సీడీపీవో గంధం పద్మావతి హాజరై మాట్లాడుతూ బాలింతలు తప్పనిసరిగా బిడ్డ పుట్టిన వెంటనే వారం రోజుల పాటు తల్లి పాలను అందజేయాలని దీంతో పాటు రెండు సంవత్సరాల వయస్సు వచ్చే వరకు చిన్నారులకు తల్లిపాలు ఇవ్వడం ఎంతో శ్రేయస్కరమన్నారు. చిన్నారులకు తల్లి పాలతో పాటు అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే పౌష్టిక, సమతూల్య ఆహారాన్ని అందిస్తే వారు ఆరోగ్యవంతంగా ఉంటారన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్రీలత, నాట్కో ట్రస్ట్ ప్రతినిధులు జనార్ధన్, శంకర్, స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు రామచంద్రారెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు తదిరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న సీడీపీవో

ఎల్లాపురంతండా.. అంగన్‌వాడీకేంద్రంలో గురువారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ కొర్ర లలిత ఆశ, జయ, నాగమ్మ, లీలావతి, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



సీజనల్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలి

డాక్టర్ రఘురాం, పీహెచ్‌సీ

ఆంధ్రజ్యోతి : ఈ సీజన్‌లో ఎలాంటి వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉంటాయి?

వైద్యాధికారి : వర్షాకాలంలో ప్రధానంగా డెంగ్యూ, మలేరియా, చికన్‌గున్యా, టైఫాయిడ్, విష జ్వరాలు ఎక్కువగా వస్తాయి.

ఆంధ్రజ్యోతి : వ్యాధులు ప్రబలకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?

వైద్యాధికారి : పరిశుభ్రమైన ఆహారాన్ని తీసుకోవడంతోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి.

ఆంధ్రజ్యోతి : గ్రామీణ ప్రాంతంలో నివసించేవారికి స్వైన్‌ఫ్లూ సోకే అవకాశాలు ఉంటాయా?

వైద్యాధికారి : గ్రామీణ ప్రాంతాల్లో నివసించే వారికి స్వైన్‌ఫ్లూ సోకే అవకాశాలు తక్కువ. గాలి, వెలుతురు సోకే విశాలమైన ప్రదేశాలు ఉన్నందున స్వైన్‌ఫ్లూ సోకే అవకాశాలు తక్కువ.

- డిండి

తపాలాశాఖ సేవలను సద్వినియోగపర్చుకోవాలి

దేవరకొండ : తపాలాశాఖ సేవలను ప్రజలు సద్వినియోగపర్చుకోవాలని దేవరకొండ తపాలాశాఖ అధికారి వెంకన్న అన్నారు. గురువారం కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈనెల 9,10 తేదీల్లో పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల విద్యార్థినీ, విద్యార్థులకు బాపూజీ మీరే ప్రేరణ అనే అంశంపై లెటర్ రైటింగ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విజేతలకు అక్టోబర్ 2 బహుమతులు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. వివరాలకు దేవరకొండ తపాలాశాఖను సంప్రదించాలని అన్నారు.

కూరగాయల ధరలు

టమాట కిలో రూ.60, ఆలుగడ్డ40, పచ్చిమిర్చి80, బెండకాయ40, కాకరకాయ 40, దొండకాయ40, క్యాబేజీ 45, దోసకాయ40, క్యారెట్30, బీరకాయ40, చిక్కుడు60, చామగడ్డ25, వంకాయ30, పాలకూరకట్ట10, కొత్తిమీర5, పుదీన5.

సినిమాలు

దేవరకొండ
మనోజ్ - పిదా
శ్రీవెంకటేశ్వర - గౌతమ్‌నంద

గ్యాస్ సమాచారం

జులై 30 వరకు బుక్ చేసుకున్న హెచ్‌పీగ్యాస్ వినియోగదారులకు దేవరకొండ పట్టణంతోపాటు పెద్దవూర మండలంలో శుక్రవారం గ్యాస్ సరఫరా చేస్తారు.

కంప్యూటర్ విద్య మిథ్యేనా...

- సక్సెస్ పాఠశాలల్లో శిక్షకులు లేక అటకెక్కిన పరికరాలు
- నీరుగారుతున్న ప్రభుత్వ లక్ష్యం
- ఆవేదన వ్యక్తం చేస్తున్న విద్యార్థులు

డిండి : గ్రామీణ ప్రాంత ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమంలో విద్యను అందించేందుకు 2009 సంవత్సరంలో మండలంలోని నాలుగు పాఠశాలలను సక్సెస్ పాఠశాలలుగా ప్రభుత్వం ఎంపిక చేసింది. ఈ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు చదువుతోపాటు కంప్యూటర్ విద్యలో పరిజ్ఞానాన్ని పెంపొందించేందుకు ఎంపిక చేసిన సక్సెస్ పాఠశాలలకు 15కంప్యూటర్లు మంజూరు చేసింది. ఈ కంప్యూటర్‌తో శిక్షణ ఇచ్చేందుకు కాంట్రాక్టర్‌కు బాధ్యతలు అప్పగించింది. సదరు కాంట్రాక్టర్ శిక్షకులను ఎంపిక చేసుకొని వారికి వేతనాలు చెల్లించి శిక్షణ ఇప్పించాడు. మండలంలో ఎంపిక చేసిన చెర్కుపల్లి, డిండి, కందుకూర్, తవక్లాపూర్ సక్సెస్ పాఠశాలల్లో రెండు సంవత్సరాల పాటు శిక్షణ సజావుగా కొనసాగింది. అటు తరువాత నిధుల కేటాయింపులేకపోవడంతో శిక్షకులులేక కంప్యూటర్లు అటకెక్కాయి. పాఠశాలల్లో కొన్ని కంప్యూటర్లు పనిచేయకుండా పోగా, మరికొన్నింటికి భద్రత కరువైంది. దీంతో గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కంప్యూటర్ విద్యను చేరువ చేసే లక్ష్యం నీరుగారింది. మారుమూల ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులు కంప్యూటర్ శిక్షణ పొందలేకపోతున్నారు. అధికారులు స్పందించి నిధులు కేటాయించి సక్సెస్ పాఠశాలల్లో నిరుపయోగంగా ఉన్న కంప్యూటర్లను వినియోగం తెచ్చి విద్యార్థులకు కంప్యూటర్ విద్యను అందించాలని పలువురు కోరుతున్నారు.



జడ్పీ ఉన్నత పాఠశాలలో నిరుపయోగంగా కంప్యూటర్లు

కంప్యూటర్ విద్యను అందించాలి



కంప్యూటర్ విద్యపై ఆసక్తి ఉంది. మా పాఠశాలలో కంప్యూటర్లు ఉన్నప్పటికీ అవి నిరుపయోగంగా మారాయి. విద్యాశాఖ అధికారులు స్పందించి కంప్యూటర్ పరిజ్ఞానం ఉన్న విద్యావలంటీర్లను నియమించి వారితో శిక్షణ ఇప్పించాలి.

- సంధ్య, 8వ తరగతి విద్యార్థిని

ఉపాధ్యాయులతో కంప్యూటర్ శిక్షణ



సక్సెస్‌పాఠశాలల్లో గణితం, సామాన్యశాస్త్రం బోధించే ఉపాధ్యాయులకు కంప్యూటర్‌లో శిక్షణ ఇచ్చి వారితో విద్యార్థులకు బోధించాలని విద్యాశాఖ ఆలోచిస్తుంది. వైరస్ వచ్చి చెడిపోయిన కంప్యూటర్లకు మరమ్మతులు చేయిస్తున్నాం.

- చెన్నారెడ్డి, మండల విద్యాశాఖ అధికారి

హక్కులు, విధులపై అవగాహన కలిగి ఉండాలి

దేవరకొండ టౌన్ : రాజ్యాంగంలోని హక్కులు, విధులపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని దేవరకొండ అదనపు జూనియర్ సివిల్‌జడ్జి అనామిక అన్నారు. గురువారం పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో మండల న్యాయసేవా సమితి, దేవరకొండ లయన్స్‌క్లబ్, మిత్ర ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ విద్యార్థులకు పాఠశాల స్థాయిలోనే చట్టాలపై అవగాహన కల్పిస్తే ఉత్తమ పౌరులుగా తయారవుతారని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం విద్యార్థులకు న్యాయవిభాగంలోని వివిధఅంశాలపై క్విజ్, వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు పురస్కారాలు అందజేశారు. కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, గౌరిశంకర్, ఉమామహేశ్వర్, లయన్స్‌క్లబ్ సభ్యులు యాదయ్య, రఘురాములు, శ్రీనివాస్, శ్రీను, సంధ్యారెడ్డి, మాలతి పాల్గొన్నారు.



ప్రతిభ కనబర్చిన విద్యార్థినలతో జడ్జి అనామిక

సబ్సిడీ కోడిపిల్లలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



రైతులకు సబ్సిడి కోడిపిల్లలను అందజేస్తున్న అధికారి

చింతపల్లి : ప్రభుత్వం సబ్సిడీపై ఇస్తున్న రాయితీ కోడిపిల్లలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని చింతపల్లి పశువైద్య జూనియర్ వెటర్నరీ అధికారి షేక్ మదార్ అన్నారు. గురువారం మండలంలోని తీదేడు, చింతపల్లి, కుర్మపల్లి గ్రామాలకు చెందిన 22మంది రైతులకు బ్యాక్‌యార్డ్ పౌల్ట్రీస్కీం కింద మంజూరైన గిరిరాజ కోడిపిల్లలను పశువైద్యశాలలో అందజేశారు. ఈసందర్భంగా మదార్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న రాయితీని సద్వినియోగం చేసుకొని కోళ్లను అభివృద్ధి చేసుకొని ఆర్థికంగా లబ్దిపొందాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ ఎన్.నాగలక్ష్మీ, రజియా, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

భూములు కోల్పోతున్న రైతులందరికీ పరిహారం అందించాలి

దేవరకొండ : డిండి ఎత్తిపోతలతో పాటు ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు కింద భూములు కోల్పోతున్న నిర్వాసితులందరికీ పరిహారం అందించి పనులు చేపట్టాలని దేవరకొండ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ రమావత్ జగన్‌లాల్‌నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం కొండమల్లేపల్లిలో ఆయన విలేకరులలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే పేద, బడుగు, బలహీనవర్గాలకు న్యాయం జరిగిందన్నారు. దళితులకు మూడు ఎకరాలు, డబుల్‌బెడ్‌రూం పథకాలు ఏమయ్యాయని ప్రశ్నించారు. ప్రాజెక్టులకు నిధులు మంజూరు చేసి వేగవంతంగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో కాంగ్రెస్ నేతలు వేమన్‌రెడ్డి, శ్రీకాంత్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జగన్‌లాల్‌నాయక్

6న మండల సర్వసభ్య సమావేశం

దేవరకొండ టౌన్ : దేవరకొండ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 6న నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో విజయలక్ష్మీ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలపరిషత్ భవనంలో నిర్వహించే సర్వసభ్య సమావేశానికి ప్రజాప్రతినిధులు, సంబంధితశాఖ అధికారులు అభివృద్ధి నివేదికలతో హాజరుకావాలని కోరారు.

తల్లిపాల వారోత్సవాలు

పెద్దఅడిశర్లపల్లి : పీఏపల్లి మండలం నంబాపురం గ్రామపంచాయతీ పెద్దగట్టు అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. తల్లిపాలు బిడ్డకు ఆరోగ్యకరమని అంగన్‌వాడీ టీచర్ ముత్యాలమ్మ అన్నారు. పౌష్టిక ఆహారం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ ముత్యాలమ్మ, మంగమ్మ, నరేందర్, ఆయా మీనా తదితరులు పాల్గొన్నారు.

పుట్టిన పాపకు ముర్రుపాలు తాగించాలి

డిండి : పుట్టిన పాపకు ముర్రుపాలు శ్రేష్టమైనవని అంగన్‌వాడీ టీచర్ చంద్రకళ తెలిపారు. గురువారం డిండి కేంద్రంలోని మోడల్ అంగన్‌వాడీ, కందుకూరులలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాలలో రోగనిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు మంగమ్మ, సత్యవాణి, లావణ్య, ఆశావర్కర్లు, ఎస్తేర్, యాదమ్మ, జయమ్మ పాల్గొన్నారు.

ఆరోగ్యవంతమైన పిల్లల కోసం నులిపురుగులను నిర్మూలిద్దాం

దేవరకొండ టౌన్ : ఆరోగ్యవంతమైన పిల్లల కోసం నులి పురుగులను నిర్మూలించాలని వైద్యుడు ఉపేంద్ర అన్నారు. గురువారం నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా వైద్య సిబ్బందికి స్థానిక బంజారా భవన్‌లో అవగాహన కల్పించారు. ఆగస్టు 1 నుంచి 10 వరకు 19 సంవత్సరాలు నిండిన పిల్లలకు నులిపురుగుల నిర్మూలన మాత్రలు అల్‌బెండజోల్ అందజేయాలని కోరారు. ఆరోగ్య సిబ్బంది గ్రామాల్లో నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మాత్రలు అందజేయాలని కోరారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది నరహరి, అనసూర్య, ఖలీం, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఉపేంద్ర

సమాచారం

భూ వివరాలు
పకడ్బందీగా తీసుకోవాలి

మాడ్గులపల్లి: ప్రభుత్వం భూమి రికార్డులను సవరించాలన్న లక్ష్యంతో సేకరిస్తున్న భూ వివరాలు పకడ్బందీగా తీసుకోవాలని సూపర్‌వైజర్ అర్జున్‌రావు అన్నారు. గురువారం మండల కేంద్రంలో వీఆర్వోలకు అవగాహన కల్పించి రికార్డులు పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్ఐ ప్రసాద్, వీఆర్వో సైదులు, వెంకటయ్య, రేణుక, వీఆర్‌ఏలు సుజాత, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

పాటల
సీడీల రూపకల్పన

నల్లగొండ అర్బన్: డాక్టర్ బీఆర్ అంబేద్కర్, జగ్జీవన్‌రాం ప్రజా చైతన్య వేదిక జిల్లా శాఖ ఆధ్వర్యంలో వారి పాటల సీడీలను, ఆల్బమ్‌లను రూపొందిస్తున్నట్లు సంస్థ అధ్యక్షుడు చింతా ముత్యాల్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న కళాకారులు, గాయకులు ఈ నెల 12, 13 తేదీల్లో అంబేద్కర్ సాంస్కృతిక భవన్‌లో జరిగే ఎంపిక కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. మరిన్ని వివరాలకు 8886894242 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

రేపు ప్రవేశ టెస్ట్

నల్లగొండ అర్బన్: పట్టణంలోని పద్మజ్యోతి కమర్షియల్ కాంప్లెక్స్‌లోని చక్రవర్తి అకాడమీలో వివిధ పోటీ పరీక్షలకు ఈ నెల 5వ తేదీన పోటీ పరీక్షల కోసం సిద్ధమయ్యే వారి కోసం టెస్ట్ నిర్వహిస్తున్నట్లు సంస్థ చైర్మన్ ఒక ప్రకటనలో కోరారు.

నేడు మహాహోమం

నల్లగొండ అర్బన్: హైదరాబాద్‌లోని ప్రశాంత్‌నగర్‌లో గల శివశక్తి సాయి మహా పీఠంలో శుక్రవారం మహాహోమం నిర్వహించనున్నట్లు సిద్ధగురువు రమణానంద మహర్షి శిష్యుడు గజేంద్ర గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రమణానంద మహర్షి ఆధ్వర్యంలో జరిగిన పరమశివ అనుగ్రహ ఐశ్వర్య ప్రాప్తి హోమం వెయ్యి యజ్ఞ గుండాలతో, వెయ్యి మంది భక్తులతో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

క్రీడాకారులకు
క్రీడాసామగ్రి అందజేత

నల్లగొండ స్పోర్ట్స్: పట్టణంలోని బీటీఎస్‌లో గల డైట్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, హ్యాండ్‌బాల్, క్యారం బోర్డ్ వంటి క్రీడాంశాల్లో రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో ప్రతిభ కనబర్చారు. గురువారం ఆ క్రీడాకారులకు సంజీవని మెడికేర్ సొసైటీ ఆధ్వర్యంలో క్రీడా దుస్తులు, క్రీడా సామగ్రి అందజేశారు. ఈ సందర్భంగా డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఎం.శ్రీనివాసులు మాట్లాడుతూ క్రీడాకారులు పోటీల్లో రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు చిలుకూరి పరమాత్మ, కార్యదర్శి శ్రవణ్‌కుమార్, పాఠశాల హెచ్‌ఎం నిర్మల్‌రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ కన్నెబోయిన వెంకటేశ్వర్లు, కరుణాకర్, వెంకటకృష్ణ, ధనుంజయ, వెంకటేశ్వర్లు, హరినాథ్ పాల్గొన్నారు.

రేపు బీజేపీ పట్టణ కార్యవర్గ సమావేశం

నల్లగొండ అర్బన్: భారతీయ జనతా పార్టీ నల్లగొండ పట్టణ శాఖ సమావేశం ఈ నెల 5వ తేదీన పట్టణాధ్యక్షుడు నిమ్మల రాజశేఖర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించనున్నట్లు కార్యాలయ కార్యదర్శి జీవీ యాదవ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి పార్టీ జిల్లా అధ్యక్షుడు నరసింహారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరుకానున్నట్లు తెలిపారు.

దళితులకు సీఎం కేసీఆర్ క్షమాపణ చెప్పాలి


సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

నల్లగొండ టౌన్: దళితులను కించపర్చేలా మాట్లాడిన సీఎం కేసీఆర్ వెంటనే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని, క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు పెరిక వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. గురువారం ఎమ్మెల్యే వెంకట్‌రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నేరెళ్లలో జరిగిన ఘటనపై సీఎం కేసీఆర్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో కేసీఆర్ పాలన నిరంకుశత్వ ధోరణిలో కొనసాగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఎంతో సహకరించిన మాజీస్పీకర్ మీరాకుమార్‌పై అసభ్యకరంగా మాట్లాడటం శోచనీయమన్నారు. రాష్ట్రంలో భవిష్యత్తులో ఏ పార్టీ కూడా ఉండకూడదంటూ కేసీఆర్ తన స్థాయిని మరిచి వ్యాఖ్యానించటం బాధాకరమన్నారు. కార్యక్రమంలో నాయకులు చింతపల్లి బాలకృష్ణ, శివాజీ, కేమ నారాయణరావు, అబీషరీఫ్, హరిప్రసాద్, మాతంగి శ్యాం, చాంద్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

వసతులు కల్పించడంలో ప్రభుత్వం విఫలం

పానగల్: రాష్ట్రవ్యాప్తంగా 552 గురుకుల పాఠశాలలను ప్రారంభించిన కేసీఆర్ ప్రభుత్వం విద్యార్థులకు వసతులు కల్పించటంలో విఫలమైందని పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకుడు ఎర్ర అఖిల్‌కుమార్ అన్నారు. గురువారం పట్టణంలోని ఎస్‌ఎల్‌బీసీలో గల మైనారిటీ గురుకుల పాఠశాలలో పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలు సమస్యలకు నిలయంగా మారాయని, విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా మరుగుదొడ్లు, ప్రహరీ గోడల వంటి సమస్యలు ఉన్నాయని, ఇవి సర్వేలో తమ దృష్టికి వచ్చాయని అన్నారు. విద్యార్థులకు అనుగుణంగా టీచర్స్, వర్కర్స్‌ను నియమించాలని అన్నారు. కార్యక్రమంలో కేయూ నాయకులు రాజు, వికాస్, భద్రయ్య, నగేష్ పాల్గొన్నారు.

పాఠశాలల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలి

నల్లగొండ టౌన్: ప్రైవేట్ పాఠశాలలు, కార్పొరేట్ కళాశాలల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అయితగోని జనార్దన్‌గౌడ్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో ఆవిష్కరించారు. ఈ నెల 5న చేపట్టనున్న విద్యాసంస్థల బంద్‌కు సంబంధించిన పోస్టర్లను స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో ఆవిష్కరించి మాట్లాడారు. రాష్ట్రంలో ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల యాజమాన్యాలు విద్యార్థుల ఫీజుల పేరుతో దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమం కోసం ఏ మాత్రం చొరవచూపటం లేదని విమర్శించారు. విద్యాహక్కు చట్టాన్ని అన్ని పాఠశాలలు, కళాశాలల్లో అమలు చేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమ వసతిగృహాల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. కేజీ టు పీజీ ఉచిత విద్య అమలుకు ప్రభుత్వం ఇచ్చిన హామీని వెంటనే నిలబెట్టుకోవాలన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కన్నెబోయిన రాజు, ఉపాధ్యక్షుడు పొగాకు రవి, బచ్చనబోయిన స్వామి, జైహింద్ తదితరులు పాల్గొన్నారు.

పీడీఎస్‌యూ నాయకులను విడుదల చేయాలి

పానగల్: విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్‌తో ధర్నా చేస్తున్న పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకులను అక్రమంగా అరెస్టు చేశారని, వారిని వెంటనే విడుదల చేయాలని పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకుడు ఎర్ర అఖిల్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు బీవీ చారి ప్రభుత్వాన్ని కోరారు. గురువారం స్థానిక పీడీఎస్‌యూ కార్యాలయంలో జరిగిన కళాశాల కమిటీ సమావేశంలో వారు మాట్లాడారు. కాలేజీ యాజమాన్యం ఒత్తిడికి చేయడం వల్ల విద్యార్థులు ఆత్మహత్య లు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కారణమైన ప్రైవేట్ కార్పొరేట్ యాజమాన్యాలపై ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మరలా ఏ విద్యార్థి ఆత్మహత్యకు చేసుకోకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






ప్రమాదమని తెలిసినా..

నల్లగొండ పట్టణశివారులో రైల్వేగేటు వేసి ఉన్న సమయంలో ప్రమాదమని తెలిసినా గేటు కింది నుంచి ఇలా వెళ్తున్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

మహాసభలను విజయవంతం చేయాలి

తిప్పర్తి: హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈ నెల 5వ తేదీన జరిగే తెలంగాణ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర ప్రథమ మహాసభకు విద్యార్థులు అధికంగా పాల్గొని విజయవంతం చేయాలని టీఎస్‌యూ నియోజకవర్గ ఇన్‌చార్జి కొండేటి మురళి పిలుపునిచ్చారు. గురువారం మండలకేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో మహాసభలకు చెందిన పోస్టర్‌ను విద్యార్థులతో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. ప్రభుత్వం కేజీ టు పీజీ ఉచితవిద్య పేరుతో లక్షలాది మంది విద్యనభ్యసించే ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల సమస్యలను పట్టించుకోవటం లేదని ఆరోపించారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో నాణ్యమైన విద్యనందించటానికి అవసరమైన నిధులను ప్రభుత్వం కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టీఎస్‌యూ నాయకులు కొత్తపల్లి జానయ్య, దారమళ్ల మహేష్, అశోక్, ప్రవీణ్, సురేష్, సైదులు తదితరులు పాల్గొన్నారు.


దీక్షలో పాల్గొన్న నాయకులు

ఎమ్మార్పీఎస్ రిలే నిరాహార దీక్ష

తిప్పర్తి: ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో గురువారం రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా నాయకుడు కొమ్ము గిరి మాట్లాడుతూ ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ చేయటానికి చిత్తశుద్ధితో కృషి చేయడం లేదని ఆరోపించారు. బీజేపీ ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఊట్కూరు రాజు, మల్లేపల్లి రమేష్, ఆంజనేయులు, జా నయ్య, భాను, జానయ్య, మహేష్, రవి, సైదులు, ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కాపాడాలి

మాడ్గులపల్లి: పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని బొమ్మకల్ సర్పంచ్ మారుతి వెంకట్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని బొమ్మకల్ ప్రాథమిక పాఠశాలలో హరితహారంలో భాగంగా మొక్కలు నాటి మాట్లాడారు. పర్యావరణంతోనే మానవమనుగడ సాధ్యమని అన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని బాధ్యతగా తీసుకొని ఇంటింటికి మొక్కలు నాటాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం విజయభాస్కర్‌రెడ్డి, ఉపాధ్యాయులు నాయిని సతీష్‌రావు, సరిత పాల్గొన్నారు.

10న ఢిల్లీలో మహాధర్నా

నల్లగొండ అర్బన్: ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ ఈ నెల 10 నుంచి 12వ తేదీ వరకు ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద మాల ఉపకులాల ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించనున్నట్లు తెలంగాణ మాల మహానాడు రాష్ట కార్యదర్శి తెల్గమళ్ల యాదగిరి తెలిపారు. గురువారం జిల్లా పట్టణంలో ఏర్పాటు సమావేశంలో ధర్నాకు సంబంధించిన కరపత్రాన్ని ఆయన విడుదల చేసి మాట్లాడారు. వర్గీకరణను వ్యతిరేకిస్తూ నిర్వహించే ధర్నాలో మాల ఉపకులాలందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రేకల సైదులు, నర్సింగ్ రజనీకాంత్, జె.యాదగిరి, ఎస్.అంజయ్య, రాములు, నరసింహ, పాండు, శేఖర్ పాల్గొన్నారు.

'ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్‌పై చర్య తీసుకోవాలి'

మిర్యాలగూడ అర్బన్: పట్టణంలోని నాయిబ్రాహ్మణులకు ట్రైనింగ్ సర్టిఫికెట్లు మంజూరు చేస్తానని చెప్పి ఏడాదికాలంగా ఇబ్బంది పెడుతున్న నాగేంద్ర ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు. అనంతరం నాయిబ్రాహ్మణుల సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వెలుగువెల్లి కృష్ణమూర్తి మాట్లాడుతూ ట్రైనింగ్ సర్టిఫికెట్ల కోసం పట్టణంలోని పలువురు నాయిబ్రాహ్మణులు వృత్తివిద్యాకోర్సు పరీక్షలకు హాజరైనట్లు తెలిపారు. ప్రభుత్వం నుంచి వచ్చిన స్టైఫండ్‌ను ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఇటికాల సైదులు, గొట్టిపర్తి శ్రీనివాస్, కొడిదల నాగేందర్, గడ్డం లింగయ్య, వెలిజాల ఏడుకొండల్ తదితరులు ఉన్నారు.

ఇంటర్వ్యూ



గోవా, బెంగుళూరుకు రెండు రాజధాని బస్సులు

సుధాకర్‌రావు, ఆర్టీసీ డీఎం

ఆంధ్రజ్యోతి : డిపోలో ఎన్ని బస్ సర్వీసులున్నాయి..?

ఆర్టీసీ డీఎం : డిపోలో 122 బస్ సర్వీసులున్నాయి. ఎక్స్‌ప్రెస్‌లు 3, రాజధాని 7, సూపర్ లక్జరీ20, డీలక్స్11, పల్లెవెలుగు42, మినీ పల్లెవెలుగు4 బస్సులు ఉన్నాయి. గోవా, బెంగళూర్ తదితర దూర ప్రాంతాలకు ప్రయాణికులకు చేరవేసేందుకు మరో రెండు రాజధాని బస్సులు రానున్నాయి.

ఆంధ్రజ్యోతి : అద్దె బస్సులు ఎన్ని ఉన్నాయి..?

ఆర్టీసీ డీఎం : డిపోలో అద్దె బస్సులు 35 ఉన్నాయి. పల్లెవెలుగు బస్సులు ఉండగా ఎక్స్‌ప్రెస్‌లు 11ఉన్నాయి.

ఆంధ్రజ్యోతి : డ్యూటీ చార్టులు ఎప్పుడు వేస్తున్నారు..?

ఆర్టీసీ డీఎం : డ్యూటీ చార్ట్‌ల విషయమై అన్ని కార్మిక సంఘాల నుంచి వినతులు అందుతున్నాయి. విషయాన్ని ఉన్నతాధికారులకు నివేదించాం. డ్యూటీ చార్ట్‌లు వేసి కార్మికుల సమస్య పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

● మిర్యాలగూడ టౌన్

అధ్వానంగా రహదారులు

- నాణ్యత లేని సీసీ రోడ్లు
- ఇబ్బందులు పడుతున్న స్థానికులు



హనుమాన్‌పేటలో ...

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని హనుమాన్‌పేట కాలనీలో ఇటీవల ఏర్పాటు చేసిన సీసీ రోడ్లు రాళ్ల కంకర తేలి అధ్వానంగా మారాయి. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణ పనులు చేపడుతుండటంతో ఏడాది లోపే గుంతలమయంగా మారుతున్నాయి. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడం, సంబంధిత అధికారులు నిర్మాణ పనులను పర్యవేక్షించకపోవడంతో రోడ్లు అనతికాలంలోనే శిథిలావస్థకు చేరుతున్నాయని స్థానికులు తెలుపుతున్నారు. హనుమాన్ వార్డులో ప్రఖ్యాతి చెందిన రెండు పురాతన ఆలయాలు సాయిబాబా, శ్రీరామాలయం ఉండటంతో మొక్కులు తీర్చుకునేందుకు వచ్చే భక్తజనం గుంతలమయమైన రోడ్లపై ప్రయాణం సాగించడంలో అసౌకర్యానికి గురవుతున్నారని, సమీపంలోని రైల్వే స్టేషన్‌కు వెళ్లే ప్రయాణికులు దూరమైనప్పటికీ ఇతర రహదారుల గుండా ప్రయాణం సాగించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. మునిసిపల్ ఇంజనీరింగ్ అధికారులు కాలనీలో రోడ్ల పరిస్థితిని గమనించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

ప్రయాణించలేని విధంగా ఉన్నాయి



వార్డులో ఏడెనిమిది సంవత్సరాల క్రితం నిర్మించిన సీసీ రోడ్లు ఇంకా చెక్కు చెదరకుండా ఉండగా ఈ ఏడాదిలో నిర్మించిన రోడ్లపై కంకర తేలి ప్రయాణించ లేని విధంగా ఉన్నాయి. గుంతలమయమైన రహదారులతో కాలనీవాసులతో పాటు ద్విచక్ర వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు రోడ్లను పరిశీలించి, రోడ్ల నిర్మాణంలో జరిగిన అక్రమాలపై విచారణ సాగించి తగిన చర్యలు తీసుకోవాలి.

-నీరుకంటి నారాయణ, స్థానికుడు



గుంతలమయంగా మారిన బైపాస్‌కు వెళ్లే సీసీ రోడ్డు

సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం

మిర్యాలగూడ: కాంగ్రెస్‌పై సీఎం వ్యాఖ్యలకు నిరసనగా గురువారం స్థానిక రాజీవ్‌చౌక్ వద్ద యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేసి తమ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎంఏ సలీం, కాంగ్రెస్ పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంఏ కరీం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానిచ్చిన కాంగ్రెస్ పార్టీని దూషిస్తున్న సీఎం కేసీఆర్‌కు రాబోయే రోజుల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తామని చెబుతున్న సీఎం మరో వైపు కాంట్రాక్టు వ్యవస్థను కొనసాగిస్తూ ద్వంధ్వ వైఖరి అవలంభిస్తున్నారని అన్నారు. ప్రతిపక్షాలపై అధికార పార్టీ అనుచరిస్తున్న విధానాలను గమనిస్తున్న ప్రజలే తగిన బుద్ధి చెబుతారన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ డివిజన్ అధ్యక్షులు ఎంఏ ఆరీఫ్, యువజన కాంగ్రెస్ నాయకులు వెంకన్న, విజయ్, భాస్కర్, ఉదయ్, పర్వేజ్ తదితరులు పాల్గొన్నారు.



కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

విద్యార్థులకు స్కూల్ బ్యాగ్‌ల పంపిణీ



స్కూల్ బ్యాగులు పంపిణీ చేస్తున్న దృశ్యం

మిర్యాలగూడ టౌన్: మన మిర్యాలగూడ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఈదులగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సుమారు 210మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగ్‌లను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈవో చాంప్లానాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న పేద, మధ్య తరగతి విద్యార్థులకు చేయూతనిచ్చేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ముదిరెడ్డి సందీప, మన్నెం దేవకమ్మ, మన్నెం శ్రీధర్‌రెడ్డి, మన్నెం విజయలక్ష్మి, నరేష్‌కుమార్, జయంతి, సైదిరెడ్డి, రమేష్, నాయుడు, వజ్రపు రాము, పి. సురేష్ తదితరులు పాల్గొన్నారు.

వేములపల్లి: మండలంలోని శెట్టిపాలెం మండల పరిషత్ పాఠశాల విద్యార్థులకు దాత చిల్లంచర్ల శ్రీనివాస్ సహకారంతో గురువారం నోట్ పుస్తకాలు, పెన్నులు, పలకలను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బషీరుద్దీన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అవసరమైన సామాగ్రిని బహుకరించేందుకు దాతలు ముందుకు రావాలని కోరారు. పాఠశాల విద్యార్థులకు పెన్నులు, పుస్తకాలు, పలకలు అందజేసిన దాతను ఆయన అభినందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కట్టా మల్లేష్‌గౌడ్, గౌరు శ్రీనివాస్, చిరుమర్రి రమణయ్య, మజ్జిగపు సీతారాంరెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, రఘు, చంద్రశేఖర్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

శ్రావణమాస పూజలు

మిర్యాలగూడ అర్బన్: శ్రావణమాస సందర్భంగా హనుమాన్‌పేటలోని సాయిబాబా దేవాలయంలో భక్తులు గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు బాబా ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.

సామూహిక వరలక్ష్మి వ్రతాలు నేడు..

పట్టణంలోని వాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయంలో శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకుని నేడు సామూహిక వరలక్ష్మి వ్రతాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.



శ్రావణ మాస పూజలో పాల్గొన్న భక్తులు

విద్యార్థుల్లో సృజనాత్మక శక్తిని పెంపొందించాలి

మిర్యాలగూడ టౌన్: సైన్స్ అంశాలపై విద్యార్థుల్లో సృజనాత్మక శక్తిని పెంపొందించేందుకు పాఠశాల స్థాయి నుంచి శాస్త్రీయ ప్రయోగాలపై అవగాహన కల్పించాలని జిల్లా శాస్త్రమండలి కో-ఆర్డినేటర్ వనం లక్ష్మిపతి, ఎంఈవో చాంప్లానాయక్ సూచించారు. 25వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ డివిజన్ స్థాయి అవగాహన సదస్సును గురువారం సేయింట్‌మేరీ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులు మూఢనమ్మకాలపై విశ్వాసం పెంచుకుంటున్న నేపథ్యంలో సైన్స్ అంశాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు గుణాత్మక విద్యాబోధన చేస్తూ కార్పొరేట్ విద్యా సంస్థలతో పోటీపడేలా తీర్చిదిద్దాలని కోరారు. కార్యక్రమంలో శ్రీనివాసరావు, నాగలత, రాంరెడ్డి, శ్రీనివాసరెడ్డిలతో పాటు డివిజన్‌లోని పలు పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న ఎంఈవో

'థర్మల్ భూముల పరిహారం మంజూరు'

దామరచర్ల: మండలంలో నిర్మించతలపెట్టిన యాదాద్రి థర్మల్ విద్యుత్ పరిశ్రమలో అనధికార ఆక్రమణలో ఉన్న భూములకు న్యాయమైన పరిహారం అందిందని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. బీసీ, ఇతర కులాల్లోని పలువురు రైతులకు చెందిన 702ఎకరాలకు గాను ఒక్కో ఎకరానికి 5,07,000 వేల చొప్పున నష్టపరిహారాన్ని మంజూరు చేసినందుకు ఆయన సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఎన్నడూలేని విధంగా పేదలకు పూర్తిస్థాయిలో న్యాయం చేయడంలో భాగంగా పెద్ద ఎత్తున నష్టపరిహారం చెల్లించిందన్నారు. అదేవిధంగా ఖాళీ అవుతున్న గ్రామాలకు పునరావాసం కల్పించేందుకు త్వరలో చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. రైతులకు అన్ని రకాలుగా సహకరించిన మంత్రి జగదీష్‌రెడ్డి, ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డిలకు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు.

కూరగాయల ధరలు

కిలోకు : టమాట రూ.70, వంకాయ 30, పచ్చిమిర్చి 90, బెండ 30, దొండ 20, దోసకాయ20, బీర 40, చిక్కుడు40, గోకర 30,ఆలుగడ్డ20, చామగడ్డ 40, ఉల్లిగడ్డ20, కీర40, క్యారెట్80, బీట్‌రూట్ 60.

మాంసం ధరలు (కిలోకు)

మటన్ కేజీ ధర - రూ.460
చికెన్ కేజీ ధర - రూ.146

గ్యాస్ సమాచారం

ఇండేన్: ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకున్న వెంటనే గ్యాస్ సరఫరా చేస్తారు.
ఫోన్ నెం : 9848824365

హెచ్‌పీ: ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకున్న వెంటనే గ్యాస్ సరఫరా చేస్తారు.
ఫోన్ నెం : 9666023456

సినిమాలు

రాఘవ	పటేల్‌సర్
శ్రీనివాస	ఫిదా
వెంకటేశ్వర	గౌతమ్‌నందా

● మిర్యాలగూడ టౌన్

మిర్యాలగూడకు అదనపు కోర్టు

6న రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రారంభం

ప్రారంభోత్సవానికి నలుగురు హైకోర్టు న్యాయమూర్తుల రాక

మిర్యాలగూడ లీగల్: న్యాయస్థానంలో పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరిం చేందుకు హైకోర్టు ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా మిర్యాలగూడ న్యాయస్థా నానికి మరో జూనియర్ సివిల్ జడ్జి కోర్టును మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో మిర్యాలగూడలో అదనంగా జూనియర్ సివిల్ జడ్జి కోర్టు సేవలు కక్షిదారులకు అందు బాటులోకి రానున్నాయి. ఫలితంగా పెండింగ్ కేసుల పరిష్కారం శరవేగంగా ముందుకు సా గనుంది. ఈ నెల 6వ తేదీన మిర్యాలగూడలో రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రారంభం కానుంది. ఈ కార్యక్రమానికి ఉమ్మ డి హైకోర్టు న్యాయమూర్తి, నల్లగొండ జిల్లా పోర్టు పోలియో జడ్జి జస్టిస్ బి.శివశంకర్‌రావు, జిల్లాకు చెందిన హైకోర్టు న్యాయమూర్తులు



రెండో అదనపు జిల్లా కోర్టు ప్రారంభం కానున్న భవనం

జస్టిస్ ఎ.రాజశేఖర్‌రెడ్డి, జస్టిస్ షమీమ్‌అక్తర్‌ల తో పాటు మరో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్యాంప్రసాద్, జిల్లా ప్రధాన జడ్జి డి.తిరుమల్ రావు రానున్నట్లు బార్ అసోసియేషన్ అధ్య క్షుడు పి.రవీంద్రారెడ్డి తెలిపారు. నూతనంగా ప్రారంభం కానున్న కోర్టు కాక ప్రస్తుతం మిర్యాలగూడలో మొత్తం ఐదు కోర్టులు పని చేస్తున్నాయి. నూతనంగా కోర్టు ఏర్పాటు చే యనుండడంతో కక్షిదారులు, అటు న్యాయవా దులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

న్యాయవాదుల ఔదార్యం...

నూతనంగా ఏర్పాటు కానున్న రెండో అద నపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నిర్వాహణకు కోర్టు ఆవరణలో భవనం కొరత ఏర్పడింది. ఈ సమస్యను పరిష్కరించేందుకు న్యాయవాదులు ముందుకొచ్చారు. తమ బార్ అసోసియేషన్ భ వనాన్ని కోర్టుకు కేటాయించి ఔదార్యం చాటు కున్నారు. కోర్టు ఆవరణలో ఉన్న పార్కింగ్ షె డ్డు స్థలంలో బార్ అసోసియేషన్ కార్యాలయా న్ని ఏర్పాటు చేసుకుంటున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రవి

6న నిరుద్యోగ జేఏసీ సమావేశం

నల్లగొండ అర్బన్: తెలంగాణ విద్యార్థి, నిరుద్యోగ జేఏసీ సమావేశం ఈ నెల 6వ తేదీన జిల్లా కేంద్రంలోని పీఆర్‌టీ యూ భవన్‌లో నిర్వహిస్తున్నట్లు నిరుద్యోగ జేఏసీ చైర్మన్ పా ల్వాయి రవి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకోనున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులు, నిరుద్యోగులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

రేపు కబడ్డీ, బాస్కెట్‌బాల్ క్రీడాకారుల ఎంపిక

నల్లగొండ స్పోర్ట్స్: సికింద్రాబాద్‌లోని జింఖానా గ్రౌండ్స్ లో ఈ నెల 16 నుంచి 18వ తేదీ వరకు నిర్వహించే టీఎస్ ట్రాన్స్‌కో డిస్కమ్ ఇంటర్ సర్కిల్ కబడ్డీ, బాస్కెట్‌బాల్ టోర్న మెంటులో పాల్గొనే జిల్లా విద్యుత్ శాఖ క్రీడాకారుల ఎంపిక ఈ నెల 5వ తేదీన ఎన్జీ కళాశాల మైదానంలో మధ్యాహ్నం 2 గంటలకు జరుగుతుందని నల్లగొండ సర్కిల్ ఆపరేషన్స్ స్పోర్ట్స్ కౌన్సిల్ అధ్యక్షుడు పి.వెంకన్న, ఉపాధ్యక్షుడు ప్రవీణ్‌కు మార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల విద్యుత్ శాఖ క్రీడాకారులు ఎంపిక పోటీలో పాల్గొనాలని కోరారు.

6న జిల్లా సాఫ్ట్‌బాల్ క్రీడాకారుల ఎంపిక

నల్లగొండ స్పోర్ట్స్: వరంగల్ రూరల్ జిల్లా వర్ధన్నపే టలో ఈ నెల 19 నుంచి 21వ తేదీ వరకు జరిగే సాఫ్ట్‌బాల్ సబ్ జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ టోర్నమెంట్‌లో పాల్గొనే జిల్లా జట్ల ఎంపిక ఈ నెల 6వ తేదీన నార్కట్‌పల్లి జడ్పీ హైస్కూ ల్ ఆవరణలో జరుగుతుందని జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేష న్ కార్యదర్శి ఎం.నాగిరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపా రు. ఈ ఎంపిక పోటీల్లో పాల్గొనదలచిన విద్యార్థులు ఆ రోజు ఉదయం 10 గంటలలోపు రిపోర్ట్ చేయాలని సూచించారు. అదేవిధంగా ఆధార్ ఫొటోస్టాట్, వయసు ధ్రువీకరణ పత్రం తో హాజరుకావాలని కోరారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పాఠశాలలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు ఎంపికకు హా జరుకావాలని కోరారు.

రజక సొసైటీల తరఫున హర్షం

నల్లగొండ అర్బన్: ప్రభుత్వం రజక సొసైటీలకు, రజకు లకు వాషింగ్ మిషన్లు, ఆధునిక లాండ్రీ పరికరాలను ఇవ్వ టంపై రజక సంఘాల సమన్వయ కమిటీ కన్వీనర్ కొండా రు సత్యనారాయణ హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వం రజ కుల కోసం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను రజకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పరిహారం కోసం నిర్వాసితుల ధర్నా

● అరెస్ట్ చేసిన పోలీసులు

మర్రిగూడ: మర్రిగూడ మండలం శివ న్నగూడ రిజర్వాయర్‌లో ముంపునకు గుర వుతున్న భూనిర్వాసితులైన రాంరెడ్డిపల్లి, చర్లగూడెం రైతులు పరిహారం ఇవ్వాలని మూడు రోజుల నుంచి పనులు అడ్డుకుం టూ ధర్నా నిర్వహిస్తున్నారు. గురు వారం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని బాధిత రైతులను, మద్దతిస్తున్న నాయకు లను అరెస్ట్ చేశారు. చర్ల గూడ రిజర్వాయర్ (శివ న్నగూడ)లో ముంపు బా ధిత రైతులు నష్టపరిహా రం ఇవ్వకుండా ప్రభు త్వం పనులు చేపడుతోం దని, దీని వల్ల రైతులు నష్టపోతున్నారని అన్నా రు. నష్టపరిహారం కోసం ధర్నా చేస్తుంటే పోలీసులు అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని ఎంపీపీ అనంతరాజు గౌడ్, బాధిత రైతులు కారింగర్సింహ, కొత్త లింకయ్య, రావుల రాములు ఆవేదన వ్యక్తం చేశారు. రిజర్వాయర్ పనులు జరగా లని కాంట్రాక్టర్లు బాధిత రైతులకు నష్టపరిహారం కింద చె క్కులు ఇచ్చారని, రెండు నెలలు గడుస్తున్నా అవి జమ కాలే దని అన్నారు. చెక్కులు చెల్లలేదని కాంట్రాక్టర్లను నిలదీయగా వాటిని వాపస్ తీసుకున్నారని రైతులు వాపోతున్నారు. నష్టప



పనులను అడ్డుకొని ధర్నా చేస్తున్న నిర్వాసితులు



రైతులకు నచ్చచెపుతున్న పోలీసులు

రిహారం అందించకుండా బాధితులు పనులను అడ్డుకుంటే అధికారులు పోలీసులను అడ్డుపె ట్టుకొని అరెస్ట్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చే శారు. నిర్వాసితుల బాధ అర్థం చేసుకొని మూ డు రోజులుగా జరుగు తున్న ధర్నాకు మద్దతి స్తున్న నాయకులను కూడా అరెస్ట్ చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం రైతులకు ఎకరాకు రూ. 12 లక్షలు నష్టపరిహారం అందించాలని లేనిచో పనులు జరగనివ్వమని అఖిలపక్షం నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో చర్ల గూడెం, రాంరెడ్డిపల్లి బాధిత రైతులు మాదేగోని మార య్య, బండి హనుమంతు, ఐతేగోని యాదయ్య, సోమయ్య, రవి, లపంగి మల్లయ్య, మహేష్, శివయ్య పాల్గొన్నారు.

నేడు సామూహిక వరలక్ష్మీ వ్రతాలు

● ఏర్పాట్లు పూర్తి చేసిన ఆలయ నిర్వాహకులు

నల్లగొండ కల్చరల్: శ్రావణమా సంలోని పర్వదినాల్లో వరలక్ష్మీ వ్రతానికి ఎంతో ప్రాధాన్యత ఉంది. ఈ వ్రతాన్ని నోముకునేందుకు మహిళలు అంతా సి ద్ధం చేసుకున్నారు. భక్తిశ్రద్ధలతో అమ్మ వారిని పూజిస్తే సిరిసంపదలు కలుగు తాయని భక్తుల నమ్మకం. శ్రావణ మా సం రెండో శుక్రవారం కావటంతో వర లక్ష్మి వ్రతాలను నోముకునేందుకు మహి ళలు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. పలు ఆలయాల్లో ప్రత్యేకమైన ఏర్పాట్లను చేశారు. పట్టణంలోని శేర్‌బంగ్లాలో గల సంతోషిమాత ఆలయంలో శుక్రవారం ఉదయం సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించనున్నారు. అర్చకులు కారం పూడి మోహనాచార్యులు ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేకంగా అభిషేకం, కుంకుమార్చనలు, ఒడి బియ్యం, ఉద్వా పనలు వంటి పూజలు నిర్వహించను న్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి వ్రతాలను నోముకోవాలని కోరారు. అదేవిధంగా తులసీనగర్‌లోని భక్తాంజనేయ స్వామి దేవాలయంలో ఉదయం 10.30 గంటలకు సామూహిక వ్రతాలు నిర్వహించనున్నారు. సరస్వతి అమ్మవారి జన్మనక్షత్రం కావటంతో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యా సాలు, అక్షర కంకణ ధారణ, సరస్వతి సూక్తహోమం, సామూహిక కుంకుమా ర్చనలు నిర్వహించనున్నారు. వరలక్ష్మీ వ్రతాలు, అక్షరాభ్యాస కార్యక్రమాల్లో పాల్గొనే భక్తులు ముందుగానే తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఆ ఆలయ మేనేజర్ తెలిపారు. పట్టణం లోని వీటీకాలనీలో ఉన్న శ్రీదేవి, భూదేవి సహిత వెంకటేశ్వర స్వామి ఆలయం, బీట్ మార్కెట్‌లోని రామకోటి స్థూప దేవాలయం, పలు దేవాలయాల్లో వరలక్ష్మీ వ్రత వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు.

5న శని త్రయోదశి పర్వదినం..

శ్రావణమాసంలో వచ్చే పర్వదినాల్లో శని త్రయోదశి ఒకటి. ఈ పండుగ ఈ నెల 5వ తేదీన పట్టణంలోని పలు ఆల యాల్లో నిర్వహించనున్నారు. శనివారం రోజున నవగ్రహ ప్రత్యేక పూజలు, శని పూజలు నిర్వహించనున్నారు. తులసీన గర్‌లోని భక్తాంజనేయస్వామి ఆల యంలో, వీటీ కాలనీలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో, పలు ఆలయాల్లో శని త్రయోదశి వేడుకలు జరగను న్నాయి. నిర్వాహకులు ఆలయాల్లో ఏర్పాట్లు చేస్తున్నారు.

మినీ లోకం



మంచి మాట

పోరాటంలోనైనా, మృత్యువులోనైనా మీ శక్తినే విశ్వసిం చండి, ప్రపంచం లో పాపమనేది ఉంటే అది మన బ లహీనత మాత్రమే.



● స్వామి వివేకానంద

సమాచారం

బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ

సభ్యుడిగా ఫణికుమార్



ఫణికుమార్

నల్లగొండ టౌన్: భారతీయ జన తా యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ స భ్యుడిగా నల్లగొండ పట్టణానికి చెందిన పేర్ల ఫణికుమార్‌ను నియమిస్తూ బీజేవై ఎం రాష్ట్ర అధ్యక్షుడు గుండగోని భరత్‌గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఫణికుమార్ గతంలో ఏబీవీపీ లో వివిధ హోదాల్లో పని చేశారు. ఈ సందర్భంగా ఫణికుమార్ మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకం ఉంచి తన ని యామకానికి సహకరించిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు నరసింహారెడ్డి, బీజేవైఎం జి ల్లా అధ్యక్షుడు పోతెపాక లింగస్వామి, జి ల్లా నాయకుడు సాయిలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతం కోసం చిత్త శుద్ధితో పనిచేయటమే కాకుండా 2019 లో అధికారమే లక్ష్యంగా ముందుకు సా గుతామన్నారు.

ఎంప్లాయ్‌మెంట్ కార్డుల

పునరుద్ధరణకు అవకాశం

నల్లగొండ అర్బన్: గడువు ముగిసి న ఎంప్లాయ్‌మెంట్ కార్డులను తిరిగి పు నరుద్ధరించుకునేందుకు అవకాశం కల్పి స్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి అ క్బర్ హబీబ్ ఒక ప్రకటనలో తెలిపారు. 2000 సంవత్సరం నుంచి గడువు ముగి సిన కార్డులను జూలై 2017 వరకు రె న్యువల్ చేయించుకోవచ్చని సూచించా రు. మూడు జిల్లాల (ఉమ్మడి జిల్లా) ప రిధిలో కార్డులను నల్లగొండ జిల్లా కేం ద్రంలోని ఉపాధి కల్పనాధికారి కార్యా లయంలో సమర్పించాలని, రెన్యువల్ చేసి వారు కోరిన అడ్రస్‌కు పంపించడం జ రుగుతుందన్నారు. ల్యాప్స్ అయిన ఎం ప్లాయ్‌మెంట్ కార్డుతో పదో తరగతి మె మో ఫొటోస్టాట్ జత చేయాలన్నారు.



ఏన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థి వెంకయ్యనాయుడును పార్లమెంట్ సభ్యుడు గుత్తా సుఖేందర్‌రెడ్డి గురువారం ఢిల్లీలో మర్యాద పూర్వకంగా కలిశారు.



టీడీపీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబును ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కేతావత్ బీల్యానాయక్ అమరావతిలోని సచివాలయంలో కలిశారు. ఆయనవెంట కర్నాటి విద్యాసాగర్, బిక్షపతినాయక్, నర్సింహ ఉన్నారు.

రాష్ట్రంలో శాంతి భద్రతలకు పెద్దపీట

● బెటాలియన్ల ఐజీ అభిలాష్ బిస్టా



ప్రారంభోత్సవం చేస్తున్న అభిలాష్ బిస్టా

నల్లగొండ: రాష్ట్రంలో శాంతిభద్రతలకు పెద్దపీట వేస్తున్నామని, ప్రజల రక్షణ కోసం చర్యలు తీసుకుంటున్నామని బెటాలియన్‌ల రాష్ట్ర ఐజీ అభిలాష్ బిస్టా తెలిపారు. గురువారం అన్నెపర్తిలోని 12వ బెటాలియన్‌ను ఆమె సందర్శించడమే కాకుండా సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. అంతేకాక హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి ఆకుపచ్చ తెలంగాణగా మార్చడానికి కృషి చేయాలన్నారు. అనంతరం బెటాలియన్‌లో కమాండ్ బేరక్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో బెటాలియన్ కమాండెంట్ శ్రీనివాస్, అసిస్టెంట్ కమాండెంట్ కృష్ణ ప్రసాద్, పార్థసారధిరెడ్డి, వెంకన్న, లక్ష్మారెడ్డి, మహేందర్‌రెడ్డి, నాగేశ్వర్‌రావు, సర్పంచ్ పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు ఉద్యోగులకు ఉద్యోగభద్రత కల్పించాలి

కనగల్: సర్వశిక్షా అభియాన్‌లో పనిచేస్తున్న 14వేల మంది కాంట్రాక్టు ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించి, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం వేతనాలను పెంచాలని కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు తిరందాసు సంతోష్ కుమార్ డిమాండ్ చేసారు. గురువారం కనగల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. లోటు బడ్జెట్‌లో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎస్ఎస్ఏ ఉద్యోగులకు సుప్రీం తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనాన్ని అమలు చేస్తున్నారని తెలిపారు. ధనిక రాష్ట్రమైన తెలంగాణాలో నేటివరకు వేతనాలు పెంచడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక ఉద్యోగ భద్రత అన్నది ఊసేలేదని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ హామీలైన ఉద్యోగ భద్రత, వేతనపెంపు మూడెళ్లు గడిచినా నేటి వరకు అమలుకావటం లేదన్నారు. ఇచ్చిన హామీలను వెంటనే అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సీఆర్పీలు పగిడిపాటి ప్రవీణ్, మంజుల, సునీత, సంపూర్ణ, ఐఈఆర్‌పీలు సుజాత, సతీష్, రఫీ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రేపు విద్యాసంస్థల బంద్

● ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని డిమాండ్

నల్లగొండ అర్బన్: విద్యార్థుల బకాయి ఫీజు రీయింబర్స్‌మెంట్లు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 5వ తేదీన బీసీ విద్యార్థి సంఘం, నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ నిర్వహిస్తున్నట్లు ఆ సంఘాల నాయకులు పాల్వాయి రవి, కిరణ్‌కుమార్, ఎన్.నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యాసంవత్సరం ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నా విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్లు, స్టైఫండ్లు విడుదల కాలేదని పేర్కొన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్లు విడుదల చేయకపోవటంతో ఆయా విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థులకు టీసీలు, మెమోలు ఇవ్వటం లేదని అన్నారు. దీనివల్ల విద్యార్థులు పై చదువులకు వెళ్లలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించటంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. విద్యాసంస్థల యాజమాన్యాలు బంద్‌కు సహకరించాలని కోరారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న విద్యార్థి సంఘం నాయకులు



కళ్లకు గంతలతో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

కళ్లకు గంతలతో టీఎన్ఎస్ఎఫ్ నిరసన

● రేవంత్‌రెడ్డి అరెస్టును నిరసిస్తూ ఆందోళన

నల్లగొండ అర్బన్: రాష్ట్రంలో డ్రగ్స్ భూతాన్ని తరిమికొట్టాలని డిమాండ్ చేస్తూ టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి హైదరాబాద్‌లో చేస్తున్న పాదయాత్రను అడ్డుకోవటాన్ని నిరసిస్తూ టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గురువారం కళ్లకు గంతలు కట్టుకుని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఏనుగు రఘుమారెడ్డి మాట్లాడుతూ డ్రగ్స్ భూతం నుంచి హైదరాబాద్ సిటీని కాపాడాలని, యువకుల శ్రేయస్సు కోరి రేవంత్‌రెడ్డి చేపట్టిన పాదయాత్రను అడ్డుకొని, రేవంత్‌రెడ్డిని అరెస్ట్ చేయడం ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక డ్రగ్స్, మత్తు పదార్థాల ముఠాలు ఎక్కువయ్యాయని, వాటిని నియంత్రించాల్సిన ప్రభుత్వం చోద్యం చూస్తోందని అన్నారు. డ్రగ్స్ కేసుల్లో టీఆర్ఎస్ నాయకులు కూడా ఉన్నారని ఆరోపించారు. కార్యక్రమంలో నాయకులు సుంకరబోయిన సత్యనారాయణ, అనిల్ నాయక్, కె.ప్రదీప్‌రెడ్డి, చంద్రగిరి, సుత్తేజ్, శిరస్, నవీన్, భార్గవ్ పాల్గొన్నారు.

సినిమా వార్తల కొరకు
www.andhrajyothy.comను క్లిక్ చేయండి

ముస్లింలు అత్యంత పవిత్రంగా భావించే యాత్ర హజ్‌యాత్ర. జీవితంలో ఒక్కసారైనా హజ్‌యాత్రకు వెళ్లాలని ముస్లింలు కోరుకుంటారు. అలాంటి పవిత్ర స్థలానికి వెళ్లాలంటే నియమ నిబంధనలు తప్పనిసరి. హజ్‌యాత్ర పూర్తికావడానికి సుమారు 40రోజులు పడుతుంది. యాత్రలో చూడాల్సిన ప్రదేశాలు.. హజ్‌యాత్రకు ఎలా వెళ్లాలి.. ప్రయాణ వివరాలు.. పాటించాల్సిన నియమాలు నేరేడుచర్ల మజీదే రహమానియా ముఫ్తీ షోయబ్ ఖాస్మి చెప్పిన హజ్‌యాత్ర విశేషాలు 'ఆంధ్రజ్యోతి' పాఠకుల కోసం..

● నేరేడుచర్ల

పరమ పవిత్రం

హజ్ యాత్ర



- వెళ్లాలంటే నియమాలు పాటించాలి
- అత్యంత పవిత్రంగా జాగ్రత్తగా వ్యవహరించాలి
- ముస్లింల జీవితంలో ఒక్కసారైనా దర్శించాల్సిన ప్రదేశం
- మక్కాకు వెళ్లాలంటే సంప్రదాయ దుస్తులు తప్పనిసరి
- మక్కా దర్శనంతో పాపాలు తొలగుతాయని నమ్మకం
- 40రోజల యాత్ర సాగుతుందిలా...



ముస్లింలకు అత్యంత పవిత్రమైన హజ్‌యాత్రకు వెళ్లాల్సిన వారు మొదట హజ్‌యాత్రకు వెళ్లేవారు హజ్ కమిటీకి దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తు చేసుకున్న వారిలో వయస్సు ఎక్కువ ఉన్నవారు, ఎక్కువ సార్లు దరఖాస్తు చేసుకుని అవకాశం లభించని వారికి మొదట అవకాశం ఇస్తారు. ఆ తరువాత ఇంకా సీట్లు మిగిలి ఉంటే లాటరీ పద్ధతిలో ఎంపిక చేస్తారు.

యాంటీ బయోటిక్ టీకా

శిక్షణ పొందేటప్పుడు యాంటీబయోటిక్ టీకా వేస్తారు. వాతావరణ మార్పులు, అక్కడ వెళ్లగానే జలుబు, జ్వరం, దగ్గు వంటి వ్యాధులు సోకకుండా ఈ టీకా రక్షిస్తుంది. మూడు రోజుల ముందుగానే హైదరాబాద్‌లోని హజ్ హౌస్‌కు యాత్రికులు చేరుకోవాలి. అక్కడికి చేరుకోగానే హజ్‌హౌస్‌లో ఉండే సేవకులు వీరికి పూర్తిగా సహాయం చేస్తారు. యాత్రికుల లగేజీ(సామగ్రిని ఉచితంగా భద్రపరుస్తారు). వారి చేతికి ఒక టాగ్ వేస్తారు. యాత్రికుల పాస్‌పోర్టు, టిక్కెట్ మొత్తం వారు భద్రపరుస్తారు. హజ్‌యాత్రకు వెళ్లేవారికి ప్యాకేజీ ఉంటుంది. ఆ ప్యాకేజీ ప్రకారం డబ్బులు చెల్లించాల్సిఉంటుంది. ఈ మూడు రోజులపాటు పూర్తి సౌకర్యాలు హజ్ కమిటీ చూసుకుంటుంది. హజ్‌యాత్రకు బయలు దేరే ముందు ప్రభుత్వం ఉచితంగా విమానాశ్రయం వరకు వీరికి రవాణా సౌకర్యం కల్పిస్తుంది. వీటితోపాటు ఒక్కొక్కరికి అక్కడ ఖర్చులకోసం 200రియాల్ ఇస్తారు. వెళ్లేవారి రద్దీకి అనుగుణంగా విమానాలను మక్కా, మదీనాకు పంపుతారు. కొంతమందిని మక్కా, మరికొంత మందిని మదీనాకు పంపుతారు. ఈ విషయం ముందుగానే యాత్రికులకు తెలియజేస్తారు. మక్కాకు వెళ్లేవారు మాత్రం ఏహ్రాం వస్త్రాలు ధరించాలి.(అంటే కుట్టులేని వస్త్రాలు లుంగీ ధరించి, పైన తువాలు వేసుకోవాలి). మహిళలు ఖచ్చితంగా బురఖా ధరించాలి. మక్కాకు సుమారు ఏడు గంటల పాటు విమానయానం చేయాలి.

నవాబులు నిర్మించిన గదుల్లో..

నిజాం నవాబు నిర్మించిన గదుల్లో ఉండేందుకు ముందుగానే అనుమతి పొందాలి. అలా అనుమతి పొందిన వారు నిజాం నవాబు నిర్మించిన గదుల్లో వసతి కల్పిస్తారు. సరిపోని వారికి అక్కడ మక్కాలోని రూంలో వసతి కల్పిస్తారు. అక్కడ వీరు తీసుకెళ్లిన వంట పాత్రల్లో ఎవరికి వారు వంట చేసుకోవాల్సి ఉంటుంది. అక్కడ భోజన సౌకర్యం కల్పించరు.

మక్కా వెళ్లినవారు చేయాల్సినవి

మక్కా వెళ్లాల్సిన వారు జిద్దా విమానాశ్రయంలో దిగుతారు. అక్కడ ఒక గైడ్ వీరిని మక్కాకు తీసుకెళ్లి రూంలో దింపుతారు. మక్కాకు వెళ్లేవారు తప్పనిసరిగా ఏహ్రాం(కుట్టులేని వస్త్రాలు) ధరించాలి. మీఖాత్ అనే ప్రాంతం రాగానే విమానంలోనే వీరికి సమాచారం అందిస్తారు. అక్కడినుంచి ఏహ్రాం వస్త్రాల పవిత్రత మొదలవుతుంది. దీంతో అందరూ ఏహ్రాం వస్త్రాలు ధరించాలి. ఏహ్రాం పాటించని వారు అక్కడ(దం లాజిం)ఒక మేకపోతును కొని కోసి దానిని ఉచితంగా అక్కడ పంచిపెట్టాలి. ఈ నియమాలను పాటించాలి. ఏహ్రాం వస్త్రాలు ధరించినప్పుడు నిబద్ధతతో వ్యవహరించాలి. చిన్న తప్పిదం చేసినా ఎవరికి వారు (దం లాజిం) శిక్ష వేసుకోవాలి.

కాబెతుల్లా(హరం షరీఫ్)

కాబెతుల్లా(హరం షరీఫ్) పవిత్ర స్థలానికి ఏహ్రాం వస్త్రాలతో వెళతారు. అక్కడ కనురెప్ప మూసేలోపే దువా చేయాలి. అంటే ఏది కోరితే అది జరగాలి అని మొక్కుకోవాలి. అనంతరం కాబెతుల్లా చుట్టూ ఏడుసార్లు తిరగాలి(తవాఫ్). అదే ప్రాంతంలో(మఖామే ఇబ్రహీం) ఇబ్రహీం అలేసలాం పాదగుర్తు ముద్ర ఉంటుంది. ముద్ర వద్ద రెండు రకాదుల నమాజు(నఫిల్) చేస్తారు. అక్కడ జంజం తాగుతారు. కాబెతుల్లాకు ఒక మూల మీద హజ్‌రే అశ్వద్(స్వర్గం నుంచి వచ్చిన రాయి అమర్చబడి ఉంటుంది). దానిని ముద్దాడితే పాపాలు తొలగుతాయని నమ్మకం.

సఫా నుంచి మర్వాకు

(ఇవి ఎత్తయిన కొండలు, 80లక్షల మంది దాకా వస్తుంటారు) సఫా నుంచి మర్వాకు నడుచుకుంటూ వెళ్లాలి. ఇక్కడ ఇబ్రహీం అలైహి సలాం అతడి భార్య బీబీ హాజరాల కుమారుడు ఇస్మాయిల్ అలైహిసలాం దాహం కోసం ఏడుస్తుండగా, కొడుకును గుట్టపై పడుకోబెట్టి సఫా నుంచి మర్వాకు, మర్వా నుంచి సఫాకు తల్లి బీబీ హాజరా తాగునీటికోసం పరుగులు పెడుతుంది. ఆమె పరుగులు తీసిన ప్రాంతంలో గుర్తుకోసం ఆకుపచ్చ లైట్ ఉంటుంది. ఆ ప్రాంతంలో ముదుసలి వారు కూడా పరుగులు(రమి) పెట్టాలి. ఆమె వచ్చేసరికి ఇబ్రహీం అలైహి సలాం నీటికోసం ఏడుస్తూ కాలు మ డమతో రాయిని రుద్దుతాడు. అప్పుడు అక్కడ జంజం(నీటిచెలమ) ఏర్పడుతుంది. ఆ జంజం అత్యంత పవిత్రంగా భావిస్తారు. సఫా మర్వా ప్రయాణం తరువాత వచ్చి పురుషులు గుండు చేయించుకుంటారు. మహిళలు మూడు కత్తెరలు ఇవ్వాలి. ఇక్కడితో ఉమ్రా ముగుస్తుంది. ఏహ్రాం పవిత్రత తీరిపోతుంది. అప్పుడు సాంప్రదాయ వస్త్రాలు ధరించవచ్చు. వారికి ఇచ్చిన వసతి గదుల్లో తెచ్చుకున్న వంట పాత్రల్లో అక్కడ దొరికే కూరగాయలు, బియ్యం తెచ్చుకుని వంట చేసుకొని భోజనం చేస్తారు. మొదట మక్కా వెళ్లిన వారు తిరుగు ప్రయాణంలో మదీనాకు వెళ్తారు.

మదీనా వెళ్లిన వారు చేయాల్సినవి

మదీనా వెళ్లినవారు వారం రోజుల్లో మొత్తం 40సార్లు నమాజు చేయాలి. ఫజర్‌నమాజ్ తరువాత ప్రవక్త సల్లెల్లాహు అలైహి వసల్లాం, అబూబకర్ సిద్దిక్ రజిఅల్లాహుతాలా అనుహు, ఉమర్‌బిన్ ఫారూఖ్ రజి అల్లాహుతాలా అనుహు సమాధులను దర్శించుకొని దురూద్ పఠనం చేస్తారు. ఇక్కడినుంచి జన్నతుల్ బఖి సమాధుల వద్దకు వెళ్తారు. వారికి భగవంతుడు స్వర్గప్రాప్తి కలిగించాలని దురూద్ పఠనం చేస్తారు. అనంతరం చిరుధాన్యాలు పావురాలకు దానాగా వేస్తారు. ఇలా వారం రోజులపాటు ఇదే విధంగా చేస్తారు. ఇలా అన్నీ పూర్తయిన తరువాత ఇక్కడ ఉన్న యాత్రికులు మదీనానుంచి అక్కడి ప్రభుత్వం వీరికి ఏర్పాటు చేసిన బస్సుల్లో మక్కాకు వెళతారు. మార్గమధ్యలో మీఖాత్ ఏరియాలో మసీదులో రెండు రకాతుల(నఫిల్) నమాజు చేసి ఏహ్రాం నియత్ చేస్తారు. ఏహ్రాం వస్త్రాల్లో మక్కాకు చేరుకుంటారు.



మీనా

ప్రతి హజ్‌యాత్రికుడు మీనా వెళ్లాలి. ఇండియా కాలమానం ప్రకారం ఈ ఏడాది సెప్టెంబర్ 2న ఈదుల్ అజ్‌హా(బక్రీదు) వస్తుంది. అక్కడ తేదీ ప్రకారం మూడు రోజుల ముందు యాత్రికులు మీనాకు చేరుకుంటారు. మీనాలో ఒక్కరోజు నిద్ర చేస్తారు. రెండోరోజు అరఫత్ మైదానానికి వెళ్తారు. ఒక అజా, రెండు అఖామత్‌తో రెండు నమాజులు(జోహర్, అసర్) మజీదే లిమ్రా చేస్తారు. అర్ఫాత్ మైదానంలో దువా చేస్తారు. (చనిపోయిన తరువాత ప్రతి ముస్లిం అర్ఫాత్ మైదానంలో లేపబడ్తాడని పవిత్ర ఖురాన్ చెబుతుంది). తిరుగు ప్రయాణంలో ముజ్దల్ఫాకు చేరు కుంటారు. అక్కడికి చేరుకున్న తరువాత మగ్‌రిబ్, ఇషా నమాజులు ఒక అజా, రెండు అఖా మాత్‌లతో నమాజ్ పూర్తిచేస్తారు. ఈ ప్రాంతంలో సైతాన్‌పై రాళ్లు విసిరేందుకు రాళ్లు ఏరుకుంటారు. మీనా సుమారు నాలుగు కిలోమీటర్లు ఉంటుంది. మీనాకు చేరుకునేందుకు 10గంటలు సమ యం పడుతుంది. నడిచి వెళితే తొందరగా వెళ్లవచ్చు. కానీ, తప్పిపోతే మూడు రోజుల వరకు అడ్రస్ దొరకదు. అందుకు ఎట్టి పరిస్థితుల్లోనైనా బస్సులోనే వెళ్లాలి.



సైతాన్‌పై రాళ్లు వేయడం

మీనాకు వచ్చిన తరువాత సూర్యుడు నెత్తి మీదకు వచ్చిన తరువాత(మిట్ట మధ్యాహ్నం) జవాల్‌కే బాద్ వెళ్లి సైతాన్‌పై రాళ్లు వేస్తారు. మూడు రోజుల పాటు సైతాన్‌పై రాళ్లు వేస్తారు. మొదటిరోజు పెద్ద సైతాన్‌పై రాయి వేస్తారు. రాళ్లు శనగ గింజ అంత ఉన్న రాయిని మాత్రమే వేస్తారు. రాయి వేసి ఖుర్బాని ఇచ్చిన తరువాత గుండు చేయించుకుంటారు. గుండు చేయించుకున్న తరువాత మక్కాకు వెళ్లి తవాఫ్, సఫామర్వాసయి చేసి.. ఎంత రాత్రైనా ఇది పూర్తిచేసి, మళ్లీ మీనాకు చేరుకుంటారు. రెండోరోజు మూడు సైతాన్‌లకు రాయి వేస్తారు. మూడోరోజు మూడు సైతాన్లపై రాళ్లు వేస్తారు. ఈ మూడు రోజులపాటు యాత్రికులకోసం డేరాలు వేస్తారు. ఇక్కడ ఉచితంగా యాత్రికులకు భోజన సదుపాయం కల్పిస్తారు. మూడోరోజు మగ్‌రిబ్ నమాజ్ కంటే ముందు మీనా నుంచి మక్కాకు చేరుకోవాలి. అలా జరగక పోతే నాలుగో రోజు కూడా మూడు సైతాన్లపై రాళ్లు వేయాలి. వేసిన తరు వాత మక్కాకు తిరుగు ప్రయాణం చేస్తారు.

దానం

సైతాన్‌పై రాళ్లు వేసిన తరువాత ఖుర్బాని చేస్తారు(మేక లేదా ఆవు మాంసాన్ని ఉచితంగా పంచడం). అనంతరం గుండు చేయించుకోవాలి. అప్పుడు ఏహ్రాం వస్త్రాలు తీసి సాంప్రదాయ వస్త్రాలు ధరించవచ్చు.

తిరుగు ప్రయాణం

తిరుగు ప్రయాణమయ్యే రోజు విదాయితవాఫ్ మజీద్ వెతుల్లాకు వెళ్లి సఫా మర్వాసయి, దువా చేసుకోవాలి. రెండు రకాతుల నమాజలు చేసుకుని తిరుగు ప్రయాణమవుతారు. విమానాశ్రయం చేరుకుని తిరిగి హైదరాబాద్ చేరుకుంటారు. అక్కడినుంచి ఎవరికి వారు వారి స్వగ్రామం బయలు దేరుతారు. గ్రామానికి చేరుకో గానే గ్రామంలోని మసీద్‌లో రెండు రకాతుల నమాజులు చదివి ఇంటికి వెళ్తారు. దీంతో 40రోజుల పాటు సాగే హజ్‌యాత్ర ముగుస్తుంది.



యాత్రకు వెళ్లేందుకు శిక్షణ

ఎంపికైన వారికి జిల్లాల వారీగా శిక్షణ ఉంటుంది. పూర్వ నల్గొండ పరిధిలో నెలలో నాలుగు సార్లు శిక్షణ ఇస్తారు. ఈ శిక్షణ కాలంలో హజ్‌యాత్రకు వెళ్లేందుకు వెళ్లిన తరువాత ఏం చేయాలనేది సవివరంగా మత పెద్దలు వివరిస్తారు. అక్కడ తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేస్తారు.




సైతాన్‌పై ఎందుకు రాళ్లు వేయాలి..

ఇబ్రహీం అలైహి సలాం, భార్య బీబీ హాజరాలకు ముసలితనంలో లేక లేక ఇస్మాయిల్ అలైహి సలాం అనే ఒక కుమారుడు జన్మిస్తాడు. ఇబ్రహీం అలైహి సలాంకు కలలో అల్లా కనిపించి.. నీ కుమారుడు ఇస్మాయిల్ అలైహి సలాంను నాకు జుబా(బలి) ఇవ్వాలని కోరుతాడు. ఏడేళ్ల వయస్సు ఉన్న ఇస్మాయిల్ అలైహి సలాంకు విషయం చెప్పి ఇబ్రహీం అలైహి సలాం కుమారుడిని జుబా చేసేందుకు అడవికి తీసుకెళతాడు. ఒక్కగానొక్క కుమారుడు జన్మిస్తే నీవు జుబా చేస్తావా.. అంటూ అటవీమార్గంలో సైతాన్ అడ్డు పడుతుంది. అల్లా ఆజ్ఞ ప్రకారం నా కుమారుడ్ని జుబా ఇస్తానని, నాకు నువ్వు అడ్డు పడవద్దంటూ సైతాన్‌పై మూడురాళ్లు ఇబ్రహీం అలైహి సలాం నా మాట వినలేదంటూ ఆయన భార్య బీబీ హజరా వద్దకు సైతాన్ వెళుతుంది. నీ కుమారుడిని జుబా ఇస్తున్నాడు ఆ పమని చెబుతుంది. అల్లా ఆజ్ఞ ప్రకారం నా కుమారుడు జుబాకు వెళ్తున్నాడు. నేనైనా జుబాకు సిద్ధమే అని చెబుతుంది. అక్కడినుంచి ఇబ్రహీం అలైహి సలాం కుమారుడిని జుబా చేసేందుకు వెళతాడు. కుమారుడు ఇస్మాయిల్ అలైహి సలాం కూడా అల్లా ఆజ్ఞను శిరసావహిస్తాడు. తండ్రి ఇబ్రహీం అలైహి సలాం కుమారుడి కళ్లకు గంతలు కట్టి జుబా చేయబోతాడు. అప్పుడు కత్తి తెగదు. నన్నుచూసి నువ్వు జుబా చేయలేకపోతున్నందున బోర్లా పడుకోబెట్టి జుబా చేయమని తండ్రికిచెబుతాడు. అప్పుడు కుమారుడిని బోర్లా పడుకోబెట్టి జుబా(బలి) ఇస్తుండగా, అల్లా ఆయన భక్తిని మెచ్చుకుని స్వర్గం నుంచి ఒక దుంబా(హలాలు జంతువు)ను పంపుతాడు. కుమారుడికి బదులు ఆ స్థానంలో ఆ జంతువు ఖుర్బాని పూర్తవుతుంది. అప్పటినుంచి సైతాన్‌పై రాళ్లు వేయడం, ఖుర్బాని ఇవ్వడం ఇబ్రహీం అలైహి సలాం ఆనవాయితీగా వస్తుంది.



మక్కాకు ప్రయాణం

అక్కడినుంచి మక్కాకు చేరుకుంటారు. మక్కాలో తవాఫ్ చేసి, సఫా మర్వా సహి చేస్తారు. తల్లిదండ్రులు రాలేకపోయినా.. చనిపోయిన పెద్దల కోసం ఉమ్రా చేస్తారు. ఉమ్రా చేయడానికి ముందు మక్కాలో మజీద్ అయి షాకు ఏహ్రాం వస్త్రాలతో వెళ్తారు. ఏహ్రాం వస్త్రాలతో రెండు రకాతుల నమాజు(నఫిల్) చేసి ఏహ్రాం నియత్ చేసుకుని కాబెతుల్లాకు వచ్చి ఏడు సార్లు తవాఫ్ సఫామర్వా, సయి గుండు (అలాఖ్) చేయించుకుంటారు. అనంతరం సాంప్రదాయ వస్త్రాలు ధరిస్తారు. దీంతో చనిపోయిన వారికి, రాని వారి కోసం ఒక ఉమ్రా చేసినట్లవుతుంది. ఎంతమందికి చేయాలంటే అన్నిసార్లు ఉమ్రా చేయాలి. అందరికీ కలిసి ఒకేసారి పెట్టడానికి వీలులేదు.





ముఖ్య ప్రదేశాలు

1. మక్కా (హరం షరీఫ్)
2. మదీనా (మస్‌జిదే నబూవి)
3. మీనా
4. అర్ఫాత్
5. ముజ్దల్ఫా



పరమ పవిత్రం

హజ్‌యాత్రకు వెళ్లి వచ్చిన వారు తల్లి గర్భం నుంచి పుట్టిన శిశువు ఏ విధంగా ఉంటారో(పవిత్రంగా) అదే విధంగా ఉంటారు. చేసిన పాపాలన్నీ పోయి శిశువు ఏ విధంగా భూమికి వస్తాడు ఆ జీవితం కొనసాగించాలి. ప్రతిరోజు 5సార్లు విధిగా నమాజ్ చేయాలి. ప్రపంచంలో ఉన్న ప్రతి ముస్లీం కూడా తాను తెలిసి తెలియక చేసిన పాపాలు పోగొట్టుకునేందుకు ఒక్కసారి హజ్ వెళ్లాలి.

– మజీదే రహమానియా ముఫ్తీ షోయబ్ ఖాస్మి, నేరేడుచర్ల

What is Composite Cash Credit?

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

1. **Legislative and regulatory changes made over the last 18 months had created an enabling and supportive operational environment for ARCs and for takeover of stressed assets by PE firms/special situation funds. In the abbreviation ARC, the letter A stands for what?**
a) Asset (ARC: Asset Reconstruction Company)
b) Art c) Aspect d) Atlas e) Actpr
2. **As per Foreign Exchange Regulations, NRIs may invest in which of the following, in of an Indian company under Foreign Direct Investment (FDI) Scheme, subject to the terms and conditions specified in Schedule 1?**
a) Company Shares
b) Compulsorily Convertible Preference Shares (CCPS)
c) Compulsorily Convertible Debentures (CCDs)
d) Warrants/ partly paid up shares
e) All the above
3. **The Social Security Scheme namely, AamAadmiBimaYojana (AABY) caters to unorganised sector persons under 48 various vocational groups. Who are such persons / workers?**
a) Beedi Workers b) Brick Kiln Workers,
c) Rickshaw Pullers d) Auto Drivers etc.
e) All the above
4. **What are the benefits available to all the RuPay ATM-cum-debit cardholders?**
a) All RuPay ATM-cum-debit cardholders are presently eligible for accidental death and permanent disability insurance cover.
b) RuPay Classic cardholders are eligible for cover of Rs.1 lakh, whereas RuPay Premium cardholders are eligible for cover of Rs.2 lakh.
c) Insurance premium is paid by the National Payments Corporation of India
d) All the above e) None of these
5. **Supervisory Colleges have been setup for which of the following Scheduled Commercial Banks which have sizeable international presence?**
a) State Bank of India, ICICI Bank Ltd.,
b) Bank of India, Bank of Baroda,
c) Axis Bank Ltd.
d) Punjab National Bank
e) All the above six banks
6. **With which bank Long Term Rural Credit Fund (LTRCF), was created with effect from 2014-15, in order to provide long term refinance to Cooperative banks and RRBs to meet the long term investment credit lending in agriculture, con tributed out of shortfall in achievement of Priority Sector Lending (PSL) targets by Scheduled Commercial Banks?**
NABARD
a) NABARD b) NHB c) LIC
d) HDFC e) ICICI
7. **If any bank branch observes Monday as weekly off, that bank branch shall stay open on Monday, July 31, 2017, as it is the last date for payment of crop insurance premium. In order to facilitate collection of insurance premiums on crops. From whom crop insurance premiums are collected?**
a) Farmers b) Tailors c) Traitors
d) Tutors e) Cheaters
8. **The Monetary Policy Committee (MPC) scheduled to meet on August 1 and 2, 2017 for ________ the Monetary Policy Statement for 2017-18.**
a) Third Bi-monthly b) Fourth bi-monthly
c) Fifth bi-monthly d) Sixth bi-monthly
e) None of these
9. **'Bank charges' printed in the bank pass book, would give details about which of the following?**
a) Nature of the charges - fee/commission/fine/ penalty etc.
b) Reasons for the charges, in brief - e.g. return of cheque (number), commission/ fee on draft issued /remittance (draft number), cheque collection charge (number),
c) Charges for issuance of cheque book, SMS alerts, ATM fees, additional cash withdrawals, etc.
d) All the above e) None of these
10. **'Payment to third parties' printed in the bank pass book, should mention which of the following?**
a) Name of the payee
b) Mode - Transfer, clearing, inter-branch, RTGS/ NEFT, cash, cheque (number)
c) Name of the transferee bank, if the payment is made through clearing/inter-branch transaction/ RTGS/NEFT
d) All the above e) None of these
11. **When Reserve Bank of India (RBI) introduced the system of Primary Dealers (PDs) in the Government Securities (G-Sec) Market?**
a) 1935 b) 1995 c) 1949 d) 1980 e) 1969
12. **What are the objectives of the Primary Dealers (PD) system?**
a) To strengthen the infrastructure in G-Sec market
b) Development of underwriting and market making capabilities for G-Sec
c) Improve secondary market trading system
d) To make PDs an effective conduit for open market operations (OMO)
e) All the above
13. **At all times, at least how much of the paid-up share capital of the private sector banks shall be held by resident Indians?**
a) 49% b) 26 % c) 15% d) 25% e) 30%
14. **From all sources viz., Foreign Direct Investment, Foreign Institutional Investors, Non Resident Indians, foreign investment shall not exceed how much of paid-up capital of the private sector bank?**
a) 51% b) 74 % c) 26% d) 49% e) None
15. **Banks normally issue shares in which method?**
a) Public Issues [(i)Initial Public Offer (ii)Further Public Offer]
b) Private Placement (Preferential Issue / Qualified Institutional Placement)
c) Rights Issue d) Bonus Issues
e) All the above methods
16. **"A loan on which the interest rate is fixed for the entire tenor of the loan" is called as what?**
a) Fixed rate loan b) Bank rate loan
c) Repo rate loan
d) Reverse repo rate loan e) None of these
17. **What is "Floating rate loan"?**
a) A loan on which interest rate does not remain fixed during the tenor of the loan.
b) It is for a boat c) It is for a ship
d) It is for bus e) None of these
18. **What is "Term loan"?**
a) Loan for one day
b) A loan which is repayable after a specified term period
c) Loan for 6 days d) Loan for 10 days
e) None of these
19. **Interest shall be charged on all advances at which period?**
a) Monthly rests b) Half yearly c) Yearly
d) For 5 years e) None of these
20. **From which date all rupee loans sanctioned and credit limits renewed are priced with reference to the Marginal Cost of Funds based Lending Rate (MCLR) which will be the internal benchmark for such purposes?**
a) w.e.f. April 1, 2016 b) 1.1.2015
c) 2014 d) 2013 e) None of these
21. **The MCLR shall comprise, which of the following?**
a) Marginal cost of funds
b) Negative carry on account of CRR
c) Operating costs d) Tenor premium
e) All the above
22. **What is "Bulk Deposit"?**
a) It means Rupees one crore and above for Scheduled Commercial Banks other than Regional Rural banks
b) Rs. 50 lakhs c) Rs.25 lakhs
d) Rs.10 lakhs e) None of these
23. **What is "Composite Cash Credit?**
a) It is withdrawal
b) It means a type of loan product having a cash credit limit with a fully savings module designed to take care of farmer's interest
c) It is a mortgage d) It is a pledge
e) None of these
24. **What is "Current Account"?**
a) It means a form of non-interest bearing demand deposit where from withdrawals are allowed any number of times depending upon the balance in the account or up to a particular agreed amount. and shall also be deemed to include other deposit accounts which are neither Savings Deposit nor Term Deposit
b) Only for housewives
c) Only for agriculturist
d) Only for teachers e) None of these
25. **What is "Daily product"?**
a) Production of cotton
b) It means the interest applied on the end of day balance
c) Production of milk
d) Production of rice e) None of these
26. **What is "Demand deposit"?**
a) Cash withdrawal
b) It means a deposit received by the bank, which is withdrawable on demand
c) Money payment d) Fixed deposit
ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి 10.50,1.35,7.35,10.30
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్ 10.40,1.40,4.40,7.30,10.30
ASIAN రాధికా ఎ/సి - కాప్రా 1.35,4.35,7.30,10.20
ASIAN SHIVA GANGA - దిల్‌సుఖ్‌నగర్ 2.00,6.00
BVK MULTIPLEX L.B.NAGAR - 11.00,4.30,7.15,10.15

సినీటౌన్ - మియాపూర్ 11.00,2.15,6.00,9.15
ASIAN SHAH SHAHENSHAH షా - చింతల్ - 2.15,6.15
ASIAN 11.00,1.25,7.40,10.00
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్ 10.50,1.50,7.30,10.20
ఎస్2 సినిమాస్ మల్టీప్లెక్స్ – వరంగల్

మంజు - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
మల్లిఖార్జున - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
శ్రీరాములు - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30
అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00
భుజంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00
గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15

శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
జ్యోతి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15,2.15,6.15,9.15
నర్తకి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
సుష్మ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
వెంకటేశ్వర - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00
సంతోష్ - అబిడ్స్ 11.00,2.00,6.00,9.00
శ్రీసాయిపూజా - సూరారం 11.00,2.00,6.00,9.00
శివరంజని డీలక్స్ - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
లక్ష్మి - శంషాబాద్ 11.00,2.00,6.00,9.00
కృష్ణ - ఆలియాబాద్ 11.00,2.00,6.00,9.00
SSV సినీస్క్వేర్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
శ్రీప్రేమ - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00

SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
SVC దేవి 70 ఎ/సి - జనగాం
SVC రామకృష్ణ ఎ/సి - షాద్‌నగర్

వరంగల్

రామ్ ఎ/సి - వరంగల్
అమృత - హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
భవాని ఎ/సి - ఖాజీపేట్
జయశ్రీ ఎ/సి - నర్సంపేట్
ఊర్వశి - భూపాల్‌పల్లి
జయ డీలక్స్ - పరకాల
రామకృష్ణ - తొర్రూర్
లక్ష్మి ఎ/సి - మర్రిపెడ
మహాలక్ష్మి - స్టేషన్‌ఘన్‌పూర్
వెంకటేశ్వర - ఏటూరునాగారం
బాలాజి - చేర్యాల
మెహర్ రంగ - పసర
శ్రీలక్ష్మి - డోర్నకల్
దుర్గ ఎ/సి - బోనకల్
తిరుమల - ములుగు

ఖమ్మం

వినోద ఎ/సి - ఖమ్మం
దుర్గా ఎ/సి - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామా - మణుగూరు
కళాంజలి ఎ/సి- ఇల్లందు
శాంతి ఎ/సి - మధిర
వెంకటదుర్గా - అశ్వారావుపేట
రఘు పిక్చర్‌ప్యాలేస్ - చర్ల
బాలాజీ - దమ్మాపేట
లక్ష్మిశ్రీనివాస - ఎన్కూర్
జగదాంబ - వెంకటాపురం

కరీంనగర్

తిరందాజ్ - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్లా
సంగీత - పెద్దపల్లి
లక్ష్మి ఎ/సి - మెట్‌పల్లి
లక్ష్మి ఎ/సి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్ - జమ్మికుంట
శ్రీరాజ రాజేశ్వర - వేములవాడ
రాజశ్రీ ఎ/సి - రాయకల్

నిజామాబాద్

విజయ - నిజామాబాద్
ప్రియా ఎ/సి - కామారెడ్డి
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
పరమేశ్వర - బిచ్చుకుంద
సుదర్శన్ ఎ/సి - భీంగల్
కృష్ణ ఎ/సి - నందిపేట్
వెంకటేశ్వర - బోధన్
వెంకటేశ్వర - పెబ్బేరు

మహబూబ్‌నగర్

తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్
శ్రీనివాస ఎ/సి - వనపర్తి
వెంకటేశ్వర ఎ/సి - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
సత్యలక్ష్మి - అచ్చంపేట్
రవి ఎ/సి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
అశోక ఎ/సి - కల్వకుర్తి
శివసాయి ఎ/సి - ఐజా
వెంకటరమణ - మక్తాల్
హైటెక్ ఎ/సి - ఆత్మకూర్
వెంకటేశ్వర - ఆమన్‌గల్
అచ్చిరెడ్డి - హాలియ
శ్రీనివాస - కడ్తాల్

నల్గొండ

తిరుమల ఎ/సి- నల్గొండ
శ్రీనివాస - మిర్యాలగూడ
తిరుమల - సూర్యాపేట్
వసుంధర - భువనగిరి
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
శ్రీనివాస - చౌటుప్పల్
సుజనా ఎ/సి - చిట్యాల
రంగ ఎ/సి - కోదాడ

ఆదిలాబాద్

మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ ఎ/సి - నిర్మల్
బాలాజీ ఎ/సి - బెల్లంపల్లి
వెంకటరమణ - కాగజ్‌నగర్
తిరుమల కాంప్లెక్స్ - సిసి రాంనగర్
శ్రీనివాస ఎ/సి - చెన్నూరు
కమల ఎ/సి - భైంసా

మెదక్

సినీమ్యాక్స్ ఎ/సి - మెదక్
సీతారామా ఎ/సి- సిద్దిపేట
రుక్మిణి ఎ/సి - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట్
మోహన్ -జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
వెంకటేశ్వర - జోగిపేట
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామయంపేట్
సువర్ణ - నారాయణ్‌ఖేడ్
శ్రీనివాస ఎ/సి - దుబ్బాక

రంగారెడ్డి

సినీమ్యాక్స్ - వికారాబాద్
లక్ష్మి ఎ/సి - తాండూర్
భవాని ఎ/సి - పరిగి
లక్ష్మి ఎ/సి - శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూర్

పద్మనాభ - రాయచూర్
సందీప్ ఎ/సి - గంగావతి
శరణుభసవేశ్వర - సింధనూర్

సినిమా వార్తల కొరకు
www.andhrajyothy.comను క్లిక్ చేయండి

బుద్ధవనాన్ని సందర్శించిన సుబుద్ధీ దంపతులు

నాగార్జునసాగర్: లండన్‌కు చెందిన తిలోక్య మహా సంఘ్ ఫౌండర్ ధమ్మచారీ సుబుద్ధీ దంపతులు గురువారం సాగర్ హిల్‌కాలనీలోని బుద్ధవనాన్ని సందర్శించారు. శనివారం హైదరాబాద్‌లో నిర్వహించే బౌద్ధ సమ్మేళనానికి వచ్చిన వారు, పర్యటనలో భాగంగా సాగర్ బుద్ధవనాన్ని సందర్శించారు. బుద్ధవనంలో మహాస్తూపం, జాతక పార్కులు, స్తూప పార్కులు, శ్రీలంక దేశస్థులు ఏర్పాటు చేసిన 27 అడుగుల బుద్ధ విగ్రహాన్ని తిలకించి ప్రత్యేక పూజలు చేశారు. ధ్యాన మందిరాలను, విపశ్యన ధ్యాన కేంద్రాన్ని సందర్శించారు. వారి వెంట బుద్ధవనం నిపుణుల కమిటీ మెంబర్ సంతోష్ రావత్, పర్యాటక శాఖ ఏఈ అంజనేయులు, శిల్పి శ్యాం సుందర్, విశ్వనాథ శాస్త్రీ, గైడ్ సత్యనారాయణ ఉన్నారు.



బుద్ధవనంలో శిల్పాలను పరిశీలిస్తున్న సుబుద్ధీ దంపతులు



బంజారా భవన్ ఏర్పాటుకు కృషి

● **మంత్రి జగదీష్‌రెడ్డి**

నల్లగొండ టౌన్: జిల్లా కేంద్రంలో త్వరలోనే బంజారా భవన్ ఏర్పాటుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి జగదీష్‌రెడ్డి తెలిపారు. వచ్చే ఏడాది తీజ్ సంబరాలు అందులో నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తామన్నారు. గిరిజనుల తీజ్ ఉత్సవాల ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సమైక్య రాష్ట్రంలో తెలంగాణకు చెందిన పండుగలన్నీ వివక్షకు గురై కనుమరుగయ్యేలా గత పాలకులు చేశారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక అధికారంలోకొచ్చిన కేసీఆర్ ప్రభుత్వం మన సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించేలా ఎంతో ప్రాచీనత ఉన్న పండుగలన్నింటికీ ప్రాధాన్యమిస్తున్నారన్నారు. అందులో భాగంగానే బతుకమ్మ, బోనాలు, తీజ్ సంబరాలను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. జేసీ సి.నారాయణరెడ్డి మాట్లాడుతూ గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టేదే తీజ్ పండుగ అన్నారు. గిరిజన యువతులు ఎంతో భక్తి శ్రద్ధలతో ఈ పండుగ నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. గిరిజనుల సంక్షేమం కోసం ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని ప్రతి ఒక్కరూ అభివృద్ధి చెందాలన్నారు. అంతకు ముందు రామగిరి గిరిజన బాలికల కళాశాల వసతి గృహం నుంచి విద్యార్థినులు గోధుమ మొలకలతో ఊరేగింపుగా క్లాక్ టవర్ వరకు వచ్చారు. ఈ ఊరేగింపులో గిరిజన యువతులు సంప్రదాయ దుస్తులను ధరించి ఆటపాటలతో అలరించారు. కార్యక్రమంలో డీఆర్వో ఖీమ్యానాయక్, ఆర్డీవో వెంకటాచారి, సంక్షేమ వసతి గృహ అధికారులు విజయలక్ష్మి, స్వరాజ్యం, నాయకులు భగవాన్ నాయక్, ఆంగోతు ప్రదీప్ నాయక్, హేమా నాయక్, రమావత్ రవి నాయక్, కేతావత్ నగేష్ నాయక్, ప్రవీణ్ నాయక్, లచ్చునాయక్, బాలాజీ నాయక్, వెంకటేశ్వర్లు నాయక్, లింగా నాయక్, రాకేష్ నాయక్ పాల్గొన్నారు.









నృత్యం చేస్తున్న జేసీ నారాయణరెడ్డి, డీఆర్వో ఖీమ్యానాయక్, సభలో పాల్గొన్న గిరిజన యువతులు



చల్లని సంధ్యా సమయం... ఓ వైపు కమ్ముకుంటున్న మేఘాలు... భానుడి వెలుగులకు ఆకాశంలో అందమైన ఇంద్రధనస్సు ఆవిష్కృతమైంది. మునుగోడులో గురువారం సాయంత్రం కనిపించిన ఈ సప్తవర్ణ శోభిత ఇంద్రధనస్సును 'ఆంధ్రజ్యోతి' కెమెరాలో బంధించింది.

● **మునుగోడు**

జడ్పీలో నిధుల దుమారం



జడ్పీ సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ బాలునాయక్

'ఆంధ్రజ్యోతి' కథనంపై వాడివేడిగా చర్చ

కాంగ్రెస్ జడ్పీటీసీల నిరసన, వాకౌట్

సంఘీభావం తెలిపిన అధికార సభ్యులు

నిధుల సాధనకు ఏకతాటిపైకొచ్చిన ప్రజాప్రతినిధులు

మూడు అంశాల చర్చతోనే ముగిసిన సమావేశం

ఎంపీలు, పలువురు ఎమ్మెల్యేలు గైర్హాజరు

ఇదీ జడ్పీ సర్వసభ్య సమావేశం తీరు

(నల్లగొండ)

జడ్పీటీసీ సభ్యుల ఆవేదన, ఆక్రోశం, ఆగ్రహం ఒక్కసారిగా కట్టలు తెంచుకుంది. పదవుల్లోకి వచ్చి మూడున్నర ఏళ్లయినా నిధుల కేటాయింపులు లేవని, తామంతా ఉత్సవ విగ్రహాలుగా మారిపోయామని వారు ఆందోళన వ్యక్తం చేశారు. జడ్పీ చైర్మన్ నేనావత్ బాలునాయక్ అధ్యక్షతన జిల్లాపరిషత్ సర్వసభ్య సమావేశం గురువారం జరిగింది. సమావేశానికి మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి హాజరయ్యారు. సమావేశం ప్రారంభం కాగానే కాంగ్రెస్ జడ్పీటీసీలు, ఎంపీపీలు నల్లబ్యాడ్జీలు, కండువాలు ధరించి నిలబడి నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మొండి వైఖరి నశించాలని, వెంటనే నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఒకానొక సమయంలో అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. అనంతరం ప్రతిపక్ష సభ్యులు సమావేశం నుంచి వాకౌట్ చేశారు. వారికి సంఘీభావంగా అధికార జడ్పీటీసీలు, ఎంపీపీలు సైతం నిలబడ్డారు. కాగా, కొద్దిసేపటి తర్వాత ప్రతిపక్ష జడ్పీటీసీ, ఎంపీపీలు తిరిగి సమావేశానికి హాజరయ్యారు.

'ఆంధ్రజ్యోతి' కథనంపై చర్చ

జిల్లాపరిషత్‌కు నిధుల కొరతపై గురువారం 'ఆంధ్రజ్యోతి' మినిలో 'నిధులు నిల్ జడ్పీ డల్' పేరిట కథనం ప్రచురించింది. ఈ కథనాన్ని పలువురు జడ్పీటీసీలు, ఎంపీపీలు ప్రదర్శిస్తూ సమావేశం దృష్టికి తీసుకెళ్లారు. మూడున్నర ఏళ్లుగా నిధులు రాకుండా పోయాయని, తాము ఉత్సవ విగ్రహాలుగా ఉండాల్సి వచ్చిందని, గ్రామీణ ప్రాంతాలకు వెళ్లే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తుర్కపల్లి ఎంపీపీ బి.రవీందర్ మాట్లాడుతూ, నిధుల సాధన కోసం పార్టీల కతీతంగా ఏకతాటి పైకి రావాల్సిన అవసరముందన్నారు. జడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డితోపాటు పలువురు సభ్యులు నిధుల కొరతపై ఆందోళన వ్యక్తం చేశారు. మండలపరిషత్‌లకు నిధులు లేక నిర్వహణ కూడా చేయలేకపోతున్నామని నార్కట్‌పల్లి ఎంపీపీ రేగట్టె మల్లిఖార్జున్‌రెడ్డి సమావేశం దృష్టికి తెచ్చారు.

మూడే అంశాలు..

ప్రతి మూడు నెలలకొకసారి జరిగే జడ్పీ సర్వసభ్య సమావేశం మొక్కుబడిగా సాగుతుందన్న విమర్శలు వ్యక్తమవుతునప్పటికీ గురువారం సమవేశాన్ని కూడా రెండున్నర నుంచి మూడు గంటలలోపే పూర్తిచేశారు. వ్యవసాయం, పశు సంవర్ధక, అటవీ శాఖపై మాత్రమే చర్చ సాగింది. వర్షకాలం కావడంతో గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్య సమస్యతోపాటు సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశమున్నప్పటికీ వైద్య ఆరోగ్య శాఖపై చర్చే లేదు. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను వేదికపై పిలిచి ఆ శాఖపై చర్చించకుండా వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. మొత్తం 28 అంశాలపై చర్చించనే లేదు. జనగామ జిల్లాలోని గుండాల మండలం కూడా ఉమ్మడి నల్లగొండ జిల్లా జడ్పీ పరిధిలోనే ఉంది. ఆ జిల్లాకు చెందిన అధికారులు సమావేశానికి హాజరు కాని విషయాన్ని గమనించిన చైర్మన్ ఎవరెవరు హాజరు కాలేదో నివేదిక రూపొందించాలని సీఈవోను ఆదేశించారు. గ్రామీణాభివృద్ధి, సంక్షేమ పథకాలు, మహిళా శిశు సంక్షేమంపై దృష్టి సారించలేదు. ట్రాన్స్‌కోపై చర్చించకునప్పటికీ 24 గంటల విద్యుత్‌పై పలువురు సభ్యులు మాట్లాడారు. హరితహారంలో భాగంగా మొక్కలు నాటే విషయంలో నిర్లక్ష్యం చేస్తున్నారని, లక్ష్యాన్ని చేరుకోవడం లేదని పలువురు సభ్యులు ప్రస్తావించారు. దామరచర్ల పవర్ ప్లాంట్‌కు సంబంధించిన 800 ఎకరాల విషయంలో అటవీశాఖ అధికారులు రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని జడ్పీటీసీ శంకర్‌నాయక్ ఆరోపించారు. పరిహారం ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేయడం ఏంటని ప్రశ్నించారు. కనగల్ మండలంలో రుణమాఫీ నాలుగో విడత సొమ్ము విషయంలో రైతులను ఇక్కట్లకు గురిచేస్తున్నారని జడ్పీటీసీ నర్సింగ్ శ్రీనివాస్ సమావేశం దృష్టికి తెచ్చారు. జడ్పీటీసీలు దూదిమెట్ల సత్తయ్య యాదవ్ మాట్లాడుతూ, వ్యవసాయాధికారులు నాలుగో విడత రుణమాఫీ విషయంలో స్పందించాలన్నారు. యాదాద్రి జిల్లాలో వ్యవసాయ పథకాలు రైతులకు చేరడం లేదని ఆ ప్రాంత జడ్పీటీసీ ఆరోపించారు. చిలుకూరు జడ్పీటీసీ శివాజితోపాటు గుండాల జడ్పీటీసీ రామకృష్ణారెడ్డి పలు అంశాలపై మాట్లాడారు. సమావేశానికి మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి హాజరయ్యారు. ఇటీవల గుండెపోటుతో మృతిచెందిన రాజ్యసభ సభ్యుడు, సీనియర్ నేత పాల్వాయి గోవర్దన్‌రెడ్డికి నివాళులర్పించారు.

గొర్రెలు సరిహద్దులు దాటకుండా నిఘా పెట్టండి : మంత్రి జగదీష్‌రెడ్డి

గొర్రెల రీసైక్లింగ్ విషయం దృష్టికి వస్తోందని నల్లగొండ, సూర్యాపేట సరిహద్దుల్లో గట్టి నిఘా పెట్టి జిల్లాకు చెందిన గొర్రెలు ఇతర ప్రాంతాలకు తరలకుండా చూడాలని కలెక్టర్లను మంత్రి జగదీష్‌రెడ్డి ఆదేశించారు. రాష్ట్రంలో ఉత్పత్తి పెంచేందుకు ఇతర రాష్ట్రాల నుంచి గొర్రెలు కొనుగోలు చేస్తున్నట్టు తెలిపారు. కొంత మంది అక్రమాలకు పాల్పడుతున్నారని, ఎంతటి వారైనా వదిలిపెట్టేది లేదన్నారు. కల్యాణ లక్ష్మి పథకాన్ని కూడా అక్రమార్కులు సొమ్ము చేసుకునే విషయాన్ని గుర్తించామన్నారు. దళారులను పథకాల దరికి రానివ్వవద్దని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం ఎటువంటి ఎన్నికలు లేవని, అయినప్పటికీ రాజకీయ లబ్ధికోసం కాకుండా ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం పథకాలు అమలు చేస్తోందన్నారు. 24 గంటల విద్యుత్‌ను యథావిధిగా ఇస్తామని, విద్యుత్ అవసరం లేని రైతులు ఆన్‌ఆఫ్ స్టార్టర్లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.



సమావేశం నుంచి వాకౌట్ చేసిన కాంగ్రెస్ జడ్పీటీసీలు

● భార్య ఎంపీపీ.. సంతకం భర్తది

జిల్లాపరిషత్ సమావేశంలో విచిత్రమైన పరిస్థితి ఎదురైంది. మిర్యాలగూడ నియోజకవర్గానికి చెందిన ఓ మండల ఎంపీపీ భర్త సమావేశానికి హాజరవడమేగాక, దర్జాగా హాల్‌లో కూర్చొని ఏకంగా సభ్యులు సంతకాలు చేసే రిజిస్టర్‌లో ఆయన కూడా సంతకం పెట్టాడు. సాధారణంగా భార్య ప్రజాప్రతినిధి అయితే భర్తలు వెంట రావడం, హాలు బయట ఉండటం సహజమే. అయితే సదరు ఎంపీపీ భర్త ఓ అడుగు ముందుకేసి సమావేశ మందిరంలో కూర్చొని రిజిస్టర్‌లో సంతకం పెట్టి ఆ తర్వాత నిష్క్రమించడంతో తోటి ఎంపీపీలు అవాక్కై ఒకరినొకరు చర్చించుకోవడం కనిపించింది.



సమావేశంలో పాల్గొన్న జడ్పీటీసీలు, ఎంపీపీలు



జడ్పీలో స్థలం చాలక బయటే కూర్చున్న అధికారులు



● నిధుల కేటాయింపుపై దృష్టి పెట్టాలి

కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి స్థానిక సంస్థలకు నిధులు కేటాయించాలి. నిధుల కొరత ఉండటంతో మండల పరిషత్‌లన్నీ నిర్వీర్యమవుతున్నాయి. స్టేషనరీ కొనుగోలు కూడా చేయలేకపోతున్నాం. మండల పరిషత్ అప్పుల పాలు కాకుండా నిధులు కేటాయిస్తే అభివృద్ధిని ముమ్మరం చేస్తాం. కేంద ప్రభుత్వ విధానాలతో స్థానిక సంస్థలకు ఇబ్బందికర పరిస్థితులు ఎదురవుతున్నాయి.

- మల్లిఖార్జున్‌రెడ్డి, ఎంపీపీల ఫోరం జిల్లా అధ్యక్షుడు



● 24 గంటల విద్యుత్‌పై పునరాలోచించాలి

రైతుల ప్రయోజనం కోసం ప్రభుత్వం 24 గంటల విద్యుత్ ఇస్తోంది. గతంలో విద్యుత్ కోసం ఉద్యమాలు చేసి జైలుకు వెళ్లిన పరిస్థితులు ఉండేవి. కానీ, ముఖ్యమంతి కేసీఆర్, మంత్రి జగదీష్ రెడ్డి కృషితో 24 గంటల విద్యుత్ వస్తోంది. అయితే 24 గంటలకు బదులు 12 గంటల చాలని రైతులు భావిస్తున్నందున ప్రభుత్వం పునరాలోచన చేయాలి. ప్రస్తుత విద్యుత్‌తో బోర్లు ఎండిపోతున్నాయని రైతులు చెబుతున్నారు.

- కర్నె ప్రభాకర్, ఎమ్మెల్సీ



● గ్రామాల్లో రైతుల తీర్మానాలు

విద్యుత్ 24 గంటలు వద్దంటూ గ్రామీణ ప్రాంతాల్లో రైతులు తీర్మానాలు చేస్తున్నారు. తన నియోజకవర్గంలో చాలా గ్రామాల్లో ఇదే పరిస్థితి ఉంది. 10 గంటల విద్యుత్ వ్యవసాయానికి చాలు. ఉదయం 6 గంటలు, సాయంత్రం 4 గంటలు ఇవ్వాలని రైతులు కోరుతున్నారు. దీనిపై ప్రభుత్వం ఆలోచన చేయాలి.

- గాదరి కిశోర్, తుంగతుర్తి ఎమ్మెల్యే



● రైతుల అవసరానికి అనుగుణంగా ఇవ్వాలి

రైతుల అవసరానికి అనుగుణంగా విద్యుత్ సరఫరా చేయాలి. నీటి వనరులను బట్టి 10 గంటలు, 12 గంటలు, 16 గంటల విధానంపై ఆలోచన చేసి విద్యుత్ ఇవ్వాలి. 24 గంటల విద్యుత్‌పై రైతులు ఆసక్తిగా లేరు. మోటారు పైపులు వేడెక్కి పగిలిపోతున్నాయి. విద్యుత్ సరఫరా విషయంలో చర్చించి నిర్ణయం తీసుకోవాలి.

- వేముల వీరేశం, నకిరేకల్ ఎమ్మెల్యే



● గొర్రెల దందాను అరికట్టాలి

గొర్రెల కొనుగోళ్ల దందా సాగుతోంది. దీంతో యాదవ కుటుంబాలు నష్టపోతున్నాయి. దళారులు జిల్లా నుంచే తీసుకెళ్లి పక్క రాష్ట్రంలో కొనుగోలు చేసినట్లు సృష్టిస్తున్నారు. దీంతో ప్రభుత్వ ఖజానాకు నష్టం వాటిల్లుతోంది. రీసైక్లింగ్ చేయకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలి. సరిహద్దుల్లో గట్టి నిఘా ఏర్పాటు చేయాలి. లేదంటే జిల్లా నుంచి గొర్రెలు తరలడమేగాక ఉత్పత్తి కూడా పడిపోతుంది.


- కర్నాటి లింగారెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్

● యాదాద్రి సమాచారం



ఉదయం : 4.00 గంటలకు సుప్రభాతం, 4.30: బిందెతీర్థం, ఆరాధన, 5.00 బాలభోగం, 5.30: సర్వ దర్శనాలు ప్రారంభం, 7.30: నిజాభిషేకం, 8.15: సహస్ర నామార్చన, 8.45 సర్వ దర్శనాలు, సుదర్శన నారసింహ యాగం 10.30 నిత్య కల్యాణోత్సవం, **మధ్యాహ్నం :** 12.00 స్వామివారి మహా నివేదన, 1:00 దర్శనాలు తిరిగి ప్రారంభం, **సాయంత్రం :** 4.00 ప్రత్యేక దర్శనాలు, 5:00 ఉభయ దర్శనాలు, 6.00 : అలంకార తిరువీధి సేవ, **రాత్రి :** 7.00 మూలవరులకు ఆరాధన, 7.30: సహస్రనామార్చన, 8.15: దర్శనాలు తిరిగి ప్రారంభం, 9.00: నివేదన, 9.30: శయనోత్సవ దర్శనం, 9.45: ద్వార బంధనం.

● సాగర్ సమాచారం




నాగార్జునసాగర్ :

నిల్వ సామర్థ్యం : 590.00 (అడుగులు)
ప్రస్తుతం : 500.60 (అడుగులు)
(116.25 టీఎంసీలు)

నీటి విడుదల


ఎడమ కాల్వ : నిల్
కుడి కాల్వ : నిల్
జలవిద్యుత్ కేంద్రం : నిల్
ఎస్ఎల్‌బీసీ : 400 క్యూసెక్కులు
అవుట్ ఫ్లో : 400 క్యూసెక్కులు
ఇన్‌ఫ్లో : నిల్
శ్రీశైలం నీటిమట్టం : 778.00 అడుగులు

● మూసీ సమాచారం




నిల్వ సామర్థ్యం : 645 అడుగులు
ప్రస్తుతం : 632.70 అడుగులు
ఇన్‌ఫ్లో : నిల్
అవుట్ ఫ్లో : 40 క్యూసెక్కులు

● పులిచింతల సమాచారం



పూర్తిస్థాయి నీటి నిల్వ: 45 టీఎంసీలు
ప్రస్తుత నీటి నిల్వ : 3.20 టీఎంసీలు
ఇన్‌ఫ్లో : నిల్
అవుట్ ఫ్లో : నిల్

● శాలిగౌరారం ప్రాజెక్టు



శాలిగౌరారం ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటి మట్టం 21అడుగులు కాగా, 20.5 అడుగులుగా నమోదైంది.

ఇక వంట గ్యాస్ భారమే..!

- ఇబ్బంది కానున్న రాయితీ ఎత్తివేత నిర్ణయం
- అంచెలంచెలుగా అమలు చేయనున్న కేంద్రం
- పేద, మధ్యతరగతి ప్రజలకు కష్టకాలం

(ఆంధ్రజ్యోతి - యాదాద్రి, సూర్యాపేట, నల్లగొండ)

ప్రభుత్వం పేద వర్గాలకు నిత్యావసర వస్తువులపై అందిస్తున్న రాయితీలు ఒక్కోదానికి మంగళం పాడుతోంది.. నిన్న.. మొన్నటి వరకు చౌకధరల దుకాణాల్లో పంచదార, కిరోసిన్, పామాయిల్, ఉప్పులు, పప్పులకు రాయితీలను ఎత్తివేసి.. బియ్యానికే పరిమితం చేసిన ప్రభుత్వం తాజాగా వంటగ్యాస్ సిలిండర్ల రాయితీపై కన్నేసింది. గృహోపయోగ వంట సిలిండర్ల రాయితీని క్రమంగా తగ్గించడానికి నిర్ణయించింది. ఈ మేరకు నెలకు రూ.4 చొప్పున గ్యాస్ సిలిండర్లపై రాయితీని తగ్గించడం ద్వారా సిలిండర్ ధర పెరిగి పేద, సామాన్య వర్గాలకు భారంగా మారనుంది. రోజురోజుకు నిత్యావసర సరకుల ధరలు అందనంత పెరుగుతూ.. వంటింటి బడ్జెట్ తిరగబడి సతమతమవుతున్న కుటుంబ నావను నడిపే మహిళలు సతమతమవుతుండగా.. కొత్తగా వంటగ్యాస్ సిలిండర్ ధరలను పెంచుతూ తీసుకున్న ప్రభుత్వ నిర్ణయం పేదలపై మరింత ప్రభావం చూపనుంది.

యాదాద్రి భువనగిరి జిల్లాలో 1.62 లక్షల కనెక్షన్లు

యాదాద్రి భువనగిరి జిల్లాలో సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం 2,32,518 కుటుంబాలు ఉన్నాయి. వీరిలో 2.28 లక్షల కుటుంబాలు ఆహార భద్రత కార్డులు కలిగి ఉన్నాయి. అయితే జిల్లాలో వంటగ్యాస్ కనెక్షన్లు గల కుటుంబాలు మాత్రం 1,62,595 మంది ఉండగా.. సాధారణ గృహోపయోగ కనెక్షన్లు గల కుటుంబాలు 1,22,066 ఉన్నాయి. దీపం పథకం కింద 21,472 మంది, కన్స్యూమర్ రెస్పాన్సిబిలిటీ పథకం కింద 19,057 కనెక్షన్లు ఉన్నాయి. వీరికి భారత్, హెచ్‌పీ, ఇండేన్ ప్రభుత్వరంగ పెట్రోలియం సంస్థలకు చెందిన 17 గ్యాస్ ఏజెన్సీల ద్వారా జిల్లాలోని 16 మండలాలకు గ్యాస్ సరఫరా జరుగుతోంది. అయితే వంట గ్యాస్ సిలిండర్లకు ప్రస్తుతం స్వచ్ఛందంగా వదులుకుంటే తప్ప.. కేంద్ర ప్రభుత్వం మిగతా అన్నింటికీ సబ్సిడీని అందిస్తోంది. అయితే ఆగస్టు 1 నుంచి ఈ సబ్సిడీని రూ.4 తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయం తీసుకుంది. దీంతో ప్రతి సిలిండర్‌పై రూ.4 చొప్పున పెరగడంతో జిల్లాలోని 1.62 లక్షల మంది వినియోగదారులపై ప్రతి నెల లక్షల్లో భారం పడనుంది. కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సబ్సిడీని క్రమక్రమంగా ఎత్తివేసే యోచనతో మంగళవారం నుంచి వంటగ్యాస్ సిలిండర్‌కు రూ.4 ధరను పెంచింది. దీంతో సబ్సిడీ గ్యాస్ సిలిండర్ ధర రూ.590.50కు చేరుకుంది. ఇందులో రూ.97 రాయితీ ఉంటుంది. అయితే క్రమక్రమంగా వంట సిలిండర్‌పై రాయితీని ఎత్తివేసి.. బహిరంగ మార్కెట్ ధరలకే అందించే యోచనలో భాగంగానే సరికొత్త విధానం అమలు చేస్తోంది. ప్రభుత్వం కొత్తగా పెంచుతున్న ధరల ప్రభావంతో రూ.4 పెంచడం ద్వారా జిల్లాలో వినియోగదారులపై నెలకు రూ.6.50 లక్షలు, పూర్తి స్థాయిలో సబ్సిడీ ఎత్తివేసిన తర్వాత రూ.1.57 కోట్ల భారం పడే అవకాశం ఉంది. ప్రభుత్వ రంగంలోని చమురు సంస్థలు వంటగ్యాస్ సిలిండర్లపై 5 మాసాల క్రితం ఒకసారి రూ.50, రెండు నెలల క్రితం రూ.90 చొప్పున పెంచాయి. ఈ భారం పూర్తిగా వినియోగదారులపైనే పడింది. గ్యాస్ వినియోగదారులకు అందించే సబ్సిడీని ఆధార్ అనుసంధానంతో నగదు బదిలీ విధానం అమలుతోనే నిరుపేద వర్గాలకు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారు. ప్రస్తుతం ఇది చాలదన్నట్టు.. వంటగ్యాస్ సిలిండర్లపై పూర్తిగానే సబ్సిడీని ఎత్తివేయడం ద్వారా నిరుపేద, పేద కుటుంబాలకు మరింత భారంగా పరిణమించనుంది.

సూర్యాపేట జిల్లాలో...

గ్యాస్ వినియోగదారులపై కేంద్ర ప్రభుత్వం సబ్సిడీని తగ్గించడంతో సూర్యాపేట జిల్లాలో సంవత్సరానికి రూ.50లక్షల వరకు భారం పడనుంది. జిల్లాలో 25 వివిధ రకాల గ్యాస్ ఏజెన్సీలు ఉన్నాయి. వీటిద్వారా 2,27,900 మంది వినియోగదారులకు గ్యాస్ సిలిండర్లను అందజేస్తున్నారు. వినియోగదారులు పూర్తి డబ్బును ఆయిల్ కంపెనీలకు చెల్లిస్తే ఆయిల్ కంపెనీలకు ప్రభుత్వం సబ్సిడీ జమ చేస్తోంది. ఈ సబ్సిడీని తిరిగి వినియోగదారుల ఖాతాకు తరలిస్తుంటారు. అయితే జిల్లాలో అనేక మంది వినియోగదారులకు సబ్సిడీ సొమ్ము బ్యాంకుఖాతాలో జమకావడం లేదు.



నల్లగొండ జిల్లాలో...

నల్లగొండ జిల్లాలో 4,15,805 మంది వినియోగదారులు ఉన్నారు. ఇందులో 3,16,268 మంది జనరల్ వినియోగదారులుండగా 99,537 మంది దీపం పథకం లబ్ధిదారులు ఉన్నారు. గ్యాస్ ధర రూ.648.50 ఉండగా 14.2 కిలోల సిలిండర్‌ను వినియోగదారులకు అందిస్తారు. లబ్ధిదారులకు గ్యాస్ సబ్సిడీ రూపేణా బ్యాంకు ఖాతాలకు కేంద్ర ప్రభుత్వం రూ.159.37లను జమ చేస్తూ వస్తోంది. కేంద్ర ప్రభుత్వం నెలకు రూ.4 చొప్పున భారం పెంచుతూ వస్తుండటంతో మొదటి నెలలోనే వినియోగదారులపై 16లక్షా63వేలకు పైగా భారం పడింది. కేంద్ర ప్రభుత్వం నిర్ణయం వల్ల భవిష్యత్‌లో పేద, మధ్యతరగతి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశాలు ఉన్నాయి. ఒకేసారి సబ్సిడీ ఎత్తివేస్తే ప్రజల నుంచి, రాజకీయ పార్టీల నుంచి వ్యతిరేకత వస్తుందన్న ఆలోచనతో కేంద్ర ప్రభుత్వం కొద్ది కొద్దిగా తగ్గించడానికి నిర్ణయం తీసుకుందన్న వాదన వినిపిస్తోంది. నిరుపేదలు కట్టెల పొయ్యిలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నా ఆలోచనతో అప్పటి ప్రభుత్వాలు దీపం పథకం కింద 99,537 మందికి గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేసింది. రూ.1288 చెల్లిస్తే కనెక్షన్ ఇచ్చారు. వారంతా ప్రస్తుతం రాయితీపై లబ్ధి పొందుతున్నారు. తాజాగా తీసుకున్న నిర్ణయంతో దీపం కనెక్షన్లు ఉన్న వారిపై విపరీతమైన భారం పడనుంది. పేదల కోసం దీపం కనెక్షన్లు అవే దీపం పథకాలపై భారం వేయడం ఎంత వరకు సమంజసమన్న ప్రశ్న తలెత్తుతోంది.

యాదాద్రిలో శాస్త్రోక్తంగా పవిత్రోత్సవాలు

యాదాద్రి టౌన్ : యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో కొనసాగుతున్న పవిత్రోత్సవాలు గురువారం రెండోరోజు శాస్త్రోక్తంగా జరిగాయి. వేకువజామున స్వయంభువులను మేల్కొలిపి బాలాలయ కవచమూర్తులను ఆరాధించారు. ఆలయ మండపంలో ఉత్సవమూర్తులకు నవకలశాలతో తిరుమంజనాలు చేసిన పట్టువస్త్రాలు, బంగారు ఆభరణాలతో దివ్యమనోహరంగా అలంకరించి బాలాలయ కల్యాణమండపంలో ప్రత్యేక వేదికపై తీర్చిదిద్దారు. స్వామి సేవ ఎదుట చక్రాబ్ధి మండలంలో పంచవర్ణాలు కలిగిన 108 నూలు పోగులతో ప్రత్యేకంగా తయారుచేసిన పవిత్రమాలలను పూజించారు. బాలాలయంలోని కవచమూర్తులు, మండపంలోని ఉత్సవమూర్తులను పవిత్రమాలలతో అలంకరించారు. ముందుగా నారసింహ మూలమంత్రాలతో హోమపూజలు చేపట్టిన పూజారులు నిత్య లఘు పూర్ణాహుతి నిర్వహించారు. సాయత్రం బాలాలయంలో లక్ష్మీనృసింహులను ఆరాధిస్తూ హోమం, నిత్య విధి కైంకర్యాలు సంప్రదాయరీతిలో కొనసాగాయి. మూడు రోజుల పాటు కొనసాగే పవిత్రోత్సవాలు శుక్రవారం స్వయంభువులు, ప్రతిష్ఠా అలంకారమూర్తులు, ఉత్సవమూర్తులకు పవిత్ర ధారణలతో ముగియనున్నాయి. ఆలయంలో ఏడాది కాలం పాటు నిత్యపూజా కైంకర్యాలలో జరిగిన అపచారాలను, దోషాలను తొలగించేందుకు శ్రీ వైష్ణవ సంప్రదాయం ప్రకారం పవిత్రోత్సవాలు నిర్వహిస్తారని ఆచార్యులు తెలిపారు. ఈ విశేష పూజా పర్వాలను దేవస్థాన స్థానాచార్యుడు సందుగుల రాఘవాచార్యులు, ప్రధానార్చకులు నల్లందీగల్ లక్ష్మీనరసింహాచార్యులు, కారంపూడి నరసింహాచార్యులు, ఉపప్రధానార్చకులు కాండూరి వెంకటాచార్యులు, చింతపట్ల రంగాచార్యులు, అర్చక బృందం నిర్వహించారు. ఆలయ అనువంశిక ధర్మకర్త బి.నరసింహమూర్తి, ఈవో గీతారెడ్డి, ఏఈవో దోర్బల భాస్కరశర్మ, సిబ్బంది పాల్గొన్నారు.

స్వామి సేవలో కనిగిరి ఎమ్మెల్యే బాబూరావు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కనిగిరి ఎమ్మెల్యే బాబూరావు కుటుంబసమేతంగా స్వామిని గురువారం దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ మర్యాదలతో అర్చకులు స్వాగతం తెలిపారు. ఆయన బాలాలయంలోని కవచమూర్తుల చెంత, మండపంలోని ఉత్సవమూర్తుల చెంత అష్టోత్తరపూజలు చేపట్టారు. పూజల అనంతరం ఆయనకు అర్చకులు స్వామి ఆశీస్సులు అందజేశారు. ఆయన వెంట పర్యవేక్షకులు సంద్ర మల్లేశం, సిబ్బంది వేదాంతం శ్రీకాంత్, సింహాచార్యులు, సాయిపావని ఇన్‌ఫ్రా ప్రతినిధి సునీల్‌రెడ్డి ఉన్నారు. అదేవిధంగా స్వామిని గురువారం జెట్ నేత్రాలయం విద్యార్థులు సుమారు 50 మంది దర్శించుకుని ప్రత్యేక పూజలు చేపట్టారు.


బాలాలయంలో పూర్ణాహుతి నిర్వహిస్తున్న అర్చకులు

నిత్య ఆదాయం రూ.7.30లక్షలు

స్వామికి గురువారం భక్తుల నుంచి రూ.7,30,106 ఆదాయం సమకూరింది. ప్రధానబుకింగ్ ద్వారా రూ.29,904, ప్రత్యేక దర్శనాల ద్వారా 57,000, వ్రతపూజల ద్వారా 89,500, కల్యాణకట్ట ద్వారా 24,000, గదుల విచారణశాఖ ద్వారా 57,190, ప్రసాదా విక్రయం ద్వారా 3,17,100, శాశ్వతపూజల ద్వారా రూ.12,801 వచ్చినట్టు ఆలయ అధికారులు తెలిపారు.


కవచమూర్తుల చెంతకు పవిత్రమాలను తీసుకువెళుతున్న అర్చకులు


పూజల్లో పాల్గొన్న కనిగిరి ఎమ్మెల్యే బాబూరావు దంపతులు

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 4, 6

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): బోధన, రవాణా రంగాల వారికి ప్రోత్సాహకరం. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. సాంకేతిక కోర్సుల్లో చేరేందుకు చేసే ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురవుతాయి. కీలక సమాచారం అందుకుంటారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): రుణప్రయత్నాలు ఫలిస్తాయి. బీమా, గ్రాట్యుటీ, పింఛన్ వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి. ఇంటికి అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. కుటుంబ సభ్యుల ఆరోగ్యం కలవరపెడుతుంది.

మిథునరాశి:(మే21-జూన్21): జనసంబంధాలు విస్తరిస్తాయి. ప్రియతములతో ప్రయాణాలు, సంభాషణలు ఉల్లాసం కలిగిస్తాయి. భాగస్వామ్యాలు లాభిస్తాయి. విలువైన డాక్యుమెంట్లు కనిపించకుండా పోయే ప్రమాదం ఉంది.

కర్కాటకరాశి:(జూన్22-జూలై23): అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వైద్యం, పరిశ్రమలు, సేవల రంగాల వారికి ఆర్థికంగా లాభిస్తుంది. ఉద్యోగ ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశాలున్నాయి.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): విద్యార్థులు లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమలు ఫలిస్తాయి. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. చిన్నారుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ఎంతో కాలంగా వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. ఇంట్లో వేడుకలకు ఏర్పాట్లు చేస్తారు. కుటుంబ వ్యవహారాల కారణంగా అ శాంతికి గురవుతారు

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): విద్యార్థులకు శుభప్రదం. విలువైన పత్రాలు అందుకుంటారు. కొత్త స్నేహాలు చిగురిస్తాయి. ప్రియతములతో ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. రవాణా, బోధన రంగాల వారికి కొంత నిరుత్సాహకరంగా ఉంటుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అవకాశం ఉంది. అదనపు ఆదాయం సమకూర్చుకుంటారు. బ్యాంకులు, చిట్‌ఫండ్‌ల రంగాల వారికి నిరుత్సాహకరంగా ఉంటుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అనుకూలం. కొత్త వ్యూహాలను సమర్థవంతంగా అమలు చేయగలుగుతారు. కళలు, సాహిత్యం, బోధన రంగాల వారికి ప్రోత్సాహకరం. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): పైచదువులు, విదేశీ ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. రుణాలు మంజూరవుతాయి. పూర్వ మిత్రులను కలుసుకుంటారు. గతం గుర్తు చేసుకుంటారు. ఆరోగ్యం మందగించే అవకాశం ఉంది.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. వేడుకల్లో బంధుమిత్రులను కలుసుకుంటారు. షాపింగ్‌కు అనుకూలం. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): వృత్తి, వ్యాపారాల్లో సత్ఫలితాలు సాధిస్తారు. పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. ఉన్నత పదవులు అందుకుంటారు. పెద్దల ఆరోగ్యం కొంత కలవరపెడుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

సిమెంట్ తయారీలో వాడే ప్రధాన ముడి పదార్థం?


వేముల అశోక్
సీనియర్ ఫ్యాకల్టీ

1. ఉప్పులో కరిగి ఉన్న మలినాలను తొలగించడానికి ఉపయోగపడేది?
ఎ) $CaCO_3$ బి) NaOH
సి) $Ca(OH)_2$ డి) $2nCO_3$
2. పరిశుద్ధమైన ఉప్పును పొందడానికి ఉప్పు ద్రావణంలోకి ఏ వాయువును పంపుతారు?
ఎ) Cl_2 బి) H_2 సి) HCl డి) N_2
3. బ్రైన్ ద్రావణం అంటే ....
ఎ) HCl ద్రావణం బి) క్లోరిన్ జలం
సి) బ్లీచింగ్ పౌడర్ డి) $Nacl$ జల ద్రావణం
4. దూది, కాగితం, సిల్కు మొదలైన వాటిని విరంజనం చేయడానికి ఉపయోగించేది?
ఎ) SO_2 బి) Cl_2 సి) $CaOCl_2$ డి) $COCl_2$
5. టియర్ గ్యాస్ రసాయన ఫార్ములా?
ఎ) $COCl_2$ బి) $CHCl_3$ సి) $CaOCl_2$ డి) Cl_3CCNO_2
6. ఫాస్‌జీన్ రసాయన నామం?
ఎ) కాల్షియం క్లోరైడ్ బి) కార్బోనైల్ క్లోరైడ్
సి) కార్బన్ మోనాక్సైడ్ డి) ఏదీకాదు
7. తడిసిన రంగు పూలను క్లోరిన్ జాడీలో వేస్తే పూలు రంగును కోల్పోతాయి. దానికి కారణం? కోర్లిన్ ఏవిధంగా పనిచేస్తుంది?
ఎ) క్షయకరణి బి) విరంజనకారి
సి) ఉత్ప్రేరకం డి) ఏదీకాదు
8. ఆకుపచ్చ రంగు గల వాయువు?
ఎ) ఫ్లోరిన్ బి) క్లోరిన్ సి) బ్రోమిన్ డి) అయోడిన్
9. ఎముకల్లో ఉండేది?
ఎ) కాల్షియం ఫాస్ఫేట్ బి) కాల్షియం ఫాస్ఫైట్
సి) కాల్షియం హైడ్రాక్సైడ్
డి) కాల్షియం హైపో క్లోరేట్
10. ఫాస్ఫారికామ్లాన్ని దేనిలో కలిపి మట్టి పాత్రలో స్వేదనం చెందిస్తే ఫాస్పరస్ లభిస్తుంది?
ఎ) O_2 బి) C సి) H_2 డి) సల్ఫర్
11. ఫాస్పరస్ ఏ వాసనను కలిగి ఉంటుంది?
ఎ) కుళ్లిన కోడిగుడ్డు బి) ఘాటైన
సి) వెల్లుల్లి డి) అమ్మోనియం
12. ఆకాశంలో మెరుపులు ఏర్పడినప్పుడు వాతావరణంలో విడుదలయ్యే వాయువు?
ఎ) O_2 బి) CO_2 సి) N_2O డి) NO
13. గాలిలో నైట్రోజన్ భారశాతం, ఘన పరిమాణాత్మకత శాతాలు?
ఎ) 3/4, 4/5 బి) 1/5, 1/3
సి) 3/2, 4/3 డి) 1/2, 1/3
14. నైట్రోజన్ ఘనీభవన స్థానం?
ఎ) -210.5°C బి) -33°C
సి) 0°C డి) -330°C
15. జింక్, సల్ఫర్‌లను చీకటిలో నెమ్మదిగా వేడి చేసినప్పుడు ఏ రంగు మంట ఇస్తుంది?
ఎ) పసుపు బి) ఆరెంజ్
సి) ఆకుపచ్చ డి) బంగారు రంగు
16. సల్ఫర్ డై ఆక్సైడ్ గాలి కంటే ఎన్ని రెట్లు బరువైనది?
ఎ) 2 1/2 బి) 1 1/2 సి) 1 డి) 2
17. పెట్రోల్ హైడ్రోజనీకరణ ప్రక్రియను కనుగొన్న శాస్త్రవేత్త?
ఎ) హేబర్ బి) బెర్జిలియస్
సి) కావెండిష్ డి) డాల్టన్
18. ప్రయోగశాలలో సులువుగా ఆక్సిజన్ తయారు చేయడానికి వాడే రసాయనం?
ఎ) KCl బి) KNO_3 సి) $Kmno_4$ డి) $K_2Cr_2o_7$
19. సోడియం లోహాన్ని ఆక్సిజన్‌తో మండిస్తే ఏర్పడే జ్వాల వర్ణం?
ఎ) ఎరుపు బి) ఆకుపచ్చ సి) నీలం డి) బంగారం

జనరల్ స్టడీస్ - కెమిస్ట్రీ

20. జుట్టును విరంజనం చేయడానికి వాడే ద్రవం?
ఎ) $Kmno_4$ బి) H_2O సి) H_2O_2 డి) D_2O
21. ఉప్పునీటి ద్రావణాన్ని ఏమని అంటారు?
ఎ) బ్రైన్ ద్రావణం బి) కఠిన జలం
సి) భారజలం డి) ఏదీకాదు
22. నీటిని విద్యుత్ విశ్లేషణం చేస్తే వెలువడే ఆక్సిజన్, హైడ్రోజన్ వాయువుల ఘన పరిమాణాల నిష్పత్తి?
ఎ) 1:2 బి) 1:3 సి) 1:1 డి) 2:3
23. కాస్టిక్ సోడా అంటే?
ఎ) సోడియం కార్బోనేట్ బి) సోడియం బైకార్బోనేట్
సి) సోడియం హైడ్రాక్సైడ్ డి) సోడియం క్లోరైడ్
24. లెడ్ పెన్సిల్‌లో ఉండే నల్లని భాగం?
ఎ) లెడ్ బి) గ్రాఫైట్ సి) సీసం డి) జింక్
25. కింది వాటిలో ద్రవరూపంలో ఉండే లోహం?
ఎ) వెండి బి) బంగారం సి) ప్లాటినం డి) పాదరసం
26. కింది వాటిలో వాయువు కానిది?
ఎ) CO_2 బి) SO_2 సి) O_2 డి) Br_2
27. ఉప్పు, కర్పూరంల మిశ్రమాన్ని ఏ పద్ధతి ద్వారా వేరు చేస్తారు?
ఎ) భాష్పీభవనం బి) ద్రవీభవనం
సి) ఉత్పతనం డి) సంఘననం
28. ఘన పరిమాణాత్మకంగా గాలిలో ఎంత ఆక్సిజన్ ఉంటుంది?
ఎ) ఒకటో వంతు బి) రెండో వంతు
సి) ఐదో వంతు డి) నాలుగో వంతు
29. దుక్క ఇనుము లేదా పోత ఇనుములో కార్బన్ శాతం ఎంత?
ఎ) 3.4% బి) 2.0% సి) 8.0% డి) 1.2%
30. పొటాషియం లాటిన్ పేరు?
ఎ) నేట్రియం బి) కాలియం
సి) భాస్వరం డి) గంధకం
31. రుణ ధృవ కిరణాలను కనిపెట్టింది?
ఎ) జె.జె.థామ్సన్ బి) న్యూటన్
సి) జె.చాడ్విక్ డి) సోమర్‌ఫీల్డ్
32. అత్యధికంగా చొచ్చుకొని పోయే కిరణాలు?
ఎ) α - కిరణాలు బి) β - కిరణాలు
సి) γ - కిరణాలు డి) ఏదీకాదు
33. ఆహార పదార్థాలను నిల్వ చేయడానికి ఉపయోగించే పదార్థం?
ఎ) ఎసిటికామ్లం బి) సిట్రికామ్లం
సి) బోరికామ్లం డి) బెంజొయికామ్లం
34. కింది వాటిలో అత్యంత చల్లబరిచిన పదార్థం?
ఎ) పాదరసం బి) ఐస్‌క్రీం సి) టెఫ్లాన్ డి) గ్లాస్
35. సిమెంట్ తయారీలో వాడే ప్రధాన ముడి పదార్థం?
ఎ) సున్నపురాయి బి) కాల్షియం
సి) మెగ్నీషియం డి) అల్యూమినియం
36. మరకతం సాధారణ రంగు?
ఎ) పసుపుపచ్చ బి) ముదురు ఆకుపచ్చ
సి) ప్రష్యన్ నీలం డి) ఊదా రంగు
37. రేడియోథెరపీ పద్ధతిలో కోబాల్ట్-60 ఏ కిరణాలను విడుదల చేస్తుంది?
ఎ) α - కిరణాలు బి) β - కిరణాలు
సి) γ - కిరణాలు డి) X - కిరణాలు
38. తెల్ల స్పిరిట్ రసాయన నామం?
ఎ) పెట్రోలియం హైడ్రోకార్బన్‌ల మిశ్రమం
బి) శుభ్రపరచిన ఈథనాల్
సి) సంపూర్ణ ఈథైల్ ఆల్కహాల్
డి) డినేచర్డ్ ఆల్కహాల్
39. భారతదేశంలో ఏ రాష్ట్రం నికోటిన్, పొగాకు కలిగి ఉన్న పదార్థాలను పూర్తిగా నిషేధించింది?
ఎ) హర్యానా బి) ఉత్తరప్రదేశ్
సి) గుజరాత్ డి) రాజస్థాన్
40. చల్లని నీటితో తీవ్రంగా ప్రతి చర్య జరిపే లోహం ?
ఎ) కాల్షియం బి) సోడియం
సి) మెగ్నీషియం డి) పోటాషియం
41. మానవ మూత్రపిండాల్లోని రాళ్లలో కనిపించే ప్రధానమైన రసాయన సమ్మేళనం?
ఎ) యూరికామ్లం బి) కాల్షియం ఆక్సలేట్
సి) కాల్షియం ఆక్సైడ్ డి) కాల్షియం క్లోరైడ్
42. జాతీయ పోషకాహార సంస్థ ఎక్కడుంది?
ఎ) బెంగళూరు బి) ముంబై
సి) హైదరాబాద్ డి) ఢిల్లీ
43. అంటుకోని వంటపాత్రలను దేనితో పూత పూస్తారు?
ఎ) సిలికాన్ బి) పి.వి.సి సి) గ్రాఫైట్ డి) టెఫ్లాన్
44. కింది వాటిలో సులభంగా లభించని లోహం?
ఎ) రేడియం బి) వెండి సి) స్ట్రానియం డి) పాదరసం
45. సున్నపు నీరు రసాయనిక పేరు?
ఎ) కాల్షియం సల్ఫేట్ బి) కాల్షియం హైడ్రాక్సైడ్
సి) కాల్షియం కార్బోనేట్ డి) కాల్షియం ఆక్సైడ్
46. వేసవి ద్రవం అని ఏ మూలకానికి పేరు?
ఎ) గాలియం బి) థాలియం
సి) రేడియం డి) పోలోనియం
47. పెట్రోల్‌కు ప్రతి విస్ఫోటనకారిగా కలిపే పదార్థం?
ఎ) కార్బన్ మోనాక్సైడ్ బి) టెట్రా ఈథైల్‌లెడ్
సి) ఆల్కహాల్ డి) ఏదీకాదు
48. ఎల్‌పిజి లీకేజిని గుర్తించడానికి కలిపే పదార్థం?
ఎ) మిథైల్ లెడ్ బి) ఈథైల్ ఆల్కహాల్
సి) మిథైల్ మెర్కప్టాన్ డి) క్లోరాల్ హైడ్రేట్
49. కింది వాటిలో అత్యధిక కఠినమైన లోహం?
ఎ) టంగ్‌స్టన్ బి) వెండి సి) ఇత్తడి డి) ఉక్కు

సమాధానాలు

		15) సి	24) బి	33) డి	42) సి
1) సి	8) బి	16) ఎ	25) డి	34) డి	43) డి
2) బి	9) ఎ	17) బి	26) డి	35) డి	44) ఎ
3) డి	10) బి	18) సి	27) సి	36) బి	45) బి
4) సి	11) సి	19) డి	28) సి	37) సి	46) ఎ
5) డి	12) డి	20) సి	29) ఎ	38) ఎ	47) బి
6) బి	13) ఎ	21) ఎ	30) బి	39) ఎ	48) సి
7) బి	14) ఎ	22) సి	31) ఎ	40) బి	49) ఎ
		23) సి	32) సి	41) బి	

ఉద్యోగాలు

టిఎంఆర్‌బి

తమిళనాడు మెడికల్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్- తాత్కాలిక ప్రాతిపదికన కింది విభాగాల్లో **అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 106**

విభాగం: హోమియోపతి **ఖాళీలు:** 4

అర్హత: ఆగస్టు 2 నాటికి పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా (ఎఫ్.ఎఫ్/ ఎంఎఫ్/ డిఎఫ్ - హోమియోపతి) లేదా వెస్ట్ బెంగాల్‌లోని ప్రముఖ సంస్థల నుంచి డిప్లొమా లేదా హైదరాబాద్‌లోని బోర్డ్ ఆఫ్ ఇండియన్ మెడిసిన్ వారి డిప్లొమా ఇన్ ఇంటిగ్రేటెడ్ మెడిసిన్(హోమియోపతి) లేదా డిగ్రీ + డిప్లొమా లైసెన్స్ సర్టిఫికెట్ (ఆంధ్రా బోర్డ్ ఫర్ ఆయుర్వేద అండ్ హోమియోపతి, హైద్రాబాద్ తదితర సంస్థల నుంచి) లేదా డిప్లొమా(హోమియోపతి మెడిసిన్ అండ్ సర్జరీ) లేదా బిహెచ్‌ఎంఎస్/ ఎంబిఎస్ తదితర కోర్సులు పూర్తిచేసి ఉండాలి.

విభాగం: ఆయుర్వేద **ఖాళీలు:** 1

అర్హత: హెచ్‌పిఐఎం(ఆయుర్వేద)/జిసిఐఎం (ఆయుర్వేద) / ఎల్‌ఐఎం/ బిఎఎంఎస్ పూర్తిచేసి ఉండాలి.

విభాగం: సిద్ధ **ఖాళీలు:** 101

అర్హత: (హెచ్‌పిఐఎం/ జిసిఐఎం/ ఎండి/ బిఐఎం/ ఎల్‌ఐఎం)(సిద్ధ) లేదా బిఎస్‌ఎంఎస్ పూర్తిచేసి ఉండాలి.

వయసు: 35 ఏళ్లలోపుండాలి

ఎంపిక: అండర్ గ్రాడ్యుయేట్ లెవెల్ ఎగ్జామినేషన్ ద్వారా

అండర్ గ్రాడ్యుయేట్ లెవెల్ ఎగ్జామినేషన్: అక్టోబరు 8న

పరీక్ష కేంద్రం: చెన్నై **పరీక్ష ఫీజు:** రూ.750

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 22

ఆఫ్‌లైన్ ఫీ పేమెంట్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 24

వెబ్‌సైట్: www.mrb.tn.gov.in

మద్రాస్ ఫెర్టిలైజర్స్

మద్రాస్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్- **గ్రాడ్యుయేట్ ఇంజనీరింగ్ & డిప్లొమా అప్రెంటిస్‌ల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 89

గ్రాడ్యుయేట్ ఇంజనీరింగ్ అప్రెంటిసెస్‌లు

ఖాళీలు: 6

విభాగాలు - ఖాళీలు: కెమికల్ ఇంజనీరింగ్ 5, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ 1 **స్టయిపెండ్:** నెలకు రూ.10,000

అర్హత: బిఇ/ బిటెక్(కెమికల్/ ఎలక్ట్రికల్& ఎలక్ట్రానిక్స్) ఉత్తీర్ణులై ఉండాలి.

టెక్నీషియన్(డిప్లొమా) అప్రెంటీసెస్ ఖాళీలు: 45

విభాగాలు - ఖాళీలు: కెమికల్ 13, మెకానికల్ 20, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ 5, సివిల్ 2, ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఇన్‌స్ట్రుమెంటేషన్ & కంట్రోల్ ఇంజనీరింగ్ 5

స్టయిపెండ్: నెలకు రూ.9,000

అర్హత: డిప్లొమా(కెమికల్/ మెకానికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ సివిల్/ ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్& కంట్రోల్ ఇంజనీరింగ్) పూర్తిచేసి ఉండాలి.

డిప్లొమా ఇన్ మోడరన్ ఆఫీస్ ప్రాక్టీస్ అప్రెంటిసెస్

ఖాళీలు: 18

స్టయిపెండ్: నెలకు రూ.9,000

అర్హత: డిప్లొమా ఇన్ మోడరన్ ఆఫీస్ ప్రాక్టీస్

ట్రేడ్ అప్రెంటీస్‌లు **ఖాళీలు:** 20

ట్రేడ్స్ - ఖాళీలు: ఫిట్టర్ 6, టర్నర్ 1, వెల్డర్ 1, ఎలక్ట్రీషియన్ 4, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్ 4, రిఫ్రిజిరేటర్ & ఎసి మెకానిక్ 1, మెకానిక్ మోటార్ వెహికల్ 1, మెకానికల్ డీజిల్ 1, డ్రాఫ్ట్స్‌మన్ మెకానిక్ 1

అర్హత: సంబంధిత విభాగంలో ఐటిఐ పూర్తిచేసి ఉండాలి

స్టయిపెండ్: నెలకు రూ.8630 (డీజిల్ మెకానిక్ ట్రేడ్‌కు మొదటి ఏడాది రూ.7,666) **ట్రైనింగ్:** ఏడాది

అభ్యర్థులు తప్పనిసరిగా www.mhrdnats.gov.in వెబ్‌సైట్లో రిజిస్టరై ఉండాలి. డిగ్రీ/ డిప్లొమా పూర్తిచేసి మూడేళ్లు నిండకూడదు

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 9

దరఖాస్తు హార్డు కాపీ పంపాల్సిన చిరునామా:
The General Manager - P&A, Madras Fertilizers Limited, Post Bag No - 2, Manali, Chennai- 600068

వెబ్‌సైట్: www.madrasfert.nic.in

అడ్మిషన్లు

ఎన్‌ఐఇఎల్‌ఐటి

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎన్‌ఐఇఎల్‌ఐటి)- పీజీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

విభాగాలు: విఎల్‌ఎస్‌ఐ& ఎంబెడెడ్ హార్డ్‌వేర్ డిజైన్, ఎలక్ట్రానిక్ సిస్టం డిజైన్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్

కోర్సు వ్యవధి: 24 వారాలు

అర్హత: బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ

కోర్సు ప్రారంభం: ఆగస్టు 21

వెబ్‌సైట్: http://nielit.gov.in/calicut

ఎన్‌ఎల్‌ఎస్‌ఐయు

బెంగళూరులోని నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీ దూరవిద్యా విభాగం- కింది కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

కోర్సులు: మాస్టర్ ఆఫ్ బిజినెస్ లాస్ (ఎంబిఎల్), ఏడాది పీజీ డిప్లొమా(హ్యూమన్ రైట్స్ లా/ మెడికల్ లా & ఎథిక్స్/ ఎన్విరాన్‌మెంటల్ లా/ ఇంటెలెక్చ్యువల్ ప్రాపర్టీ రైట్స్ లా/ చైల్డ్ రైట్స్ లా / కన్స్యూమర్ లా & ప్రాక్టీస్/ సైబర్ లా & సైబర్ ఫోరెన్సిక్స్)


అర్హత: డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31

వెబ్‌సైట్: http://ded.nis.ac.in

టంగ్ ట్విస్టర్స్

1.There those thousand thinkers were thinking how did the other three thieves go through.
2. Rory the warrior and Roger the worrier were reared wrongly in a rural brewery.
3.Green glass globes glow greenly.



సూక్తి

నీ సందేహం తీర్చడానికి ఎవరూ లేనప్పుడు నీ అనుభవమే నీకు మార్గదర్శి

చుక్కలు కలపండి





గోల్ఫ్ సాధించాడు

హరియాణాలోని పానిపట్‌కు సమీపంలో 'ఇస్రానా' గ్రామం ఉంటుంది. ఆ గ్రామంలో అడుగుపెడితే.. యువకులంతా కుస్తీపట్లలో మునిగిపోయి ఉంటారు. కానీ ఓ కుర్రాడు మాత్రం గోల్ఫ్ స్టిక్ పట్టుకుని పచ్చిక మైదానంలో సాధన చేస్తుంటాడు. అతడి పేరే 'శుభమ్ జగ్లాన్'. చిన్న గ్రామంలో పుట్టిన ఆ కుర్రాడు, ప్రపంచ గోల్ఫ్ వేదికలపై సత్తా చాటుతు న్నాడు. గోల్ఫ్ క్రీడలో దూసుకెళ్తున్న శుభమ్ ఇప్పటికే 100కు పైగా టోర్నీల్లో విజేతగా నిలిచాడు.



పానిపట్‌లోని ఇస్రానాలో ఎక్కువమంది రెజ్లింగ్ సాధన చేస్తుంటారు. శుభమ్ జగ్లాన్ కుటుంబ సభ్యుల్లో కూడా రెజ్లింగ్‌లో పట్టు సాధించిన వారున్నారు. కానీ శుభమ్ మనసు మాత్రం మట్టికోర్టు దాటి.. పచ్చిక మైదానం వైపు ఆలోచించింది. గోల్ఫ్ ఆటపై మక్కువ పెంచుకున్నాడు. సరిగ్గా అదే సమయంలో కపూర్‌సింగ్ అనే ఓ ఎన్ఆర్ఐ 'ఇస్రానా'లో గోల్ఫ్ అకాడమీని ప్రారంభించాడు. ఐదేళ్ల వయసులో గోల్ఫ్‌ను సాధన చేయడం ప్రారంభించాడు శుభమ్. రోజు రోజుకూ ఆటలో రాటుదేలుతూ జాతీయ, అంతర్జాతీయ గోల్ఫ్ టోర్నీల్లో సత్తా చాటాడు. ఇప్పటి వరకు దాదాపు 100కు పైగా టోర్నీల్లో విజేతగా నిలిచాడు.

"ఓ రోజు మా తాతయ్య మా గ్రామంలో కొత్తగా ప్రారంభించిన గోల్ఫ్ అకాడమీకి నన్ను తీసుకు వెళ్లాడు. అకాడమీ యజమాని కపూర్‌సింగ్‌తో నన్ను చేర్చుకోమని చెప్పాడు. అందరిలా నేను కూడా రెజ్లర్‌లా కాకుండా, మరేదైనా సాధించాలనే ఉద్దేశంతోనే ఆయన నన్ను గోల్ఫ్ అకాడమీలో చేర్చాడు. కానీ రెండు నెలల్లోనే ఆ అకాడమీని మూసి వేశారు. గోల్ఫ్‌లో నా ప్రతిభను గమనించిన కపూర్ సార్, ఊరి నుంచి తిరిగి వెళ్తూ మా నాన్నతో నన్ను ప్రోత్సహించమని చెప్పారు. దాంతో మా ఇంటి వెనుక ఉన్న కొద్ది స్థలాన్ని నాన్న బాగు చేసి, గోల్ఫ్ మైదానంలా తీర్చిదిద్దారు. ఓ కంప్యూటర్ కొనిచ్చి, యూట్యూబ్‌లో వీడియోలు చూస్తూ, గోల్ఫ్ ఆటను నేర్చుకోమన్నారు. వారాంతాల్లో కర్నాల్ గోల్ఫ్ కోర్సుల వద్దకు నన్ను తీసుకెళ్లేవారు. దేశంలోనే ప్రఖ్యాతిగాంచిన 'ఢిల్లీ గోల్ఫ్ క్లబ్'కు ఓ రోజు ప్రత్యేకించి నన్ను తీసుకు వెళ్లారు నాన్న. దాని వ్యవస్థాపకుడు అమిత్ లుత్రాను కలిసి, నా గురించి వివరించారు. నా ఆటతీరును పరిశీలించిన ఆయన నన్ను వాళ్ల క్లబ్‌లో చేర్చుకున్నారు. అదే నా జీవితంలో మలుపు తీసుకు వచ్చింది. అంతే కాదు నాన్న నన్ను ఢిల్లీలోని 'లక్ష్మణ్ పబ్లిక్ స్కూల్లో' చేర్పించాడు.నా మకాం ఢిల్లీకి మారింది. ఉదయం స్కూల్లో పాఠాలు, సాయంత్రం గోల్ఫ్ క్లబ్‌లో సాధన. కొన్ని సంవత్సరాలుగా ఇదే నా జీవితం. నేను సాధించిన విజయాలు నాన్న కష్టాన్ని మరిపించాయి. అవి నాన్నను ఎంతో సంతోషపెట్టాయి'

- శుభమ్ జగ్లాన్

నవ్వుల్ నవ్వుల్

తల్లి : రవీ! తమ్ముడు ఎందుకు ఏడుస్తున్నాడు రా?
రవి : నేనే కొట్టానమ్మా!
తల్లి : ఎందుకు రా వెధవా!
రవి : నేనేం అడిగినా వాడు జవాబు చెప్పడం లేదు అమ్మా!
తల్లి : తమ్ముడికి ఇంకా మాటలు రాలేదు కదరా!
రవి : మరి ఆ మాట చెప్పొచ్చు కదమ్మా!
తల్లి : !!!!!!!!!!!!!!!




మీకుతెలుసా?

'బీవర్' అనే జంతువు దంతాలు ఎప్పటికీ పెరుగుతూనే ఉంటాయి.





బొమ్మ గీయండి



ఔనా!



- మనిషి తన జీవిత కాలంలో సుమారు 25 సంవత్సరాలు నిద్రకు కేటాయిస్తాడు.
- అందులో ఆరు సంవత్సరాలు కలలకే సరిపోతాయి. రోజుకు మూడు నుంచి ఏడు కలలొస్తాయట.
- నిద్ర లేచిన నిమిషం లోపే దాదాపు 90 శాతం కలలను మరిచిపోతాం.



శుభమ్ విజేతగా నిలిచిన ప్రధాన టోర్నీలు